అనుదినం... జనస్వరం
ఉమ్మడి ఆదిలాబాద్
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ప్రత్యేక సంచిక
TELANGANA 8th FORMATION DAY
12 పేజీలు | ఆదివారం 02 జూన్ 2024 | www.navatelangana.com

స్వరాష్ట్రం...ప్రజాభీష్టం..!

- ఐక్య పోరాటాలు..అమరుల త్యాగాలు
- సబ్బండ వర్గాల సమిష్టి ఉద్యమ ఫలితం
- ఆవిర్భవించిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం
- ఘనంగా దశాబ్ది ఉత్సవ వేడుకలకు ఏర్పాట్లు

ప్రత్యేక రాష్ట్ర సాధనే ధ్యేయం..ప్రజాభీష్టం నెరవేర్చడమే లక్ష్యం.. ఉద్యమ నిర్మాణంలో అనేక ఆటుపోట్లు..నిర్బంధాలు..అరెస్టులు..వీటిన్నింటినీ ఎదుర్కొని నిలబడి పోరాటం సాగించారు. స్వరాష్ట్ర సాధనలో ఏ ఒక్క వర్గమో..కులమో కాదు..సబ్బండ వర్గాలు ఏకమయ్యాయి. రాజకీయ పార్టీలు ఐక్యంగా కూటమి కట్టాయి. పార్టీలు, ప్రజా, ఉద్యోగ, కుల సంఘాల సంఘాలు, కర్షకులు, కార్మికులు, విద్యార్థులు అందరూ ఏకమయ్యారు. మా రాష్ట్రం మాకు కావాలని నినదించారు. ఈ క్రమంలో తెలంగాణ కోసం అనేక మంది ప్రాణార్పణం చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని గల్లీలోనే కాదు..ఢిల్లీ వీధుల్లోనూ రణ నినాదాన్ని వినిపించారు. ఫలితంగా అప్పటి కేంద్రప్రభుత్వం దిగొచ్చింది. 2014 జూన్ 2న ప్రత్యేక రాష్ట్రాన్ని అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో పది జిల్లాల్లోనే కాదు.. విశ్వవ్యాప్తంగా ఉన్న తెలంగాణ వాసుల్లో సంబరాలు అంబరాన్నంటాయి. ఆదివారం రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవ వేడుకల సందర్భంగా నాటి ఉద్యమ స్ఫూర్తిపై ప్రత్యేక కథనం..

నవతెలంగాణ- ఆదిలాబాద్
ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి రాష్ట్రంలో అన్నింటిలోనూ తెలంగాణకు అన్యాయం జరిగింది. అప్పటి పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా ఏండ్లుగా ఈ ప్రాంతానికి నీళ్లు, నిధులు, నియామకాలు దక్కడం లేదనే ఆవేదన ఇక్కడి జనంలో గూడుకట్టుకుంది. అన్నింటిలోనూ నిర్లక్ష్యానికి గురవుతున్నామనే ఆవేదన జనం గుండెలను కాకావికలం చేసింది. దీనికి ప్రత్యేక రాష్ట్ర సాధనే పరిష్కారమని భావించారు. సకల జనులు ఏకమై పోరాటం సాగించారు. పల్లె, పట్నం



తేడా లేకుండా అందరూ ఒక్కటయ్యారు. పనులన్నింటినీ మానుకొని ఉద్యమమే ఊపిరిగా పోరాటం సాగించారు. రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు సైతం జెండాలు..ఎజెండాలు పక్కనపెట్టి ఐక్య కార్యాచరణ సమితి(ఐకాస)గా ఏర్పడ్డాయి. ఉద్యోగ సంఘాలు

▸ మిగతా..3లో...

మరింత మెరవాలి...!

- చేరువైన పాలన
- అందుబాటులోకి విద్య, వైద్యం



నవతెలంగాణ-మంచిర్యాల

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు గడిచింది. నాడు తెలంగాణ రాష్ట్ర సాధనలో మంచిర్యాల జిల్లా కీలకంగా పని చేసింది. ఎంతో మంది ప్రాణ త్యాగాల మీద ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో మంచిర్యాల తన వంతు పాత్ర పోషించింది. రైల్ రోకో నుండి సకల జనుల సమ్మె దాకా అన్నింటా మంచిర్యాల ప్రధానంగా నిలిచింది. జిల్లాల పునర్విభజనలో భాగంగా ఏర్పాటైన మంచిర్యాల 10ఏండ్ల పాలనలో కాస్త మెరుగు పడినప్పటికీ కొన్నింట్లో వెనుకంజలో ఉన్నట్టు చెప్పొచ్చు. జిల్లాకు కొత్తగా కలెక్టరేట్, మెడికల్ కాలేజ్, మాతా శిశు కేంద్రంతో జిల్లా ప్రజలకు వైద్య సేవలు మెరుగయ్యాయి. మున్సిపాలిటీల సుందరీకరణలతో నూతన శోభ సంతరించుకుంది. రోడ్ల విస్తరణతో ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగైంది.

మున్సిపాలిటీల అభివృద్ధి

జిల్లాలోని 7 మున్సిపాలిటీలు కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చెందాయి. వైకుంఠ ధామాలు, డంపింగ్ యార్డులు, ప్లేగ్రౌండ్‌లు, చిల్డ్రన్స్ పార్కులు, ఓపెన్ జిమ్‌లు, అంతర్గత రోడ్లు, వీధి దీపాలు, సెంట్రల్ లైటింగ్స్, పబ్లిక్ టాయిలెట్స్ లాంటి మౌలిక సదుపాయాలు

▸ మిగతా..6లో...

బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి

- పేదల పక్షపాతి మాజీ సీఎం కేసీఆర్
- మాజీ ఉపసర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు విష్ణు ఫడ్

నవతెలంగాణ-నార్నూర్



బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిచిందని, మాజీ సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి అని మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు విష్ణు ఫడ్ అన్నారు. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నవతెలంగాణతో ఆయన మాట్లాడారు. పదేండ్ల పాలనలో రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను అమలు చేసింది. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు, పల్లె ప్రకృతి వనం, నర్సరీ, క్రిమిటోరియం, శ్మశాన వాటిక, డంపింగ్ యార్డ్, చెత్త సేకరణకు ట్రాక్టర్, పారిశుధ్య కార్మికులు, సీసీ రోడ్లు, మురికి కాలువలు, వీది దీపాలు, మిషన్ భగీరథ, రైతులకు మిషన్ కాకతీయ నీరు, 24 గంటల విద్యుత్ సరఫరా లాంటి అనేక పనులు చేపట్టిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో రైతుబంధు, రైతు బీమా, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, డబుల్ బెడ్ రూం, దళితబంధు, ఆసర పెన్షన్, కంటి వెలుగు, కేసీఆర్ న్యూటీషన్ కిట్, కేసీఆర్ కిట్, లాంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల పక్షపాతిగా నిలిచారని తెలిపారు. రాష్ట్రంలో కొత్త జిల్లాలు, మండలాలు, గ్రామపంచాయతీ, తండాలు, గూడెలుగా మార్చి గ్రామపంచాయతీ చేసిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ ప్రజల పార్టీ అని, ప్రజలతో కలిసి ఉండి పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.

మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచాం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్



బీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు కృషి చేశామని ఆదిలాబాద్ ఎంపీపీ గండ్రత్ రమేష్ అన్నారు. మండలంలో చేసిన అభివృద్ధి పనులపై జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. మండలంలో మాజీ మంత్రి జోగు రామన్న సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. మండలంలోని 34 గ్రామ పంచాయతీలకు ఆసరా పెన్షన్లు 7118 మంది లబ్ధిదారులకు రూ.88.66లక్షలు అందజేస్తున్నామని అన్నారు. కళ్యాణ లక్ష్మి 1209 లబ్ధిదారులకు గాను రూ.886.52 లక్షలు, షాదీ ముబారక్ 548 మందికి గాను రూ.329.50లక్షల చెక్కులను పంపిణీ చేశామని అన్నారు. గొర్రెలు పంపిణీ కార్యక్రమంలో భాగంగా 108 యూనిట్స్ గాను 894 లబ్దదారులకు గుర్తించి రూ.838.13 లక్షల విలువ చేసే గొర్రెలను పంపిణీ చేశామని తెలియజేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కంటి వెలుగు కార్యక్రమంలో 21,300 మందికి స్క్రినింగ్ టెస్టులు నిర్వహించి కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది పేర్కొన్నారు. అంకోలి పీహెచ్‌సీ, రిమ్స్ 6125 బాలింతలకు కేసీఆర్ కిట్లను పంపిణీ చేశామన్నారు. రైతు బీమా కింద 5039 రైతు కుటుంబాలకు నామినీ అకౌంట్లలో రూ.136.053 బీమా డబ్బులు అందజేయడం జరిగిందని అన్నారు.

మావల మండలాభివృద్ధికి విశేష కృషి

- మావల జెడ్పీటీసీ నల్ల వనితారాజేశ్వర్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్



మావల మండలాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నామని మావల జెడ్పీటీసీ నల్ల వనితారాజేశ్వర్ తెలిపారు. జూన్2 సందర్భంగా ఆమె నవతెలంగాణతో మాట్లాడారు. మాజీ మంత్రి జోగు రామన్న సహకారంతో మావల మండల కేంద్రంలో పాఠశాలాభివృద్ధి కోసం విశేష కృషి చేశాం. సీసీ రోడ్లు మురికి కాలువల నిర్మాణం చేపట్టాం. వాఘాపూర్ గ్రామంలో ఐమస్ట్ లైట్స్ పెట్టించాం. బతుకమ్మ ఘాట్స్ నిర్మించాం. మందిరాలు, మసీదుల కోసం వివిధ కార్యక్రమాలాభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశాం.

తెలంగాణ ఏర్పాటులో బార్ అసోసియేషన్ కీలక పాత్ర

- ప్రముఖ సీనియర్ న్యాయవాది, నిర్మల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లూరి మల్లారెడ్డి

నవతెలంగాణ-నిర్మల్

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై ఉద్యమంలో బార్ అసోసియేషన్ కీలక పాత్ర వహించిందని, మలిదశ నుంచి తుది దశ వరకు పోరాటాలు చేసిందని ప్రముఖ సీనియర్ న్యాయవాది నిర్మల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లూరి మల్లారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర 11వ అవతరణ దినోత్సవం సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. 1978 నుంచి తాము తెలంగాణ కోసం ఉద్యమించామని తెలిపారు. జై తెలంగాణ పార్టీ నుంచి తెలంగాణ జనసభ నల్గొండలో జరుగగా పెద్ద సంఖ్యలో సభకు వెళ్లడం జరిగిందన్నారు. అన్ని జిల్లాల్లో సభలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం నింపామన్నారు. ఇంద్రారెడ్డి స్థాపించిన జై తెలంగాణ పార్టీలో ఉమ్మడి జిల్లాల అధ్యక్షులుగా పని చేసానని వెల్లడించారు. ఈ తరుణంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీ పెట్టారని కాంగ్రెస్తో 2004లో పొత్తు పెట్టుకుని తెలంగాణ కోసం పార్టీ పరంగా పోటీ చేద్దామని తెలిపారని వెల్లడించారు. దీన్ని పూర్తిగా వ్యతిరేకించాం అన్నారు. ప్రజల తరపునుంచి ఉద్యమం చేసి సొంతగా తమదైన పార్టీగా గెలవాలి తప్ప పొత్తులు పెట్టుకోవడం సరైనది కాదని సలహా ఇచ్చామన్నారు. దీనికి అంగీకరించకపోవడంతో ఆ పార్టీ దూరంగా ఉంటూ ఉద్యమాలు చేశామన్నారు. హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులను ఉద్యమాలు చేయకుండా కంచెలు వేసి అప్పటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకట్ట వేస్తే బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా తాము వెళ్లి కంచెలు తొలగించడం జరిగిందన్నారు. ఢిల్లీకి రెండు వేల అసోసియేషన్ సభ్యులు వెళ్లి పార్లమెంటును భవనాన్ని ముట్టడించామని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా సకల జన ఉద్యమకారులు ఉద్యమించినప్పుడు వారిపై పెట్టినటువంటి కేసులను ఎన్నో పరిష్కరించామన్నారు. అలాగే వారికి సలహాలు, సూచనలు అందించామన్నారు. అలాగే జస్టిస్ సుదర్శన్ రెడ్డి లాంటి ప్రముఖ న్యాయమూర్తులు సైతం తమకు తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి అండగా ఉన్నారని గుర్తు చేశారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా అసోసియేషన్ తరపున ఉద్యమాలు కొనసాగించామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన ఈ పది సంవత్సరాలలో కేసీఆర్ ప్రభుత్వం న్యాయవాదులకు ఎటువంటి ప్రాముఖ్యతను కల్పించలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం న్యాయవాదులను సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు. తాము కోరుకునేది భౌగోళిక తెలంగాణ కాదని సామాజిక తెలంగాణ కావాలని వెల్లడించారు.తెలంగాణ ఉద్యమంలో బార్ అసోసియేషన్ కీలక పాత్ర వహించింది.



రైతులు సాగులో మెళకువలు అందిపుచ్చుకోవాలి

- తెలంగాణ ప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

సాధారణ, చిన్న సన్నకారు రైతులు కూడా సాగులో మెళకువలు అందిపుచ్చుకొని అధిక లాభాలు సాధించాలని తెలంగాణ ప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి ఆకాంక్షించారు. అందుకోసం అందుబాటులో ఉన్న సాంకేతికతను వాడుకోవాలని ఆయన సూచించారు. ఆదిలాబాద్ పట్టణానికి చెందిన రైతు శ్రీకాంత్‌రెడ్డి తన వ్యవసాయ క్షేత్రంలో ఆధునిక సాగు పద్ధతులను అమలు చేస్తూ, ఎందరో రైతులకు ఆదర్శంగా నిలిచారు. ప్రభుత్వ సాయంతో ఏర్పాటు చేసిన పాలీహౌజ్‌లో కలర్ క్యాప్సికం పండించి ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ అధిక లాభాలు సాధిస్తున్నాడు. 'నవతెలంగాణ'తో తన అనుభవాలను పంచుకోవడంతో పాటు అందుబాటులో ఉన్న అవకాశాలను తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ పాత సాగుపద్ధతులే అమలులో ఉన్నాయని, దీని ఫలితంగానే ఎక్కువ మంది రైతులు నష్టపోతున్నారని అన్నారు. యువత కూడా సాగుకులోకి రావాలని, అందుబాటులో ఉన్న సాంకేతికతను సమగ్ర సస్యరక్షణ చర్యలు తెలుసుకొని అద్భుత ఫలితాలు సాధించాలని కోరారు. సాగుకు ప్రభుత్వ సహకారం తప్పనిసరి అవసరమని అభిప్రాయపడ్డారు. గతంలో అనేక సబ్సిడీలు ఉండేవని, రైతుబంధు తర్వాత వాటిని ఎత్తేశారని గుర్తుచేశారు. రైతుకు తగిన ప్రోత్సాహం లభించడం లేదని అన్నారు. ఉపాధిహామీని వ్యవసాయానికి అనుసంధించాలని కోరారు. అవసరమైన వారికి తనవైపు నుంచి సలహాలు సూచనలు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. కాంగ్రెస్ రైతు ప్రభుత్వమని, రైతుల విషయాలు ఏం చెప్పినా స్పందిస్తోందని తెలిపారు. కిసాన్ సంఘం రాష్ట్ర ప్రతినిధిగా ఇప్పటికే ఒకట్రెండు సమస్యలను స్వయంగా ముఖ్యమంత్రితో చర్చించానని, ఆయన సానుకూలంగా స్పందించారని శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. సాగులో ఎన్ని కొత్తపద్ధతులొచ్చినా, ఎంత సాంకేతికత అందుబాటులో ఉన్నా, పండించిన పంటలకు మద్ధతు ధరలు కల్పించడం కీలకమని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ విషయంలో రైతులకు పూర్తి భరోసా ఇవ్వాలని కోరారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతున్నాం

- గడ్డం మోహన్‌రెడ్డి, ఎంపీడీఓ, తాంసి

నవతెలంగాణ-తాంసి

సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో గ్రామాల్లో ప్రత్యేకాధికారులను నియమించాం. వారు గ్రామాలను సందర్శిస్తు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని ఎంపీడీఓ గడ్డం మోహన్‌రెడ్డి జూన్ 2 సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఉంచేందుకు కృషి చేస్తున్నాం. ఎన్నికల నేపథ్యంలో బదిలీపై ఇక్కడికి వచ్చాను. ఈ సందర్భంగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను అందరి సహకారంతో సజావుగా పూర్తి చేశాం. సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ప్రత్యేకాధికారులను నియమించాం. పంచాయతీ కార్యదర్శులు ప్రతి రోజు ఉదయమే గ్రామాల్లో ఉండే విధంగా ఆదేశాలు జారీ చేశాం. వేసవి కాలం నేపథ్యంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయడంతో పాటు పశువులకు, ప్రజలకు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకున్నాం. జాతీయ ఉపాధిహామీ చట్టం కింద జాబ్‌కార్డు కలిగిన కూలీలందరికి పని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశాం. అదేవిధంగా పని ప్రదేశాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. అదేవిధంగా కూలీ డబ్బులు వెంటనే వారి ఖాతాల్లోనే జమ చేస్తున్నాం. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.



స్వరాష్ట్రం..ప్రజాభీష్టం..!

(మొదటి పేజీ తరువాయి)

సైతం ఉఒక్కటై శాంతియుతంగా నిరసనలు తెలిపాయి. ఉద్యమ క్రమంలో అనేక అరెస్టులు, నిర్భందాలు కూడా కొనసాగాయి. పోలీసు కేసులు నమోదయ్యాయి. వీటిని లెక్కచేయకుండా ఉద్యమం సాగించారు.

1523రోజులు సాగిన దీక్షా శిబిరం

తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్అండ్ బీ విశ్రాంతి భవనం ముందర ఖాళీ స్థలంలో ప్రత్యేకంగా దీక్షా శిబిరాన్ని నిర్వహించారు. సుమారు 1523 రోజుల వరకు కొనసాగిన ఈ శిబిరం అప్పట్లో ఉమ్మడి జిల్లా ఉద్యమానికి కేంద్రంగా మారింది. నిర్మల్ జిల్లా సోన్ మండలం బొప్పారంలోనూ 1603 రోజుల పాటు అఖండ జ్యోతి కొనసాగింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో సహా అప్పటి ఐకాస ఛైర్మెన్ కోదండరాం తదితర కీలక ఉద్యమ నేతలు ఈ శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఆ సమయంలో ఉద్యోగులు, కుల సంఘాలతో పాటు ప్రతి గ్రామం నుంచి ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి దీక్షలో కూర్చొన్నారు. కొందరు విశ్రాంత ఉద్యోగులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు రోజూ దీక్షలో కూర్చుంటూ ఉద్యమాన్ని కొనసాగించగా..రాష్ట్ర ఆవిర్భావం తర్వాత విరమించారు. ప్రస్తుతం అదే స్థలంలో అమరవీరుల స్థూపాన్ని నిర్మించారు. ఆదిలాబాద్‌తో పాటు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోనూ దీక్షా శిబిరాలు కొనసాగాయి.

సకల జనుల సమ్మెతో ఉధృతం

తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు కీలక పాత్ర పోషించారు. టీజీఓ, టీఎన్‌జీఓలతో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలన్ని ఏకమయ్యాయి. ఉద్యోగ సంఘాల జేఏసీగా ఏర్పడి ఆదిలాబాద్ కలెక్టరేట్ కేంద్రంగా ఉద్యమాన్ని చేపట్టాయి. 41రోజుల పాటు విధులు బహిష్కరించి వివిధ రూపాల్లో సకల జనుల సమ్మె చేపట్టారు. ఆంధ్రా ఉద్యోగులకు పుష్పగుచ్ఛాలు అందించడం, రాస్తారోకో, పెన్‌డౌన్ తదితర రూపాల్లో ఉద్యమించారు. వీరికి వివిధ గ్రామాల నుంచి రైతులు ఎడ్లబండ్లు, ట్రాక్టర్లలో తరలివచ్చి సంఘీభావం తెలిపిన సంఘటనలు ఉద్యమానికి మరింత ఊపిరి పోశాయి. మధ్యాహ్నం సమయంలో కలెక్టరేట్ ఎదుట రోడ్డుపైనే సామూహిక భోజనాలు చేసేవారు.

27మంది ఆత్మార్పణం..!

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం యువత బలవన్మరణాలకు పాల్పడటం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. తెలంగాణ రావాలనే ఏకైక ఏజెండాతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 27మంది యువకులు ఆత్మబలిదానాలు చేసుకోవడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. వారి తల్లిదండ్రులకు కడుపుకోతను మిగిల్చింది. రాష్ట్రంలోనూ పలువురు యువకులు బలవన్మరణాలకు పాల్పడటంతో ప్రజల్లో ఆవేశం పెల్లుబిక్కింది. ఉద్యమం మరింత ఉగ్రరూపం దాల్చేందుకు కారణమైంది. అసెంబ్లీ, పార్లమెంటులో ప్రజాప్రతినిధులు కొట్లాడగా.. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు ఉద్యమించారు. మరోపక్క తెలంగాణ కవులు, కళాకారులది కూడా ఉద్యమంలో ప్రత్యేక స్థానం ఉంది. గ్రామాలు, మండల, జిల్లా కేంద్రాల్లో దూదాం పేరిట నిర్వహించిన సభల్లో కళాకారుల ఆట,పాటలతో మరింత ఉద్యమ చైతన్యం నింపింది. వారి పాటల ద్వారా జనం మరింత ఉత్సాహంగా ఉద్యమంలో పనిచేసేలా చేసింది. ఫలితంగా ప్రజలు, రాజకీయ నాయకులు, ఉద్యోగ,ఉపాధ్యాయులు, ప్రజా సంఘాలు ఇలా సబ్బండ వర్గాల పోరాటం ఫలితంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది. పదేండ్ల పండగకు సిద్ధమవుతోంది.

సూపర్ స్పెషాలిటీలో మెరుగైన సేవలు

● రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో అన్ని రకాల వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మించడం జరిగిందని పేదలకు మెరుగైన వైద్యం అందించడమే తమ లక్ష్యమని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ అన్నారు. జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 3.4 ఎకరాల విస్తీర్ణంలో రూ.150 కోట్లతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను నిర్మించింది. ఇందులో రూ.80 కోట్లు భవనాలకు, రూ.70 కోట్లు వైద్య పరికరాలు, ఇతర అవసరాల కోసం వెచ్చించింది. ఈ స్పెషాలిటీలో వివిధ వ్యాధులకు సంబంధించి 200కు లైగా పడకలు అందుబాటులో ఉన్నాయి.

అందుబాటులో 9 రకాల వైద్యసేవలు..

ప్రస్తుతం రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో 9 రకాల వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. పిడియాట్రిక్, ప్లాస్టిక్ సర్జరీ, కార్డియాలజీ, న్యూరాలజీ, అంకాలజీ, యూరాలజీ, డెర్మటాలజీ, ఈఎన్టీ, సైక్రియాట్రి సేవలు అందుబాటులో ఉన్నాయి. ఇందులో ఎక్కువగా యూరాలజీ, అంకాలజీ, న్యూరాలజీ సేవలు ప్రజలకు అవసరం ఎక్కువగా పడగా సేవలను సద్వినియోగం చేసుకుంటున్నారు. త్వరలో గుండెకు సంబంధించిన క్యాథ్ ల్యాబ్, అంజియోగ్రామ్, ప్రారంభంకానుంది. అలాగే 11 కోట్ల 65 లక్షలతో ఏంఆర్ఐ మిషన్ కుడా ఏర్పాటు చేయడం జరిగింది. ఎలక్షన్ ముగిశాక మిషన్ ప్రారంభించుకొని సేవలు ప్రారంభించడమే ఉంది. సూపర్ స్పెషాలిటీలో రెండు సిటీ స్కాన్‌లు, ఏంఆర్ఐ, టి-హాబ్, రేడియాలజీ, మామోగ్రఫీ, కాల్పోస్కోపి, టిఫ స్కాన్, ఫాకో మిషన్ (కంటి ఆపరేషన్‌కు సంబంధించినది), ఎక్స్‌రేలు, ఆర్థోకు సంబంధించిన కీళ్ల మార్పిడి జరుగుతుంది.

రూ.24 కోట్లతో రిమ్స్‌లో క్రిటికల్ కేర్...

రిమ్స్‌లో రూ.24.25 కోట్లతో క్రిటికల్ కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. కంప్లికేట్ కేసులు, పాయిజన్, యాక్సిడెంట్, స్నేక్ బైట్ వంటి వాటి కోసం ప్రత్యేక వైద్యులు, టీమ్లు, పరికరాలు అందుబాటులో ఉంటాయి. 14 డయాలసిస్ మెషీన్లను త్వరలో ప్రారంభించనున్నారు. క్రిటికల్ కేర్ భవనాన్ని నిర్మించేందుకు పాత ఫార్మసీని తొలగించారు. దాని స్థానంలో ఓపీ పక్కనున్న వాహనాల పార్కింగ్ స్థలంలో నిర్మించిన షెడ్డులో ఫార్మసీని ప్రారంభించారు. ప్రస్తుతం అక్కడ నుంచే రోగులకు మందులను పంపిణీ చేస్తున్నారు. రిమ్స్ నుంచి సూపర్ స్పెషాలిటీకి ఫుట్ ఓవర్ బ్రిడ్జి, రిమ్స్ చుట్టూ కాంపౌండ్ వాల్, ఇంటర్నల్ సీసీ రోడ్లు, ఈ మూడు ప్రధానంగా అవసరం ఉంది. దీనికి సంబంధించి ప్రతిపాదనలు కూడా పెట్టారు. రిమ్స్‌లో నీటి సమస్య ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించి, సమస్యను తీర్చారు.

సూపర్ స్పెషాలిటీలో రోగులకు అందే ఓపీ సేవల వివరాలు

1	ఈఎన్టీ	సోమవారం నుంచి శనివారం వరకు
2	డెర్మటాలజీ	సోమవారం నుంచి శనివారం వరకు
3	సైక్రియాట్రి	సోమవారం నుంచి శనివారం వరకు
4	యూరాలజీ	మంగళవారం, బుధవారం మాత్రమే
5	న్యూరోసర్జరీ	సోమవారం, బుధవారం మాత్రమే
6	కార్డియాలజీ	మంగళవారం, బుధవారం మాత్రమే
7	అంకాలజీ	సోమవారం, గురువారం మాత్రమే
8	పిడియాక్ట్రిక్ సర్జరీ	మంగళవారం, గురువారం మాత్రమే
9	ప్లాస్టిక్ సర్జరీ	సోమవారం, బుధవారం మాత్రమే

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్



వర్షాకాలంలో వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధులతో పాటు జ్వరాలు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుంది. డెంగ్యూ, మలేరియా రాకుండా ఉండాలంటే దోమలను నివారించడం చాలా ముఖ్యం. ఈ సీజన్‌లో శరీరాన్ని పూర్తిగా కప్పే విధంగా దుస్తులను ధరించాలి. తద్వారా దోమలు కుట్టకుండా నివారించవచ్చు.

అభివృద్ధి పథంలో మావల గ్రామపంచాయతీ

● మాజీ సర్పంచ్ దొగ్గలి ప్రమీలారాజేశ్వర్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్


ఎంపీటీసీగా, సర్పంచ్‌గా మావల అభివృద్ధికి విశేష సేవలందించి, గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించామని, మావల అభివృద్ధికి చేసిన సేవలను జూన్2 సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. తమ రాజకీయ జీవితంలో అంచలంచలుగా ఎదుగుతూ వచ్చామని తెలిపారు. టీడీపీలో 2019 జనవరి 21న మహిళా రిజర్వేషన్ సర్పంచ్‌గా దొగ్గలి ప్రమీల రాజేశ్వర్ గెలిచి బీఆర్ఎస్ పార్టీలో 2022లో చేరామని తెలిపారు. అప్పటి నుంచి గ్రామపంచాయతీలో బతుకమ్మ ఘాటు, శ్మశాన వాటిక, సీసీ రోడ్లు రూ.40 లక్షల నిధులతో పనులు చేపట్టాం. మంచినీటి సమస్య పరిష్కరించడంతో పాటు గ్రామంలోని విద్యుత్ స్తంబాల లైట్లు నిరంతరం వెలుగ కుండా రాత్రి సమయాల్లో మాత్రమే వెలిగెట్టు ఆన్‌ఆఫ్ స్వీచ్‌లను అమర్చాం. దీంతో విద్యుత్‌ను ఆదా చేయడంతో పాటు గ్రామపంచాయతీ విద్యుత్ బిల్లు తక్కువగా వచ్చేటట్టు జాగ్రతలు తీసుకున్నాం. శేగ్రిగెషన్ షెడ్, డంపింగ్ యార్డు, నర్సరీలో మొక్కలు పెంచి, హరితహారం కింద మొక్కలు నాటాము. గ్రామంలో బంగ్లా షెడ్డుకు రూ.5 లక్షలు, రామాలయం కాంపౌండ్ రూ.5 లక్షలు, ఈజీఎస్ రోడ్డు రూ.20 లక్షలు, ఉపాధి హామీలో 800 మందికి 800 జాబ్ కార్డులతో పని కల్పించాం. బీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో పూర్తిస్థాయిలో నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పరిచాం. అదేవిధంగా కంది శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరాం, మంత్రి సీతక్క సహకారంతో రాబోయే రోజుల్లో పేదలకు ఇండ్ల స్థలాలు, పక్కాఇండ్లు నిర్మించి ఇస్తాం. వృద్ధులకు పింఛన్‌లు, రేషన్ కార్డులు లేనివారికి రేషన్‌కార్డులు అందజేస్తాం.

పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నాం

● ఎంపీడీఓ సోలమన్‌రాజ్

నవతెలంగాణ-లోకేశ్వరం

ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అందులో బాగంగానే అమ్మఆదర్శ పాఠశాల కింద పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నట్టు ఎంపీడీఓ సోలమన్ రాజ్ జూన్ 2 సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. మండలంలో 25 గ్రామపంచాయతీల్లో మొత్తం 36 పాఠశాలలు ఉన్నాయి. ఇందులో మన ఊరు మన బడి కింద మూడు పాఠశాలలను ఎంపిక చేసి మౌలిక వసతులు కల్పించారు. అదేవిధంగా ఇప్పుడు అమ్మఆదర్శ పాఠశాల కింద 33పాఠశాలలను ఎంపిక చేసి రూ.1.19కోట్ల నిధులు కేటాయించి, ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మేరుగైన వసతులు కల్పిస్తున్నాం. అందుకు సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. ఆ పనులను ఎప్పటికప్పుడు వివిధ స్థాయిలో అధికారులు పర్యవేక్షిస్తున్నారు. పాఠశాలలు పున: ప్రారంభానికి ముందు పనులన్నీ పూర్తయ్యేవిధంగా ఆదేశాలు జారీ చేశాం. 33 పాఠశాలల నుంచి మౌలిక వసతులకు 163 యూనిట్ల ప్రతిపాదనలు రాగా అందులో 144 యూనిట్స్ మంజూరయ్యాయి. మిగిలిన 19 యూనిట్లలో 6 రూరల్ బాలికల టెయిలెట్స్ కాగా, 13 నీట్ గ్రౌండ్ కొరకు ప్రతిపాదనలు పంపించాం. ఇందులో 88 యూనిట్స్ పనులు పూర్తికాగా, మిగిలిన 61 యూనిట్స్ పనులు జరుగుతున్నవని పాఠశాలలు పున: ప్రారంభానికి ముందుగానే పనులు పూర్తయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నాం.



గ్రామాల్లో పారిశుధ్యానికి ప్రాధాన్యతనిస్తున్నాం...

వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని, దోమలు వృద్ధి చెందకుండా, ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపడుతున్నాం. గ్రామాల్లో పల్లె ప్రగతి పనులు నిర్విర్యామంగా జరపడానికి వారానికి ఒకసారి పల్లె ప్రగతి పనుల అభివృద్ధిపై సదస్సులను ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నాం. హరితహారం కోసం నర్సరీల్లో మొక్కలు పెంచుతున్నాం. మొక్కలు నాటడానికి సిద్ధంగా ఉన్నాయని వర్షాలు పడిన వెంటనే వాటిని పంపిణీ చేస్తాం.

మావల మండలాభివృద్ధే ధ్యేయంగా కృషి

● ఎంపీపీ దర్శనాల సంగీత ఏవన్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

మావల మండలాభివృద్ధే ధ్యేయంగా తాను కృషి చేస్తున్నానని ఎంపీపీ దర్శనాల సంగీత ఏవన్ అన్నారు. జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మావల మండలంలోని మూడు గ్రామాలకు సంబంధించి, రూ.2 కోట్ల నిధులతో రోడ్డు నిర్మాణం చేపట్టామని అన్నారు. దుబ్బగూడాలో గత 20 సంవత్సరాలుగా, మురుగు కాలువలు, రోడ్లు, విద్యుత్ దీపాలు, తాగునీరు లేక చాలా ఇబ్బందులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 20 సంవత్సరాలుగా ఉన్న సమస్యలను పరిష్కరించామని తెలిపారు. పేదలకు ఇంటి నెంబర్‌తో పాటు ఇంటి కొలతలు చేసి, పేదలకు ఇచ్చామని అన్నారు. రూ.20 లక్షల నిధులతో మొరం రోడ్డు వేశామని అన్నారు. అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించి నిర్మాణం పూర్తి చేశామని అన్నారు. చిరు వ్యాపారులకు మైనార్టీలకు ఇద్దరు లబ్ధిదారులకు రూ.2 లక్షల ఆర్థిక సాయం అందించామని అన్నారు. బీసీ కులవృత్తులకు 80శాతం సబ్సిడీ ఐదుగురికి రూ.లక్ష చొప్పున, రూ.5 లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పదిమందికి రూ.50 వేల చొప్పున రూ.5లక్షల అందించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరడం భవిష్యత్తులో పేదవారికి పక్కా ఇండ్లు నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున లబ్ధిదారులకు మంత్రి సీతక్క సహకారంతో అందించేందుకు కృషి చేస్తామని అన్నారు.



అనతి కాలంలోనే అత్యుత్తమ ప్రగతి

- జాతీయ స్థాయి గుర్తింపు పొందిన ఎస్టీపీపీ
- విద్యుత్ ఉత్పత్తిలో గణనీయమైన వృద్ధి రేటు
- ఒక వైపు థర్మల్ విద్యుత్ మరో వైపు సోలార్ విద్యుత్ ఉత్పత్తి
- 3వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు

నవతెలంగాణ-జైపూర్

రాష్ట్రంలో అతి పెద్ద పరిశ్రమగా ఏర్పడిన సింగరేణి సంస్థ జైపూర్ థర్మల్ విద్యుత్ ప్లాంట్ అనతి కాలంలోనే అత్యుత్తమ ప్రగతిని సాదిస్తోంది. గడిచిన పది సంవత్సరాల కాలంలో జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు, మరెన్నో రివార్డులు అందుకున్న సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ జాతీయ స్థాయి గుర్తింపు పొందింది. 1200 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌గా విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించిన సింగరేణి సంస్థ ఉత్పత్తి సాధించడంలో గణనీయమైన వృద్ధి రేటును సొంతం చేసుకుంటుంది. థర్మల్ విద్యుత్ ఉత్పత్తితో పాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తి వైపు దృష్టి సారించిన సింగరేణి 1200 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌కు అనుబంధంగా మరో 800 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటు వైపు అడుగులు వేస్తోంది. అదేవిధంగా 300 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంతో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించిన సంస్థ సొలార్ విద్యుత్ 1000 మెగావాట్లకు పెంచడానికి సన్నాహాలు చేస్తోంది. 2014తో పోల్చి చూస్తే దినదినాభివృద్ధిని సాధిస్తూ ఒక వైపు బొగ్గు ఉత్పత్తి మరో వైపు విద్యుత్ ఉత్పత్తి లక్ష్యాలను అధిగమిస్తూ గణనీయమైన వృద్ధి రేటును సొంతం చేసుకుంటుంది.



తెలంగాణకు సింగరేణి తొలి కానుక

నూతనంగా ఏర్పడిన తెలంగాణా రాష్ట్రానికి సింగరేణి తొలి కానుకగా జైపూర్ ఎస్టీపీపీ ద్వారా 1200 మెగావాట్ల విద్యుత్‌ను రాష్ట్ర ప్రజలకు సమకూర్చుతోంది. దేశంలో గల వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న థర్మల్ విద్యుత్ ప్లాంట్లతో పోల్చితే మెరుగైన లోడ్ ఫ్యాక్టరి(పీఎల్ఎఫ్)ను సాధిస్తోంది. ప్రమాదాలకు తావివ్వకుండా రక్షణ చర్యలు చేపడుతున్నా అప్పుడప్పుడు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న తీరుపై సింగరేణి యాజమాన్యం రక్షణపై ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు రక్షణ సూత్రాల అమలుపై దృష్టి సారించింది. అదేవిధంగా 300 మెగావాట్ల నుండి 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి సాధించాలన్న సంకల్పంతో ముందుకు సాగుతోంది. 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్‌గా 2016 సంవత్సరంలో ఉత్పత్తిని ప్రారంభించిన సింగరేణి సంస్థ రానున్న రోజుల్లో 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యాన్ని ఛేధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది.



ప్లాంట్ ఉద్యోగాల్లో స్థానికేతరుకు పెద్ద పీట

విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని భావించిన స్థానికుల పట్ల యాజమాన్యం చిన్నచూపు చూస్తోందని విమర్శలు ఎదుర్కొంటోంది. ప్లాంట్ నిర్వాహణ బాధ్యతలు ఇతర సంస్థలకు అప్పగించిన సింగరేణి యాజమాన్యం స్థానికులైన నిరుద్యోగులను గుర్తించడం లేదు. ప్లాంట్‌లో ఉద్యోగాలు పొందిన వారిలో అత్యధికంగా స్థానికేతరు ఉద్యోగం పొందడం గమనార్హం. ప్లాంట్ ఏర్పాటు అవసరమైన భూములు సమకూర్చిన పరిసర గ్రామాల వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్లాంట్ ఏర్పాటు నుంచి డిమాండ్ కొనసాగుతుంది. ఈ విషయంలో మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ అప్పటి సింగరేణి సీఎండీ శ్రీధర్‌ను కలిసినా ప్రయోజనం లేకుండా పోయింది. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సింగరేణి సీఎండీని కలిసి ప్లాంట్ ఉద్యోగాల్లో 75 శాతం స్థానికులకు ఇవ్వాలని కోరారు. అయినా సింగరేణి యాజమాన్యంలో మార్పు అంతగా కన్పించడం లేదు. ప్లాంట్ ఏర్పాటు విలువైన వ్యవసాయ భూములను సైతం వదులుకున్న ప్రభావిత పెగడపల్లి, గంగిపల్లి, జైపూర్, ఎల్కంటి, టేకుమట్ల తదితర గ్రామాల వారికి విద్యుత్ ప్లాంట్‌తో పాటు సింగరేణి ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించాలని బాధిత గ్రామాల వారు డిమాండ్ చేస్తున్నారు.

పశు వ్యాధుల నివారణే లక్ష్యం

నవతెలంగాణ-హాజీపూర్



జిల్లాలోని పశవులను వ్యాధుల నుంచి కాపాడేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రమేష్ కుమార్ అన్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా నవతెలంగాణతో ఆయన మాట్లాడారు. జిల్లాలోని 3 నియోజకవర్గాలు, 16 మండలాలలో జిల్లా ఆస్పత్రితో పాటు 2 ఏరియా వైద్యశాలలు ఉన్నాయి. 3 డివిజన్లలో 27 ప్రైమరీ వెటర్నరీ సెంటర్లు, 15 సబ్ సెంటర్లు కలుపుకొని మొత్తంగా 45 ఆస్పత్రులు ఉన్నాయి. ఇందులో 21 మంది పశు వైద్యులతో పాటు 95 మంది సిబ్బంది సేవలు అందిస్తున్నారు. వీరు 27 మంది గోపాల మిత్ర సిబ్బంది గ్రామాలలో నిత్యం పశు సేవల్లో ఉంటున్నారు. జిల్లా వ్యాప్తంగా తెల్ల పశువులు 1.79 లక్షలు, గేదెలు ఒక లక్ష ఐదు వేలు, గొర్రెలు 5.2లక్షలు, మేకలు 31.83లక్షలు, కోళ్లు 25 పక్షులు, పందులు 2వేల పైచిలుకు ఉన్నాయి.. మొత్తంగా 9.92 లక్షల పశువులు ఉన్నాయి.

వ్యాధి నిరోదక చర్యలు

ఇటీవల గొర్రెలు, మేకలకు, ఇతర పశువులకు సామూహిక నట్టల నివారణ మందులు వేశాము. రైతుల దొడ్డి వద్దకే వెళ్లి మందులు వేశాం. నీలి నాలుక నివారణ కోసం మందులు సిద్ధంగా ఉంచాం. పశువులు చర్మ వ్యాధుల బారిన పడ్డాయి. లంపి స్కిన్ కోసం ఇప్పటికే అన్ని తెల్ల పశువులకు మొదటి దఫా టీకాలు వేశాం. గ్రామీణ ప్రాంతాల నుంచి జిల్లా స్థాయి వరకు రైతులకు అనేక అవగాహన సదస్సును వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నాం. ప్రస్తుతం ఎలాంటి చర్మ వ్యాధులు నమోదు కాలేదు. అత్యవసర పరిస్థితిలో 1962 నంబర్కు కాల్ చేస్తే సిబ్బంది రైతుల ఇంటికే నేరుగా వెళ్లి చికిత్స అందించడం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగులు పాడి పెంపకం ద్వారా పాలతో ఆర్థిక లాభాలు సాధించవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా పాల డెయిరీలు అందుబాటులో ఉన్నాయి. పాల వ్యాపారంతో అధిక దిగుబడి సాధించవచ్చు. కృత్రిమ గర్భత్పత్తి ద్వారా సంకర జాతి దూడను పొంది మంచి పాడి పశువుల ద్వారా అధిక పాలు ఉత్పత్తిని సాధించవచ్చు. అధిక పాల దిగుబడి సాధించే ప్రత్యేక గ్రామాల కింద కొన్ని గ్రామాలను చేర్చి గిట్టుబాటు ధరను వచ్చేలా పాల వుత్పత్తిని చేయిస్తున్నాం. ప్రస్తుతం రోజుకు 45 వేల మంది రైతుల నుండి దాదాపు 1.10 లక్షల లీటర్ల పాల సేకరణ జరుగుతోంది.

5833 గొర్రెల యూనిట్లు పంపిణీ

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. మొదటి విడతలో జిల్లాలో 5833 గొర్రెల యూనిట్లు (1,22,493 గొర్రెలు) గొల్ల కుర్మలకు సరఫరా చేశాం. వాటికి ఈ 5 సంవత్సరాలలో 5,59,968 గొర్రె పిల్లలు పుట్టినవి. వాటిలో 50 శాతం గొర్రె పిల్లలు 2,79,984 మగవి కాగా వాటి అమ్మకం ద్వారా రూ.139.99 లక్షల ఆదాయం రావడం జరిగినది. మిగతా 50 శాతం ఆడ గొర్రె పిల్లలు 2,79,984 మంద పెంపునకు ఉపయోగపడ్డాయి. రెండవ విడతగా త్వరలో 5786 గొర్రెల యూనిట్లు ఇవ్వడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. యూనిట్ ధరను కూడా ప్రభుత్వము రూ.1.25 లక్షల నుంచి రూ.1.75 లక్షలకు పెంచడం జరిగినది. దీనితో 20 ఆడ గొర్రెలు, 1 పొట్టేలు సరఫరా చేయడం జరుగుతుంది. రెండవ విడతలో 1,762 మంది గొల్ల కుర్మ యాదవులకు గొర్రెలు పంపిణీ చేయడం జరిగింది. ఇంకా 4.138 యూనిట్లు పంపిణీ చేయవలసి ఉంది.

దశాబ్దాల కల సాకారం అయిన రోజు

- దమ్మ సృజన్, బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు

నవతెలంగాణ-లక్షెట్టిపేట



దశాబ్దాల కల 2014 జూన్ 2న సాకారం అయిన రోజును రాష్ట్ర ప్రజలు ఘనంగా నిర్వహించుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు దమ్మ సృజన్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడింది. దీని వెనుక ఎందరో మంది త్యాగాలు ఉన్నాయి. కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తి, శ్రీకాంతచారిలాంటి యువత ప్రాణ త్యాగాలు ఉన్నాయి. ఎన్నో దశాబ్దాల పోరాటం అనంతరం, వేలాది మంది అమరవీరుల త్యాగాల ప్రతిఫలంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక ఎన్నో రంగాల్లో అభివృద్ధి సాధించింది. తెలంగాణ రాష్ట్ర సాధనకు చేపట్టిన పోరాట స్ఫూర్తితో అభివృద్ధిలో సైతం అన్ని రాజకీయ పార్టీలు సహకరించాల్సి అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకుంటున్నా..

బడిబాటను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని అన్ని గ్రామాల్లో బడిబాటను విజయవంతం చేయాలని ఎంపీడీఓ శశికళ సూచించారు. పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల ఎస్ఎంసీ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. సోమవారం నుంచి మండలంలోని అన్ని గ్రామాలలో బడిబాట కార్యక్రమం ప్రారంభం కానున్నదని, చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. పాఠశాలలలో ఉన్న పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేయాలన్నారు. పనులు పూర్తయిన పాఠశాలల ఎంపీ రికార్డులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ విజయ్ కుమార్ తహసీల్దార్ రాజ మనోహర్ రెడ్డి, ఏపీఎం సిహెచ్ బుచ్చన్న ఏపీవో రవీందర్ పిఓపిఆర్డి రమేష్, వివిధ గ్రామాలకు చెందిన ఎస్ఎంసి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మరింత మెరువాలి..!



(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేశారు.

వ్యవసాయ రంగం

వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేశారు. అందులో భాగమే రైతుబంధు, రైతు బీమా. రైతుబంధు పథకం ద్వారా 2023 యాసంగి సీజన్‌లో 95వేల628 మంది రైతులకు 48 కోట్ల రూపాయలు జమ చేయబడ్డాయి. జిల్లాలో 95వేల 884 మంది రైతులను రైతుబీమా ప్రయోజనం కింద చేర్చి 40 మంది రైతులకు ఒక్కొక్కరికి 5లక్షల రూపాయల చొప్పున 2కోట్ల రూపాయలు చెల్లించారు.

విద్య..

జిల్లాలోని 1,078 పాఠశాలలో 2వేల361 మంది ఉదపాధ్యాయుల ద్వారా లక్షా24వేల మంది విద్యార్థులకు విద్య బోధన అందుతోంది. 5 మోడల్ స్కూల్‌లు, 18 కస్తూర్బా బాలికల పాఠశాలలు ఉన్నాయి. మన ఊరు మన బడి కింద ఎంపికైన పాఠశాలల్లో ఇప్పటికే అన్ని రకాల పనులు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ, బీసీ, టీఎస్ ఆర్జేసీ, మైనారిటీ, కేజీబీవీ, మోడల్ స్కూల్స్ మొత్తం కలిపి జిల్లాలో 66 జూనియర్ కళాశాలల్లో 15,221 మంది ఇంటర్మీడియేట్ విద్యార్థులు ఉన్నారు.

వైద్యం..

జిల్లాలో 17పిహెచ్‌సిలు, 3సిహెచ్‌సిలు, 4 బస్తీ దవాఖానాలు, 149 ఆరోగ్య ఉప కేంద్రాలు ఉన్నాయి. జిల్లా కేంద్రంలో జిల్లా ఆసుపత్రి, మాతా శిశు ఆరోగ్య కేంద్రం, మెడికల్ కళాశాలతో వైద్య సేవలు మెరుగు పడనున్నాయి.

ప్రత్యేక రాష్ట్ర కోసం అలుపెరుగని పోరాటం : గడ్డం అరవిందర్‌రెడ్డి, తెలంగాణ ఉద్యమ కారుడు, మాజీ ఎమ్మెల్యే




తెలంగాణ రాష్ట్రం కోసం అలుపెరుగని ఉద్యమం చేశాం. ఊరూరా తిరిగి గద్దెలు, తెలంగాణ తల్లి విగ్రహాలు కట్టించాం. సాగర హారం, సకల జనుల సమ్మెతో ఉద్యమాన్ని తీవ్రతరం చేశాం. మొత్తానికి తెలంగాణ వచ్చాక పడ్డ కష్టానికి ఫలితం దక్కిందనిపించింది. పార్టీకి దూరంగా ఉన్న ప్రజల గుండెల్లో చెరిగిపోని పేరు నింపుకున్నాం. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉద్యమ నాయకుడు ఎవరంటే ముందుగా నా పేరే ప్రతిపాదిస్తారు. కోట్లడి తెచ్చిన తెలంగాణ కుటుంబ పాలన పరమైంది. అందుకే పార్టీకి దూరంగా ఉన్నాం. కానీ నా జిల్లా, తెలంగాణ ప్రజలకు అన్యాయం జరుగుతోందని నియోజకవర్గ ప్రజలు కష్టాల్లో ఉన్నారని తెలిస్తే మళ్లీ ప్రజల తరపున పోరాటాలు చేయడానికి, ప్రజల్లోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాం. జిల్లాల పునర్విభజనలో మంచిర్యాల జిల్లా ఏర్పాటయ్యాక అభివృద్ధి జరిగినప్పటికీ కొంత వెనకంజలో ఉంది. గోదావరి తలాపునే ఉన్నపటికీ జిల్లాలో నీటి సమస్య ఉంది. భారీ వర్షాలతో జిల్లాకు ముంపు ప్రభావం ఉంది. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు ఇంకా పూర్తి కాలేదు. జిల్లా మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరముంది.


జైనథ్ మండల రైతులకు, నాయకులకు,
అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
తెలంగాణ రాష్ట్ర
అవతరణ దినోత్సవ
శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి - జైనథ్


జన్నారం మండల ప్రజలకు, రైతులకు, అధికారులకు,
ప్రజాప్రతినిధులకు, నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ
శుభాకాంక్షలు
తెలంగాణ
రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి - జన్నారం మండల శాఖ


తాండూర్ మండల ప్రజలకు, రైతులకు, అధికారులకు,
ప్రజాప్రతినిధులకు, నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
తెలంగాణ రాష్ట్ర అవతరణ
దినోత్సవ శుభాకాంక్షలు
Meer Mukram Ali
Pro Meer Tazamul Azar Ali
Cell : 7981168484
TAJAMMUL FERTILIZER
Fertilizer,Seeds & Pesticides
Zain Engineering Services
Main road Tandur, Dist: Mancherial- 504272 (T.S)


నిర్మల్ జిల్లా ప్రజలకు, కార్మిక కర్షకులకు,
రైతులకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు...
తెలంగాణ రాష్ట్ర అవతరణ
దినోత్సవ శుభాకాంక్షలు
అభినందనలతో...
జి. రాములు
జిల్లా ఉపాధి కల్పన అధికారి
జిల్లా నిర్మల్
తెలంగాణ
ఏ. తక్కన్న
జూనియర్ అసిస్టెంట్
జిల్లా ఉపాధి కల్పన శాఖ కార్యాలయం - నిర్మల్


హాజీపూర్, మంచిర్యాల మండల ప్రజలకు,
రైతులకు, ప్రజా ప్రతినిధులకు,
అధికారులకు, శ్రేయోభిలాషులకు
తెలంగాణ రాష్ట్ర అవతరణ
దినోత్సవ శుభాకాంక్షలు
రాసమల్ల శ్రీనివాస్ గౌడ్
పీ.ఏ.సీ.ఎస్ వైస్ చైర్మన్
మంచిర్యాల


ఉట్నూర్ మండల రైతులకు,
ప్రజలకు, అధికారులకు,
ప్రజా ప్రతినిధులకు, శ్రేయోభిలాషులకు
తెలంగాణ రాష్ట్ర అవతరణ
దినోత్సవ శుభాకాంక్షలు
TELANGANA
FORMATION DAY
డా. దాసండ్ల ప్రభాకర్
కాంగ్రెస్ నాయకులు
మం॥ ఉట్నూర్, జి॥ ఆదిలాబాద్
అభినందనలతో...
ఉట్నూర్ మండల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు


తెలంగాణ
ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు, రైతులకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, శ్రేయోభిలాషులకు
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి - ఆదిలాబాద్


దండేపల్లి మండల ప్రజలకు, రైతులకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, శ్రేయోభిలాషులకు
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
TELANGANA
మీ శ్రేయోభిలాషి - దండేపల్లి


వేమనపల్లి మండల ప్రజలకు, రైతులకు, అధికారులకు,
ప్రజాప్రతినిధులకు, నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ
శుభాకాంక్షలు
తెలంగాణ
VEMANAPALLY MANDAL XEROX AND
ONLINE SERVICE CENTERS WELFARE ASSOCIATION


తెలంగాణ
రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
ఇంద్రవెల్లి మండల ప్రజలకు, రైతులకు,
అధికారులకు, ప్రజా ప్రతినిధులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
తెలంగాణ రాష్ట్ర అవతరణ
దినోత్సవ శుభాకాంక్షలు
అభినందనలతో...
పోటే శోభాబాయి - సాయినాథ్
ఎంపిపి - ఇంద్రవెల్లి
మండల ప్రజా పరిషత్ కార్యాలయం - ఇంద్రవెల్లి, జి॥ ఆదిలాబాద్


తెలంగాణ రాష్ట్ర
అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
శ్రీ
APPROVED LAYOUT
DTCP
SPOT REGISTRATION
hmda
Growing Global
నివాసం
ఇన్‌ఫ్రా డెవలపర్స్
అందమైన ఇంటి స్థలం మీ ఆనందానికి ఆరంభం...
మంచిర్యాల, గుడిపేట్, హాజీపూర్, లక్షెట్టిపేట మరియు
హైదరాబాద్ ప్రాంతాల్లో అతి తక్కువ రేట్లలో ఓపెన్ ప్లాట్స్,
ఫామ్ ప్లాట్స్, ఇండిపెండెంట్ హౌజ్, విల్లాస్, అపార్ట్‌మెంట్స్ కలవు.
తక్కువ పెట్టుబడిలో విలువైన ఇంటి స్థలం
మా శ్రీ నివాసం ఇన్‌ఫ్రా డెవలపర్స్ తో
మీ స్వంతం...
తైదల శ్రీనివాస్
చైర్మన్
బ్రాంచ్ ఆఫీస్ : మంచిర్యాల. సెల్ : 9951309969


అమరుల త్యాగాలు, OU JAC పోరాటాలు, ప్రజా సంఘాల ఉద్యమాలు
తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కృషి వలన ఏర్పడిన తెలంగాణ.
తెలంగాణ ప్రదాత సోనియమ్మకు వందనాలు...
మంచిర్యాల జిల్లా ప్రజలకు,
కార్మిక కర్షకులకు,
రైతులకు, మిత్రులకు
శ్రేయోభిలాషులకు...
తెలంగాణ రాష్ట్ర అవతరణ
దినోత్సవ శుభాకాంక్షలు
కోప్పర్తి నవీన్
మంచిర్యాల జిల్లా యూత్ కాంగ్రెస్
కార్యదర్శి
నూకల రమేష్
పీసీసీ సభ్యులు,
చెన్నూర్ నియోజకవర్గ నాయకులు


తెలంగాణ
రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
పది సంవత్సరాలు పూర్తి చేసుకుని పదకొండవ
సంవత్సరానికి అడుగుపెడుతున్నా శుభ సందర్భంగా
బోథ్ నియోజక వర్గ ప్రజలకు, రైతులకు, అధికారులకు,
ప్రజా ప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
తెలంగాణ రాష్ట్ర అవతరణ
దినోత్సవ శుభాకాంక్షలు
అభినందనలతో...
జాదవ్ అనిల్
బోథ్ ఎమ్మెల్యే

కల నిజమయ్యేనా...?

- 'ప్రాణహిత'కు సానుకూలమేనంటున్న ప్రభుత్వం
- అయినా ఇప్పటికీ చర్యలు శూన్యం
- సమీక్షలకే సరిపెట్టిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం

'ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నీటి లభ్యత ఉన్నా సరైన విధంగా వినియోగించుకోవడం లేదు. దీనిని గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మిస్తున్నారు. ప్రాణహిత ప్రాజెక్టుకు ప్రత్యామ్నాయంగా మరో ప్రాజెక్టు నిర్మాణానికి అక్కడ సర్వేను చేపట్టి పనులు త్వరితగతిన ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలి. దీని ద్వారా ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, బెల్లంపల్లి నియోజకవర్గాలలో సుమారు 1.70 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగుజలాలను అందించే వీలు కలుగుతుంది.' ' ప్రాణహిత నదిపై ప్రత్యామ్నాయంగా తుమ్మిహేటి వద్ద వార్ధా నదిపై బ్యారేజీ నిర్మాణానికి డీపీఆర్ సిద్ధం చేయాలి. అక్టోబర్ నెల చివరి నాటికి డీపీఆర్ తయారు చేసి నీటి పారుదల శాఖాధికారులకు వాప్కోస్ సంస్థకు అందించాలి. ఇవి 2020, అక్టోబర్ 19న, 2022, అక్టోబర్ 10వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశాల్లో అప్పటి రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఆదేశం.

నవతెలంగాణ-కాగజ్‌నగర్

బీఆర్ఎస్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రతీ ఏటా సాగునీటి ప్రాజెక్టులపై సమీక్షలు నిర్వహించారు. అప్పటి జిల్లా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రతీ సమావేశంలో ప్రాణహిత ప్రాజెక్టు గురించి ప్రస్తావన తీసుకురావడం, తర్వాత దాని గురించి మర్చిపోవడం ఆనవాయితీగా వస్తోంది. ఇక ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణం కలగానే మిగిలిపోతుందని ఈ జిల్లావాసులు నిరాశకు గురయ్యారు. ఈ తరుణంలో గత అసెంబ్లీ ఎన్నికలలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ఈ ప్రాజెక్టుకు ఊపిరి పోస్తామని ప్రకటించడంతో ఈ ప్రాంత రైతులలో ఆశలు చిగురించాయి.

16.40 లక్షల ఎకరాలకు సాగునీరందించేందుకు..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసింది. రాష్ట్రంలోని ఏడు జిల్లాలలోని 16.40 లక్షల ఎకరాలకు సాగునీరందించేందుకు గాను రూ. 38,500 కోట్ల అంచనా వ్యయంతో 2008లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కౌటాల మండలం తుమ్మిహేటి వద్ద శంకుస్థాపన చేశారు. పనులు కూడా ప్రారంభించారు. సిర్పూరు నియోజకవర్గంలోని కౌటాల, చింతలమానేపల్లి, దహెగాం, బెజ్జూరు మండలాలతో పాటు మంచిర్యాల జిల్లాలో కూడా కాలువల నిర్మాణం చేపట్టారు. కాలువల నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం కూడా చెల్లించారు. బ్యారేజీ నిర్మాణ పనులు ప్రారంభించలేదు. అదే సమయంలో తెలంగాణ ఉద్యమం తీవ్రతరం కావడం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాకార దిశగా అడుగులు పడుతుండడంతో స్వరాష్ట్రంలో ఈ ప్రాజెక్టు పనులు ఇంకా వేగవంతమై తమ పొలాలలకు త్వరితగతిన సాగునీరందుతుందని రైతులు భావించారు. కాని 2014లో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల కలలను కల్లలు చేసింది. ఈ ప్రాజెక్టును రీ డిజైన్ పేరుతో కాళేశ్వరానికి తరలించి దీనిని పూర్తిగా విస్మరించింది. ఆ సమయంలో ప్రాణహిత ప్రాజెక్టు సాధన సమితి పేరుతో ఉద్యమాలు ప్రారంభమయ్యాయి. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు కూడా ఈ ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. వీరి ఆందోళనకు దిగి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యామ్నాయ ప్రాజెక్టుకు అంగీకరించింది.

పదేండ్ల నుండి తాత్సారమే..

కాగా ప్రాణహిత ప్రాజెక్టుకు ప్రత్యామ్నాయంగా మరో ప్రాజెక్టు నిర్మాణం చేపడుతామని ప్రకటించిన బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల నుండి తాత్సారం చేస్తూనే వచ్చింది. వార్ధా, పెన్‌గంగల కలయికతో ఏర్పడ్డ ప్రాణహిత నదిపై కాకుండా వార్ధా ప్రాజెక్టుపై నిర్మాణం చేపడుతామని ప్రకటించింది. ఇందుకు ప్రతీ ఏటా బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తూ వచ్చింది. కాని కార్యరూపం మాత్రం దాల్చలేదు. 2018లో అప్పటి అసెంబ్లీ ఎన్నికలకు ముందు చేపట్టిన కాంగ్రెస్ బస్సు యాత్రలో భాగంగా ఇక్కడికి వచ్చిన అప్పటి టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు శ్రీధర్‌బాబు, సీతక్కలు ఈ ప్రాజెక్టును సందర్శించి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు.

ఆరు నెలలు గడిచినా...

కొత్త ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికే ఆరు నెలలు గడిచిపోయింది. ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఖచ్చితంగా చేపడుతామని కాంగ్రెస్ చెపుతూ వస్తోంది. తప్ప ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వార్ధా నదిపై కాకుండా ప్రాణహితపైనే నిర్మాణం చేపడుతామని స్పష్టంగా హామీ ఇచ్చింది. కాని ఇప్పటి వరకు సర్వే కూడా చేపట్టలేదు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తారని కాంగ్రెస్ ప్రభుత్వంపై గంపెడాశలతో ఇక్కడి రైతాంగం ఎదురుచూస్తోంది.



శిథిలావస్థకు చేరిన ప్రాజెక్టు నిర్మాణ శిలాఫలకం



2008లో ప్రాజెక్టు కోసం శంకుస్థాపన చేసిన ప్రాణహిత నది స్థలం



వార్ధా నది సమీక్షా సమావేశానికి హాజరైన మంత్రి, ఎమ్మెల్యేలు (ఫైల్)



2020లో నిర్వహించిన సమీక్షా సమావేశం (ఫైల్)

హామీలు అమలు చేసే వరకూ కాంగ్రెస్‌ను వదలం

- ఎమ్మెల్యే కోవ లక్ష్మి


నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆదివాసీ మహిళ, మంచి నాయకురాలు, జిల్లా సాధకురాలిగా పేరు సంపాదించి, ఆసిఫాబాద్ సర్పంచ్‌తో జిల్లా కేంద్రంలో తన ప్రస్థానం ప్రారంభించిన ఆమె 2014లో ఎమ్మెల్యే, 2019లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గా పనిచేసి, 2023 ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో పాటు ప్రతిపక్ష నాయకురాలుగా ఉంటూ, కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేదాక ఆ పార్టీని వదిలిపెట్టే ప్రసక్తే లేదని చెబుతున్నారు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి. ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా నవతెలంగాణతో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజలకు పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్నచోట చేస్తున్న వివక్ష సరైనది కాదన్నారు. వైద్య ఖర్చుల కోసం పేద ప్రజలకు ఇచ్చే ఎన్ఓసీ కూడా ప్రతిపక్ష ఎమ్మెల్యేలది పూర్తిస్థాయిలో అంగీకరించకపోవడం దారుణమన్నారు. తాను నాలుగు లక్షలకు ఎన్ఓసీ ఇస్తే కేవలం ఒక లక్ష మాత్రమే మంజూరు చేయడం ఎక్కడి విడ్డూరమని ప్రశ్నించారు. ఎన్ఓసీ అనేది ప్రజలకు సంబంధించింది కానీ నాయకులకు సంబంధించింది కాదు అనేది కూడా ప్రభుత్వం గుర్తించకపోవడం ఏమిటన్నారు. జిల్లా కేంద్రంలో తన హయాంలో నిర్మించిన జిల్లా గ్రంథాలయం మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభించామని అయితే గుండి బ్రిడ్జి పరిశీలన కోసం ఆమె వెళ్లినప్పుడు తనకు సమాచారం ఇవ్వకపోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు తెలిపారు. మంత్రి సీతక్క గత తమ ప్రభుత్వ హయాంలో ములుగు ఎమ్మెల్యేగా ఉన్న సందర్భంలో అక్కడ మెడికల్ కళాశాలతో పాటు అన్ని రకాల అభివద్ధి పనులు కొనసాగాయని ఆమెను కూడా అందులో భాగస్వాములను చేసిన విషయం మర్చిపోవడం దారుణమన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి అమలు చేసే దిశగా ఒత్తిడి తీసుకు వస్తామన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎలాగో నియోజకవర్గానికి ఎమ్మెల్యే కూడా అలాగే గెలుపొందారని ఆ ప్రాధాన్యత పక్కనపెట్టి నియోజకవర్గం ఇన్‌ఛార్జిల పేరుతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలే తన బలమని వారితో ఉంటూ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామన్నారు. తెలంగాణకు పూర్వం జిల్లాలో నిర్మించిన ప్రాజెక్టులు నాణ్యత లోపంతో ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నాయని, వంద రోజుల్లో కనీసం వాటిపై ఒకసారి కూడా సమీక్ష చేయకపోవడం అధికార పార్టీ నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల పాలనలో కూడా వివక్ష చూపుతుందని దీనికి నిదర్శనమే తెలంగాణ సరిహద్దులో కెరమెరి మండలంలో ఉన్న జంగుబాయి పుణ్యక్షేత్రానికి మహారాష్ట్ర నుండి రోడ్డుకు అనుమతి ఇచ్చిందని, తెలంగాణలో అనుమతి ఇవ్వడం లేదన్నారు. రానున్న ఐదు సంవత్సరాల్లో నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలైన గుండి, లక్మాపూర్, అనార్‌పల్లి బ్రిడ్జిలను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఐటీడీఏ పరిధిలో ఉన్న రహదారులకు అనుమతులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సింబల్, రాష్ట్రం పాట, రాష్ట్ర రిజిస్ట్రేషన్ కోడ్ మార్చడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రతిసారి తాము ఎంతో ఘనంగా నిర్వహించామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రజలను మభ్య పెట్టడానికి ప్రయత్నం చేస్తుందని ప్రజలు ఎవరు అటువంటి మాటలు నమ్మడానికి సిద్ధంగా లేరన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



తెలంగాణ వచ్చినందుకు సంతోషమే కానీ..

- సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి కూశన రాజన్న



నవతెలంగాణ-కాగజ్‌నగర్

కొన్నేండ్ల కల తెలంగాణ రాష్ట్ర సాధన. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చినందుకు సంతోషమే కాని రాష్ట్రం సిద్ధించిన ఈ పదేండ్ల కాలంలో కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రజలకు చేకూరిన లాభం మాత్రం ఏమీ లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కూశన రాజన్న అన్నారు. ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ ఏ జిల్లా అయినా అభివృద్ధి చెందాలంటే విద్య, వైద్యం, రవాణా, ఉపాధి, వ్యవసాయరంగాలు ముఖ్యమనీ, ఈ పదేండ్ల కాలంలో జిల్లా ఏ రంగంలో కూడా అభివృది సాధించలేదని అన్నారు. జిల్లాకు మెడికల్ కాలేజీ వచ్చిందనే సంతోషమే తప్ప దానిలో మౌళిక సదుపాయాలేవన్నారు. దీనికి అనుబంధంగా ఉన్న ఆస్పత్రిలో వైద్య పోస్టులు, సిబ్బంది భర్తీ లేదన్నారు. దీనితో జిల్లా ప్రజలు మెరుగైన వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లి రూ. లక్షలు వెచ్చిచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యంగా ఈ జిల్లా గిరిజన జిల్లా కావడం, గిరిజనులు వ్యాధుల బారిన పడడంతో వీరు అటు అనారోగ్యం, ఇటు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఇక వ్యవసాయరంగానికి వస్తే స్వరాష్ట్రంలో ఒక్క ఎకరానికి కూడా అదనంగా సాగునీరందించని జిల్లా ఏదైన ఉందంటే అది ఈ జిల్లానే అని చెప్పుకోవచ్చు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును ఇక్కడి నుండి తరలించి ఈ ప్రాంత రైతాంగానికి తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. వార్దా ప్రాజెక్టును నిర్మిస్తామని చెప్పినా గత ప్రభుత్వం దీనిని కూడా పూర్తిగా విస్మరించిందనీ, ఈ కొత్త ప్రభుత్వమైనా దీని నిర్మాణానికి చొరవ చూపాలని కోరారు. అడ, జగన్నాథ్‌పూర్ ప్రాజెక్టుల పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిపోయాయి. రవాణా విషయంలో కూడా పూర్తిగా వైఫల్యం చెందిందనీ, రోడ్ల కనెకివీటీ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాలకు రోడ్లు, వంతెనల సౌకర్యం లేదని అన్నారు. విద్యాపరంగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేని జిల్లా ఇదొక్కటేనని అన్నారు. ఈ పదేండ్ల కాలంలో జిల్లాలో అవినీతి విపరీతంగా పెరిగిపోయిందని, పై స్థాయి నుండి మొదలుకొని కింది స్థాయి వరకు ప్రభుత్వ ఉద్యోగులలో అవినీతి హెచ్చుమీరిందని విమర్శించారు. దీనికి నిదర్శనమే వరుసగా జరుగుతున్న ఏసీబీ దాడులని అన్నారు. అయినా ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతి ఆగడం లేదన్నారు. ఇపుడు కొత్తగా వచ్చిన పాలకులు అయినా జిల్లా అభివృద్ధిపై దృష్టి సారిస్తే బాగుంటుందన్నారు.

జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా

- డీసీసీ అధ్యక్షుడు విశ్వ ప్రసాద్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

తన 20 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కోశాధికారిగా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షుడిగా పనిచేయడంతో పాటు, జిల్లాల పునర్విభజన తర్వాత ఆసిఫాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కోసం బాధ్యతాయుతంగా పనిచేస్తున్నారు. జిల్లా అభివృద్ధి కోసం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కృషి చేస్తానని చెబుతున్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో 5 ఇప్పటికే అమలు చేస్తున్నట్లు తెలిపారు. రుణమాఫీ త్వరలో వస్తుందన్నారు ప్రస్తుతం రుణమాఫీకి సంబంధించి విధివిధానాలు తయారు చేయడంలో ఆలస్యం కావడానికి గత ప్రభుత్వమే కారణమని తెలిపారు. 2019 ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు లక్ష రూపాయలు రుణమాఫీ ఒకేసారి జరిపితే ఇప్పుడు లెక్కలు తీయడం కష్టం కాకపోయేదని, 2018లో రుణమాఫీ పూర్తిగా చేయకపోవడంతో ఇబ్బందులు తలెత్తయన్నారు. కేంద్రం నుండి పావలా వడ్డీ రుణాలకు సంబంధించిన సబ్సిడీ రాలేదన్నారు దీనితో రూ.19 వేల కోట్ల అసలు వడ్డీ రాష్ట్రంపై భారం పడిందని తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి ప్రజా పాలనలో ఇప్పటికే దరఖాస్తులు తీసుకోవడం జరిగిందన్నారు. దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ తుది దశకు వచ్చిందని అది పూర్తికాగానే నూతన రేషన్ కార్డులు జారీ తో పాటు, ఇతర అన్ని పథకాలు అమలు జరుగుతాయన్నారు. జిల్లా అభివద్ధిపై గత వందరోజుల కాంగ్రెస్ పాలనలో మాట్లాడుతున్న ప్రతిపక్ష నేతలకు 10 సంవత్సరాలు కళ్ళు నోరు చెవులు మూసుకున్నారా అని ప్రశ్నించారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న గుండి బ్రిడ్జి మంత్రి పరిశీలించిన వారంలోపే ఎన్నికల కోడ్ వచ్చిందని కోడ్ పూర్తికాగానే నిధులు మంజూరు అవుతాయన్నారు. కాంగ్రెస్ పాలనలో పూర్తి చేసిన అడ, వట్టివాగు ప్రాజెక్టులకు కనీసం కాలువలు పూర్తి చేయలేకపోయారని ప్రస్తుతం నిద్రలేచారని ఆరోపించారు. జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో కబ్జా చేసిన ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని, ఇప్పటికే వీటిపై సీబీఐ విచారణ ప్రారంభమైందని తెలిపారు. అక్రమార్కులు ఎంత పెద్ద వారైనా వదిలిపెట్టేది లేదని, సెంటు భూమి కూడా ఆక్రమణకు గురి కానివ్వమని అన్నారు. 1996 నుండి కాంగ్రెస్‌లో క్రియాశీలకంగా ఉన్నానని ఎప్పుడు కూడా పదవుల కోసం పనిచేయలేదని అధిష్టానం గుర్తించి పదవి ఇస్తే వద్దనేది లేదన్నారు. ఎంపీ ఎన్నికల్లో మెజార్టీ వస్తుందని, రానున్న రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి ఖాయం అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులంతా కలిసికట్టుగా పనిచేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రతి ఒక్కరికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

డిపో ఆదాయం పెంచుతాం

- డీఎం మేనేజర్ విశ్వనాథ్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రతిరోజు ప్రయాణీకులకు తమ గమ్యస్థానాలకు చేర్చడంతో పాటు ప్రభుత్వ నిర్ణయాలు అమలు చేయడం అనుకున్న లక్ష్యాలను సాధించడం, ప్రయాణికులకు ఇబ్బంది కాకుండా చూస్తానని డీఎం విశ్వనాథ్ అన్నారు. జిల్లాకు చెందిన వ్యక్తిని కావడంతో డిపో అభివృద్ధితో పాటు ఆదాయం పెంచుతానని చెప్పారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా నవ తెలంగాణతో మాట్లాడారు. డిపో పరిధిలో రెండు లహరి, 14 సూపర్ లగ్జరీలతో పాటు, ఆర్టీసీకి చెందిన ఐదు, ప్రయివేట్ చెందిన ఒక ఎక్స్‌ప్రెస్, 29 ఆర్టీసీ ఆర్డినరీ, 27 అద్దె ఆర్డినరీ బస్సులు ఉన్నట్టు తెలిపారు. డిపో పరిధిలో 35 రూట్లలో ప్రతిరోజు 35290 కిలోమీటర్లు తిరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం మహాలక్ష్మి పథకం ప్రభుత్వం ప్రవేశ పెట్టడంతో ఇప్పటివరకు డిపో పరిధిలో 36,70,000 మంది పథకాన్ని ఉపయోగించుకున్నారన్నారు. గత మే నెలలో మహాలక్ష్మి పథకం కింద 675363 మంది ఉపయోగించుకోగా రూ.2,63,73,485గా పొందని సాధారణ టికెట్ తీసుకుని ప్రయాణించిన వారి సంఖ్య 4,68,301 ఉందని వీరి ద్వారా రూ.3,31,51,858 ఆదాయం వచ్చినట్లు వివరించారు. ఆక్యుపెన్సి 69 నుండి 89కి పెరిగిందన్నారు. ఆర్టీసీ కార్మికులకు మే నెల నుండి కొత్త జీతాలు రావడం సంతోషంగా ఉందన్నారు. దీనితో ప్రతి కార్మికునికి సగటున రూ.10వేలు జీతంలో పెరుగుదల ఉండడంతో కార్మికుల కష్టం కొంత తీరుతుందన్నారు. డిపో ఆదాయాన్ని పెంచడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహారాష్ట్రకు రెండు, మంచిర్యాలకు 5 స్టాప్‌లతో ప్రత్యేకంగా ప్రయోగాత్మకంగా ప్రస్తుతం బస్సులు నడుస్తున్నాయన్నారు. డిపోలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులతో పాటు పార్కింగ్ స్థలాన్ని కేటాయిస్తామన్నారు. ప్రయాణికులు కూడా హకరించాలని కోరారు. డిపో పరిధిలో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజల పక్షాన ఉంటూ పనిచేస్తా

- జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

నాయకునిగా ఎదగాలంటే ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ప్రత్యక్ష రాజకీయాల్లో ఐదు సంవత్సరాలు పని చేసిన తర్వాత మళ్లీ గెలవడం కత్తి మీద సాము లాంటిది అటువంటి లక్ష్యాన్ని సులభంగా చేరుకోవడంతో పాటు 40 సంవత్సరాల నుండి ప్రజా జీవితంలో కొనసాగుతూ ప్రజల పక్షాన ఉంటూ వారి కోసం పని చేస్తానని చెబుతున్న స్థానిక జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా 'నవతెలంగాణ'తో మాట్లాడారు. గతంలో తాను పనిచేసిన ప్రతి పార్టీలో కూడా ఆదరణ దొరికిందన్నారు. ఏ పార్టీలో పనిచేసిన దాని అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, ప్రజా సమస్యలే తన ప్రధాన ఎజెండాని చెప్పారు. జిల్లాలో ప్రజలపై పోడు భూములకు సంబంధించి అటవీ అధికారుల దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ అధికారులు తమ తీరు మార్చుకోకుంటే సాగుదారులతో కలిసి పోరాటం చేయాల్సి ఉంటుందన్నారు. బీజేపీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, దీనికోసం గతంలో పనిచేసిన నాయకులను కూడా కలుపుకొని పోతానన్నారు. నియోజకవర్గంలో స్థానిక సంస్థల్లో గెలుపు కోసం కొట్నాక విజయ్‌తో కలిసి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వివరించారు. ఎంపీ ఫలితాల తర్వాత కేంద్ర ప్రభుత్వ నిధులు నియోజకవర్గంలో సరైన విధంగా ఖర్చు చేసేలా చూస్తానని వాటితో పెండింగ్ ప్రాజెక్టు పూర్తి చేస్తానని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులతో తనకు ఎలాంటి విభేదాలు లేవని ఆ పార్టీలో కూడా వారు గౌరవించారన్నారు. అయితే తాను ఎమ్మెల్సీ కాకుండా ఉండడానికి కొంతమంది ప్రయత్నం చేశారని అది కూడా తన మంచికే జరిగిందన్నారు. నిరంతరం ప్రజల పక్షాన ఉండే తనకు పదవులు ముఖ్యం కాదని తెలిపారు. ఎంపీ ఎన్నికల్లో నియోజకవర్గంలో 75 వేల ఓట్లు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. పదవులకు సంబంధించి బీజేపీ నాయకత్వం నుండి తనకు ఎలాంటి హామీ రాలేదని అయితే ఏ పదవి లేకుండా పనిచేయడమే తన నైజమన్నారు. స్థానిక సంస్థల్లో ప్రజలతో కలిసి పనిచేసే బీజేపీకి అధిక మెజారిటీ వచ్చేలా చూడడమే తమ ముందున్న లక్ష్యమని తెలిపారు. తెలంగాణ ప్రజల జీవితకాల ఆంక్ష ఆవిర్భావ దినోత్సవమని దీనికి బీజేపీ కూడా గతంలో మద్దతు తెలిపిందని గుర్తు చేశారు. జిల్లాలోని ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణలో కార్మిక వరాక్గనికి అన్యాయం

- బోగే ఉపేందర్, ఏఐటీయూసీ రీజియన్ అధ్యక్షుడు



నవతెలంగాణ-రెబ్బెన

పోరాడి సాధించుకున్న తెలంగాణలో కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఏఐటీయూసీ రీజియన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ తెలంగాణ 10 ఏండ్ల కాలంలో కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం జరిగిందని తెలిపారు. ఎన్నికల సమయంలో కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మనెంట్ చేస్తామని చెప్పి అధికారంలో వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం మాట విస్మరించిందన్నారు. రాష్ట్ర సాధనలో అత్యంత కీలకపాత్ర పోషించిన కార్మికవర్గం నేడు అత్యంత దీనమైన స్థితిలో ఉందని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించని కారణంగా దౌర్భాగ్యమైన పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలలో రోజురోజుకి కాంట్రాక్టికరణ, ప్రయివేటీకరణ పెరుగుతుందన్నారు. 2014లో సింగరేణిలో 60వేల పైన ఉన్న కార్మికుల సంఖ్య ఈ దశాబ్ది కాలంలో 40 వేలకు పరిపోయిందని ఆవేధన వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాలు తీసుకుంటూ సింగరేణి సంస్థకు రూ.వేల కోట్ల లాభాలు రావడం, సంస్థ అభివృద్ధిలో అత్యంత కీలకపాత్ర పోషిన్నా కాంట్రాక్టు కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులందరికీ జీఓ నెంబర్ 22 ప్రకారం వేతనాలు చెల్లించాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ప్రతి ప్రతి కార్మికునికి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాంతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరారు.

మౌలిక వసతుల కల్పనలో గత ప్రభుత్వం విఫలం

- మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సాధారణ రిపోర్టర్‌గా తన జీవితాన్ని ప్రారంభించి మండలంలో పట్టు సంపాదించడంతో పాటు 2006 నుండి 2011 వరకు ఎంపీపీగా బాధ్యతలు నిర్వర్తిస్తూ రాజకీయంలో విజయవంతమైన నాయకునిగా మారారు మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్. రాజకీయ పరిణామాల నేపథ్యంలో మాతృ పార్టీని వదిలేసి బీఆర్ఎస్‌లో చేరి తిరిగి కాంగ్రెస్‌లోకి వచ్చి ప్రస్తుతం ప్రత్యక్ష రాజకీయాలు క్రియాశీలకంగా వ్యవహరించడంతో పాటు గత ప్రభుత్వం జిల్లాలో మౌలిక వసతులు కల్పించడంలో విఫలమైందని ఆయన తెలిపారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికు సోనియా ముఖ్య కారణమని గత పది సంవత్సరాల్లో ఆమెకు కనీస గౌరవం ఇవ్వకపోవడం గత ప్రభుత్వ ఒంటెద్దు పోకడకు నిదర్శనమన్నారు. ప్రజలకు మౌలిక వసతులకు మించిన అవసరం మరొకటి ఉండదని జిల్లాలో ఆ లక్ష్యం 10 సంవత్సరాల తెలంగాణలో నెరవేరలేదన్నారు. ఎటువంటి పదవి లేకున్నా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం బీజేపీ సామాజిక మాధ్యమాలపై ఆధారపడిందని తప్పుడు ప్రచారం అదే పనిగా చేసేసరికి నమ్మే పరిస్థితి దాపురించిందన్నారు.

సాగు నీటి సమస్య పూర్తి స్థాయిలో పరిష్కరించాలి

నవతెలంగాణ-జైపూర్



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు తెలంగాణ ప్రాంతానికి తీవ్రమైన తాగు, సాగు నీటి సమస్య ఉండేది. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తర్వాత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం తాగు, సాగు నీటి సమస్య పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించింది. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలను అమలు చేసి ఇంటింటికి తాగు నీరు, చెరువులను పునరుద్ధరించి సాగు నీటి ఇబ్బందులను దూరం చేసింది. ఈ క్రమంలో చెన్నూర్ నియోజకవర్గం పరిధిలో వ్యవసాయ రంగానికి సమృద్ధిగా సాగు నీటిని సరఫరా చేయడం కోసం గోదావరి నదిపై లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుకు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చెన్నూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుకు కృషి చేశారు. అదేవిధంగా లిఫ్ట్ ఏర్పాటుకు ప్రభుత్వం నుండి అమతులు పొందడంతో పాటు రూ.1,650 కోట్లు మంజూరు చేయించారు. చెన్నూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేస్తే నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జైపూర్ మండలంలో సాగు నీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుంది. తెలంగాణ ఏర్పాటు తర్వాత ప్రతి గ్రామానికి సువిశాలమైన బీటీ రోడ్లు, గ్రామ పంచాయతీల పరిధిలో సీసీ రోడ్లు నిర్మించి రవాణ రవాణా సౌకర్యాన్ని మెరుగుపర్చడం జరిగింది. తాగు, సాగు నీటి సమస్యకు పరిష్కారం లభిస్తే వ్యవసాయరంగం అభివృద్ధి చెంది గ్రామీణప్రాంతాల వారు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో చెన్నూర్ ఎమ్మెల్యేగా గెలిచిన గడ్డం వివేక్ వెంకటస్వామి సాగు నీటి సమస్యకు పరిష్కారం చూపించాలి.

ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు వరం

- హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు
- పేద, మధ్యతరగతి కుటుంబాలకు మేలు
- బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్



నవతెలంగాణ-దండేపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి పథకంలో ఒకటైన ఉచిత బస్సు ప్రయాణం అధికారం చేపట్టిన తొలినాళ్లలోనే సీఎం రేవంత్‌రెడ్డి డిసెంబర్ 9న ఈ పథకాన్ని ప్రారంభించారు. వయసుతో సంబంధం లేకుండా తెలంగాణలోని మహిళలతో పాటు లింగమార్పిడితో సంబంధం లేకుండా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులలో తెలంగాణ సరిహద్దుల వరకు ఉచితంగా ప్రయాణించే వీలు కల్పించింది. దీంతో తెలంగాణ మహిళలు ఉచిత బస్సు ప్రయాణంతో ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అన్ని వర్గాల మహిళలకు మేలు

పేద ధనిక తేడా లేకుండా అన్ని వర్గాల మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించిన సీఎం రేవంత్‌రెడ్డికి మహిళా లోకం ధన్యవాదాలు తెలుపుతోంది. ఈ పథకం గురించి మహిళ స్పందిస్తూ తమకు ఆర్థికంగా ఎంతో ఉపయోగకరంగా ఉందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగాలు చేసేవారు, విద్యార్థులకు, ఇతర వృత్తి పనులు చేసుకునే వారికి మహాలక్ష్మి పథకం ఎంతో ఉపయోగపడుతుందని అంటున్నారు. ఇదివరకు బస్సు పాస్ తీసుకుంటే సుమారు రూ.1500 ఖర్చు అయ్యేదని, పాస్ లేని వారికి రెండు నుంచి రూ.మూడు నుంచి వేలు ఖర్చు అయ్యేదని, ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకంతో బస్సు చార్జీలకయ్యే ఖర్చు మొత్తం మిగులుతుందని ఈ మిగిలిన డబ్బుతో తమ కుటుంబాల అవసరాలు, పిల్లల ఫీజులు, ఇతర ఖర్చులకు ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు.

పరిమితి మించి ప్రయాణం

మంచిర్యాల డిపో పరిధిలో ప్రభుత్వ ప్రయివేటు సర్వీసులు కలిపి మొత్తం 148 బస్సులు ఉన్నాయి. వీటిలో ప్రభుత్వ సర్వీసులు రాజదాని 7, లహరి ఏసీ 4, నాన్ ఏసీ 4, సుపర్ లగ్జరీ బస్సులు 25, ఎక్స్‌ప్రెస్ బస్సులు 7, పల్లెవెలుగు బస్సులు 35 ఉండగా అద్దె బస్సుల్లో ఎక్స్‌ప్రెస్ బస్సులు 14, పల్లె వెలుగు 54 బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. నిబంధన ప్రకారం పల్లె బస్సుల్లో 55 సీట్లు, సూపర్ లగ్జరీ 36, రాజధాని 40, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో 50 సీట్లు ఉంటాయి. మహాలక్ష్మి పథకం ఉచిత ప్రయాణం అమలుతో బస్సులలో పరిమితికి మించి ప్రయాణం సాగుతోంది. ప్రయాణికులు అధికంగా ఉన్న సందర్భాల్లో ఒక్కో బస్సులో సుమారు 110 మందికి పైగా ప్రయాణం చేసిన సందర్భాలు ఉన్నాయి. ప్రతి నెల మంచిర్యాల డిపో పరిధిలోని ఈ బస్సులలో సుమారు నాలుగు నుంచి ఐదు లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేస్తున్నారు.

మహిళలకు ఆర్థిక చేయూత

ఆరె రాజేశ్వరి, గుడిపేట్.



సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మహాలక్ష్మి పథకం తీసుకురావడం ఎంతో సంతోషంగా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి మహిళల అవసరాలను గుర్తించి ఆర్థిక చేయూతనిచ్చారు. ఈ పథకం ద్వారా ఎంతో మంది మహిళలకు లబ్ధి చేకూరుతుంది. చదువుకునే యువతులకు, ప్రయివేట్ ఉద్యోగాలు చేసే మహిళలకు ఈ పథకం ఎంతగానో మేలు చేకూరుస్తుంది.

కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

బగ్గి శంకరవ్వ, దండేపలి.



గతంలో మా జిల్లా కేంద్రమైన మంచిర్యాలకు ఏదైనా పని నిమిత్తం వెళ్లి రావాలంటే బస్సు చార్జీలు సుమారు రూ.200 వరకు ఖర్చు అయ్యేది. అలా నెలలో రూ.2000 వరకు ఖర్చు అయ్యేది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఉచిత బస్సు వల్ల మాకు ఎంతో మేలు చేకూరుతుంది. బస్సు చార్జీలకు అయ్యే మొత్తం మా కుటుంబ అవసరాలకు సరిపోతుంది. మహిళల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు.

స్టూడెంట్ పాస్ డబ్బులు మిగులుతున్నాయి

ప్రియాంక, దండేపల్లి

నేను చదువు కోసం దండేపల్లి నుంచి మంచిర్యాల జిల్లా కేంద్రానికి ప్రతి రోజు వెళ్తాను. నాకు స్టూడెంట్ పాస్ ఉంది. దీనికోసం సుమారు రూ.600 వందల వరకు చెల్లించేదాన్ని. ఇప్పుడు ఆ డబ్బులు కూడా లేకుండా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వల్ల డబ్బుకు ఆదా అవుతున్నాయి. ఉచిత బస్ సౌకర్యం కల్పించినందుకు ప్రభుత్వానికి నా ధన్యవాదాలు.

ఉద్యాన పరిశ్రమకు ప్రోత్సాహకాలు

- ఉద్యాన శాఖ జిల్లా అధికారి ఉదయ్‌కుమార్

నవతెలంగాణ-హాజీపూర్

తమ శాఖ ద్వారా ప్రభుత్వం ఉద్యాన పరిశ్రమలకు పలు ప్రోత్సహకాలను అందింస్తుందని జిల్లా ఉద్యాన అధికారి ఉదయ్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. అందిస్తున్న రాయితీలను రైతులు ఉపయోగించు కోవడంతో పాటు అధిక ఆదాయం ఆర్జించే పంటలను సాగు చేసుకోవాలని తెలిపారు. ఉప ఉత్పత్తులు తయారు చేసుకుని గిట్టుబాటు ధర పొందాలన్నారు. జిల్లాలో ఎక్కువగా ఉద్యాన పంటలు మామిడి 16500 ఎకరాల విస్తీర్ణం, 3వేల ఎకరాల వరకు ఆయిల్ పామ్, 2వేల ఎకరాల్లో కాయగూరలు, జామ, బొప్పాయి, డ్రాగన్ ఫ్రూట్, తదితర పంటలు సాగవుతున్నాయి. మంచిర్యాల జిల్లాలో 23 వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగవుతున్నాయి. ఆధునిక సాగు పద్ధతులను ప్రోత్సహిస్తున్నాము. ఆధునిక సాగు పద్దతుల్లో భాగంగా ఉద్యాన శాఖ షెడ్ నెట్, డ్రిప్, పందిర్ల ద్వారా రాయితీలు



ఇస్తూ ఆధునిక సాగుకు ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు.

ఇ-పంట నమోదు తప్పనిసరి..

రైతుల పంటలకు ఇన్ పుట్ సబ్సిడీ రావాలన్నా ఇన్సూరెన్స్ పొందాలన్నా బ్యాంకుల నుంచి రుణాలు కావాలన్నా ఇలా ప్రభుత్వం నుంచి ఎటువంటి లబ్ధి పొందాలన్నా ఇ-పంట నమోదు తప్పనిస చేయాలి. జిల్లాలో 85 శాతం మామిడి, ఆయిల్‌ఫామ్ తదితర దీర్ఘకాలిక వంటలు, 15 శాతం కూరగాయలు, పసుపు, బొప్పాయి, పూలు, పండ్లు పంటలను రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు.

అంతర్ పంటలతో ఉపయోగం..

రైతులు అదనపు ఆదాయం పొందుటకు, ఆయిల్ ఫామ్ తదితర పంటలలో కురాగాయలు, పసుపు, పత్తి వంటి పంటలను వేసుకోవచ్చు. ఆయిల్ పామ్ సాగుకు ప్రత్యేక రాయితీలు వున్నాయని తెలిపారు. సబ్సిడీపై మొక్కలు, డ్రిప్ అందిస్తున్నామని, 3 ఏండ్ల వరకు ఎలాంటి దిగుబడులు రావు కాబట్టి రైతులు అంతర పంటలు వేసుకోవాలి. మ్యాట్రిక్స్ కంపనీ వీటిని అందిస్తుందని అన్నారు. కాసిపేట మండలంలో సుమారు 20 ఎకరాల్లో ఆయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు చర్యలు కొనసాగుతున్నాయి.

అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాం

- పోడేటి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్

నవతెలంగాణ-లక్షెట్టిపేట



పదేళ్ల స్వరాష్ట్ర పాలనలో వివిధ రంగాలు అభివృద్ధి చెందాయని లక్షెట్టిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. రాష్ట్ర అవిర్భావ దినోత్సవం సందర్భంగా నవతెలంగాణతో ఆయన మాట్లాడారు. విద్యుత్ కొరత, తాగు నీటి సమస్య, నిరుద్యోగం, నుండి పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఉద్యమ సారధి నుంచి ప్రభుత్వ అధినేతగా కేసీఆర్ కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకువచ్చారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తనదైన శైలిలో వ్యవహరించి అభివృద్ధి పనులు చేపట్టారు. నేడు దేశంలో మిగతా రాష్ట్రాల కంటే తెలంగాణ అభివృద్ధిలో ముందజలో ఉంది. కాళేశ్వరం లాంటి ఎత్తిపోతల పథకం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, వంటి నిర్ణయాలతో రాష్ట్రం చెరువులు, కాలువలతో కళకళలాడేలా చేశారు. విద్యుత్ సమస్యను నిర్మూలించి పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణను మార్చారు. 10 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రం మరెన్నో రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆశిస్తున్నాను.

కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైంది

- పింగిలి రమేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

నవతెలంగాణ-లక్షెట్టిపేట



ఎన్నో సంవత్సరాల ఉద్యమ కాలంలో ఎంతోమంది ప్రాణ త్యాగాల ఫలితంగా కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ సహకారంతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని కాంగ్రెస్ మండల అధ్యఓఉడు పింగిలి రమేస్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నవతెలంగాణతో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ నాయకుల స్ఫూర్తిని, అమరుల త్యాగాన్ని గుర్తించి కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ ప్రత్యేక చొరవ చూపించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు కృషి చేసింది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు సాగుతుంది. తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని వాటి ప్రాముఖ్యతను వివరించేలా, అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోంది. రాబోయే రోజుల్లో తెలంగాణ విద్యా, వైద్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగలో అభివృద్ధి చెందాలని, దేశంలోనే మొదటి స్థానంలో ఉండాలని కోరుకుంటున్నాను.

అలుపెరుగని పోరాట ఫలితం

- సయ్యద్ షాహిద్ అలీ, మైనార్టీ నాయకులు

నవతెలంగాణ-లక్షెట్టిపేట



అనేక మంది త్యాగాలు చేసి అలుపెరుగని పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని మండల కోఆప్షన్ సభ్యుడు, మైనారిటీ నాయకుడు సయ్యద్ షాహిద్ అలీ అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. దీర్ఘకాలిక పోరాటాలు చేసి ప్రాణత్యాగాలు చేయటంతో సాధించుకున్న రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకునే భాద్యత అందరిపై ఉంది. నీళ్లు, నిధులు, నియామకాల కోసం చేపట్టిన పోరాటానికి సార్ధకత లభించాలి. తెలంగాణ ప్రాంత ప్రజల ఆత్మ గౌరవాన్ని గుర్తించిన సోనియా గాంధీ ప్రత్యేక చొరవతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం యువత, రైతులు, నిరుద్యోగులకు మేలు చేకూరేలా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని పూర్తి నమ్మకం ఉంది.

జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పనులు కల్పిస్తాం

- రాధా రాథోడ్, ఎంపీడీఓ, భీమారం



నవతెలంగాణ-జైపూర్

భీమారం మండల పరిధిలో గల 11 గ్రామ పంచాయతీల్లో జాబ్‌కార్డు పొందిన ప్రతి కూలీ కుటుంబానికి పనులు కల్పించేందుకు కృషి చేస్తున్నాం. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరంలో సరాసరి హాజరు శాత పెంచుకున్నాం. మండల పరిధిలో గుర్తించిన 310 పనుల పూర్తికి 90,294 పని దినాలను ప్రొవైడ్ చేశాం. 4,331 కుటుంబాలు జాబ్ కార్డు కలిగి ఉండగా 2,236 కుటుంబాలు పనుల్లో పాల్గొంటున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనుల్లో సరాసరి రోజు వారి కూలీ రూ.225 గిట్టుబాటు అవుతోంది. వ్యక్తిగతంగా 3,650 మంది కూలీలు పనుల్లో పాల్గొనగా కూలీల హాజరు శాతం 40.5 నమోదైంది. మండల పరిధిలో గుర్తించిన పనులకు రూ.2.66 కోట్లు ఖర్చు చేయనుండగా నిరంతరం పనుల నిర్వహణ, హాజరు శాతం పెంచడంపై దృష్టి సారించాం. ట్రెంచ్, ఫామ్‌పాండ్, ఫీల్డ్ కెనాల్స్, ఫీడర్ కెనాల్స్ సంబంధిత పనులు నిర్వహిస్తున్నాం. ప్రాధాన్యత క్రమంలో కొనసాగుతున్న పనులను సమర్థవంతంగా పూర్తి చేయడంతో పాటు ప్రతి ఒక్కరికీ కూలి గిట్టుబాటుకు నిర్దేశిత కొలతలతో పనుల నిర్వహణ కోసం ఎప్పటికప్పుడు కూలీలకు అవగాహన కల్పిస్తున్నాం.

ఫారెస్టు అధికారులను అడ్డుకున్న పోడు రైతులు

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

కాగజ్‌నగర్ అటవీ రేంజ్ పరిధిలోని సర్వే నెంబర్ 145 అంకుసాపూర్ శివారు పోడు భూముల సర్వేకు వెళ్లిన ఫారెస్ట్ అధికారులను రైతులు శనివారం అడ్డుకున్నారు. అటవీ, రెవెన్యూ శాఖల అధికారుల ఆధ్వర్యంలో సంయుక్తంగా సర్వేకు వెళ్లగా రైతులు అడ్డుకున్నారు. గత సంవత్సరమే తమ భూములను సర్వే చేశారని, మళ్లీ సర్వే ఎందుకు చేస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. రెవెన్యూ అధికారులు సర్వే చేసి ఈ భూమి ఎవరి పరిధిలో ఉందని తేల్చకపోవడంతో రైతులు ఆక్షేపన తెలుపుతున్నారు. వాస్తవానికి వివాదాస్పద పోడు భూమి ఎవరి పరిధిలో ఉందనే విషయాన్ని వెల్లడించకపోవడంతో వివాదం కొనసాగుతోంది.



ఇంటర్ విద్యార్థులకు మరో వారం రోజులు సెలవులు పొడిగించాలి

నవతెలంగాణ-నిర్మల్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేసవి ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందువల్ల ఇంటర్ మీడియట్ విద్యార్థులకు మరో వారం రోజులు సెలవులు పొడిగించాలని జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్ శనివారం ఓ ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎండల తీవ్రత మరో వారం రోజులు ఉండనుందని వాతావరణ శాఖ వెల్లడించిందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఇంటర్ విద్యార్థులకు మరో వారం రోజులు సెలవులు పొడిగించాలని కోరారు.

పదేండ్ల ప్రస్థానం..అభివృద్ధికి తార్కాణం..!

- సంక్షేమ పథకాలతో రైతులు, వివిధ వర్గాలకు మేలు
- నూతన జిల్లాల ఏర్పాటుతో పరిపాలన సౌలభ్యం
- పంచాయతీలుగా రూపుదిద్దుకున్న గూడేలు, తండాలు
- నిధులు, నియామకాల్లోనూ దక్కుతున్న ప్రాధాన్యం
- ఉమ్మడి జిల్లాలో మెరుగుపడిన మౌళిక వసతులు
- ప్రాజెక్టులు.. పరిశ్రమలు వస్తే మరింత ప్రయోజనం

ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధిలో వెనుకబడిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు పెడుతోంది. స్వరాష్ట్రం సిద్ధించిన ఈ పదేండ్ల కాలంలో వివిధ రకాల మార్పులు చోటుచేసుకున్నాయి. గత పాలకులు చెప్పిన హామీలన్ని పూర్తిస్థాయిలో అమలు కాకపోయినా.. ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం కలుగుతోంది. అనేక చోట్ల మారుమూల పల్లెలకు అనుసంధాన రోడ్లు, వంతెనల నిర్మాణం, ఏండ్లుగా ఆయా గ్రామాలకు అనుబంధంగా కొనసాగిన గూడేలు, తండాలు పంచాయతీలుగా రూపుదిద్దుకున్నాయి. వీటితో పాటు ఉమ్మడి జిల్లా నాలుగు జిల్లాలుగా ఏర్పాటుకావడంతో పరిపాలన సౌలభ్యం ఏర్పడింది. మరోపక్క గతంలో కాకుండా ఆయా జిల్లాలకు నిధుల కేటాయింపులతో పాటు నియామకాల్లోనూ ప్రాధాన్యం దక్కడం శుభపరిణామంగా మారింది. ఈ పదేండ్ల ప్రస్థానంలో ఉమ్మడి జిల్లాలో మౌళిక వసతులు మెరుగుపడగా.. ప్రాజెక్టులు నిర్మిస్తే సాగునీటితో వ్యవసాయరంగం అభివృద్ధికి ఆస్కారం ఏర్పడుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

పోరాడి సాధించిన తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోంది. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కొత్త ప్రభుత్వం సైతం మార్పులు, చేర్పులు చేయడంతో పాటు మరిన్ని కొత్త పథకాలు అమలు చేస్తుండటం ఈ ప్రాంతవాసులకు ప్రయోజనం చేకూరుస్తోంది. ఈ పదేండ్ల కాలంలో గత ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు ఉమ్మడి జిల్లాలో 5.70లక్షల మంది అన్నదాతలకు ప్రయోజనం చేకూరుస్తుండగా.. కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, పింఛన్లు వంటి పథకాల ద్వారా వేలాది మందికి లబ్ధి చేకూర్చుతోంది. తాజాగా రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం సైతం ఆరు గ్యారెంటీల అమలుతో సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.500లకే గ్యాస్ పంపిణీ, 200యూనిట్ల ఉచిత విద్యుత్తు, రూ.10లక్షల ఆరోగ్యబీమా అమలు చేస్తుండగా.. త్వరలో రైతుభరోసాతో పాటు రైతు రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేసింది. ప్రస్తుతం అనేక మారుమూల పల్లెలకు అనుసంధాన రోడ్లు నిర్మించగా.. మరికొన్ని చోట్ల అటవీ అనుమతుల కారణంగా నిలిచిపోయాయి. మరికొన్ని గ్రామాలకు రోడ్ల సౌకర్యం లేకపోవడం సమస్యగా మారుతోంది. కొత్త ప్రభుత్వం వీటిపై దృష్టిసారించి రోడ్లు, వంతెనల నిర్మాణం చేపట్టాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోపక్క ఇది వరకు జిల్లా కేంద్రాల్లో చేపట్టిన సుందరీకరణ పనులతో పట్టణాలు అందంగా ఆహ్లాదంగా కనిపిస్తున్నాయి. రోడ్ల విస్తరణ, డివైడర్ల నిర్మాణంతో ట్రాఫిక్ సమస్యలు కొంత వరకు దూరమయ్యాయి.

జిల్లాల విభజనతో తగ్గిన దూరభారం

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అంటేనే మినీ భారతంగా పిలుస్తారు. విస్తీర్ణంలో విశాలమైన జిల్లాగా ఉండటంతో ప్రతి చిన్న పనికి ఆయా ప్రాంతాల నుంచి ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి రావాలంటే జనాలు ఇబ్బందులు పడేవారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత అప్పటి ప్రభుత్వం 2016లో జిల్లాల విభజన చేపట్టింది. ఆదిలాబాద్‌తో పాటు నిర్మల్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలుగా విభజించడంతో దూరభారం తగ్గడంతో పాటు పరిపాలన సౌలభ్యం ఏర్పడుతోంది. వీటితో పాటు గతంలో ఉమ్మడి జిల్లాలో 864 గ్రామ పంచాయతీలు ఉండగా అప్పటి ప్రభుత్వం 500జనాభా కలిగిన గూడేలు, తండాలను పంచాయతీలుగా ఏర్పాటుచేయడంతో ప్రస్తుతం వీటి సంఖ్య 1509కి చేరుకున్నాయి. ప్రస్తుతం అక్కడ నూతన పాలకవర్గాలు ఏర్పడటంతో రాజకీయంగానూ అనేక మందికి కలిసివస్తోంది.

నిధులు...నియామకాల్లోనూ ప్రాధాన్యం

ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకావడం..జిల్లాల విభజనతో ప్రభుత్వం నుంచి నిధులు, నియామకాల్లో ప్రాధాన్యం దక్కుతోంది. ప్రస్తుతం ఉద్యోగ, ఉపాధ్యాయ నియామకాలు కొత్త జిల్లాల వారీగా చేపడుతుంటం.. ఆయా ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం చొరవ చూపుతుండటంతో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు లభించేందుకు ఆస్కారం ఏర్పడుతోంది. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలకు నిధులు కేటాయింపులు చేసే సమయంలోనూ అన్ని జిల్లాలను ప్రాధాన్యంశంగా తీసుకోవడం కూడా సానుకూలంగా మారుతోంది. దీంతో ఆయా జిల్లాల్లో కొత్తగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఆస్కారం ఏర్పడుతోంది.

ప్రాజెక్టులు నిర్మించి..పరిశ్రమలు నెలకొల్పాలి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పదుల సంఖ్యలో సాగునీటి ప్రాజెక్టులు ఉన్నా చివరి వరకు నీరందించలేని పరిస్థితి ఉంది. కడెం, స్వర్ణ, ఎల్లంపల్లి, సాత్నాల, ఎస్ఆర్ఎస్‌పీ ప్రాజెక్టులు సాగునీటిని ఉపయోగపడుతున్నా అడ, జగన్నాథ్‌పూర్, చనక-కోర్ట వంటి ప్రాజెక్టులు నిర్మించినా డిస్ట్రిబ్యూటరీ కాల్వలు లేకపోవడంతో సాగుకు ఎలాంటి ప్రయోజనం ఉండటం లేదు. కొత్తగా ప్రభుత్వం ప్రాణహిత, కుప్టి ప్రాజెక్టులు నిర్మిస్తామని హామీనివ్వడం ఊరట కలిగించేది మారింది. మరోపక్క ఉమ్మడి జిల్లాలో చెప్పుకోదగిన పరిశ్రమలు కూడా లేవు. దేవాపూర్ సిమెంట్ పరిశ్రమ కొనసాగుతుండటగా.. ఆదిలాబాద్‌లో సీసీఐ వంటి పరిశ్రమ మూతపడింది.

కుటీర పరిశ్రమలు తప్పితే.. ఎక్కువ మంది ప్రజలకు మేలు చేసేలా ఎలాంటి పరిశ్రమలు లేవు. ఇక్కడ పత్తి, టమాట ఆధారిత పరిశ్రమలు నెలకొల్పేందుకు అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వాలు ఆ దిశగా చొరువ చూపడం లేదనే విమర్శలున్నాయి.

ప్రస్తుతం ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలతో పాటు కొత్తగా మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలకు కూడా జాతీయ రహదారి అందుబాటులోకి వచ్చింది. ఈ రహదారి వెంబడి పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి చేస్తే ప్రయోజనం కలుగనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



పీజీటీ నియామక పత్రాలు అందజేస్తున్న అధికారులు(ఫైల్)



మంచిర్యాల సమీకృత కలెక్టరేట్ భవనం

ఆవిర్భావంతోనే అభివృద్ధి సాధ్యమైంది

- కలెగూర రాజకుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు, భీమారం



జైపూర్ : ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం నిరాదరణకు గురైంది. తెలంగాణ ఆవిర్భాంతోనే తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందింది. ప్రధానంగా సాగు నీటి సమస్య తీవ్రంగా ఉండేది. తెలంగాణ ఏర్పాటు తర్వాత సాగు, తాగు నీటి సమస్యకు పరిష్కారం లభించింది. విద్యా, వైద్యం పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. వేలాది మంది డాక్టర్లు, ఇంజనీర్లు కాబోతున్నారు. ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువ చేయడం కోసం జిల్లా, మండలాలు, తండాలు, గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసి అధికారులను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. చెన్నూర్ ఎమ్మెల్యేగా గెలిచిన బాల్క సుమన్ నియోజకవర్గంతో పాటు ప్రతి మండలం అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో వేల కోట్లు మంజూరు చేయించి మండలాలు, గ్రామ పంచాయతీల రూపు రేఖలు మార్చిన తీరు ప్రస్ఫుటంగా కన్పిస్తుంది. నూతనంగా 11 గ్రామ పంచాయతీలతో ఏర్పడిన మండలాన్ని ఇంకా అభివృద్ధి పర్చాలి ఉంది. సమైఖ్య రాష్ట్రంగా ఉన్నప్పటి నుండి ఆరెపల్లి రోడ్డు నుండి ఎల్కేశ్వరం, ఎల్బీపేట్ మధ్య రోడ్డు నిర్మించాలన్న డిమాండ్ ఉంది. కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్కేశ్వరం, ఎల్‌బీ పేట్ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలి. అదేవిధంగా తహసీల్దార్, మండల పరిషత్, వ్యవసాయ కార్యాలయాలు నిర్మించాలి. ప్రభుత్వ, ఐటీఐ కళాశాల ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని చెన్నూర్ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన గడ్డం వివేక్ వెంకటస్వామి మొదటి ప్రాధాన్యతగా ఈ పనులు చేయాల్సి ఉంది.

నిరుద్యోగ సమస్య పరిష్కరించాలి

- ఎంపీపీ గోదారి రమాదేవీలక్ష్మణ్



నవతెలంగాణ-జైపూర్

నిరుద్యోగ సమస్య రోజురోజుకూ పెరిగిపోతోంది. తెలంగాణ ఏర్పాటుకు ముందు నిరుద్యోగ సమస్య ఏవిధంగా ఉందో ఇప్పుడు కూడా అలాగే ఉంది. సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుతో కొంత వరకు నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆశించినా ఫలితం లేకుండా పోయింది. సుమారు రెండు వేల మందికి పైగా ఉద్యోగులున్న సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్‌లో 75 శాతం ఉద్యోగులు స్థానికేతరులే. సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్‌తో పాటు ఇందారం ఉపరితల గని ఏర్పాటుతో వేలాది ఎకరాల వ్యవసాయ భూములు నష్టపోవల్సి వచ్చింది. ఫలితంగా నిరుద్యోగ సమస్య మరింత పెరిగింది. ప్లాంట్ ఏర్పాటుకు ముందు భూసేకరణ సమయంలో స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన సింగరేణి యాజమాన్యం ప్లాంట్ ఏర్పాటు తర్వాత నిర్వాహణ బాధ్యతలు ప్రయివేట్ కంపెనీకి అప్పగించి స్థానికులను మొండి చేయి చూపించింది. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడం కోసం సింగరేణి విద్యుత్ ప్లాంట్‌కు అనుసంధానంగా పరిశ్రమలు ఏర్పాటు చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించాలి. అదేవిధంగా అర్హులైన స్థానికులకు సింగరేణిలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. స్థానికులకు 75శాతం ఉద్యోగావకాశాలు కల్పిస్తామని సింగరేణి సీఎండీ ఇచ్చిన హామీని నిలుపుకోవాలి. పారిశ్రామిక ప్రాంతంగా రూపుదిద్దుకుంటున్న మండలంలో పరిశ్రమల ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి.

రసూల్‌పల్లి-ఆదిల్‌పేట్ మధ్య రోడ్డు నిర్మాణం చేపట్టాలి

సమైఖ్య రాష్ట్రంలో రసూల్‌పల్లి-ఆదిల్‌పేట్ మధ్య నిర్మించిన రోడ్డు ఇప్పటి వరకు అదేవిధంగా ఉంది. రోడ్డు పొడవునా గుంతలు ఏర్పడి రాకపోకలకు వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తర్వాత మండల పరిధిలో అభివృద్ధికి నోచుకోని రోడ్డు ఇదొక్కటి మాత్రమే. ఈ విషయమై ఉన్నతాధికారులతో పాటు గత ప్రభుత్వ పెద్దలను కలిసి విన్నవించినా ఫలితం లేదు. కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డు నిర్మాణంపై దృష్టి సారించాలి. మందమర్రి మండలానికి అనుసంధానంగా నిర్మించిన రసూల్‌పల్లి-ఆదిల్‌పేట్ రోడ్డు పునరుద్ధరిస్తే రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది.

పనుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

- ఎంపీడీఓ సత్యనారాయణ

నవతెలంగాణ-జైపూర్




గ్రామీణ ఉపాధి హామీ పనుల నిర్వహణపై ప్రత్యేక దష్టి సారిస్తున్నాం. జాబ్ కార్డు కలిగి ఉన్న కుటుంబం రోజువారి పనుల్లో పాల్గొనే విధంగా ప్రయత్నిస్తున్నాం. మండల పరిధిలో గల 20 గ్రామ పంచాయతీలకు సంబంధించి 2023-24 ఆర్థిక సంవత్సరంలో గుర్తించిన 641 పనులకు రూ.5.57 కోట్లతో పనులు పూర్తి చేశాం. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 669 పనులు గుర్తించడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో మే చివరి నాటికి వివిధ గ్రామ పంచాయతీల పరిధిలో జాబ్‌కార్డులు కలిగి ఉన్న 3,697 కుటుంబాల వారు పనులకు హాజరయ్యారు. వ్యక్తిగతంగా చూస్తే గడిచిన 2 నెలల్లో 5,782 కూలీలు పనుల్లో పాల్గొన్నారు. రెండు నెలల వ్యవధిలో రూ.3.12 కోట్ల పనులు కొనసాగాయి. గత సంవత్సరం లక్షా74వేల661 కూలీ దినాలను సమకూర్చడం కోసం నిర్ణయించగా 45.37 శాతం పని దినాలు పూర్తి చేసి సరాసరి రోజు వారి కూలీ రూ.159 మాత్రమే గిట్టుబాటు అయింది. ఈ ఆర్థిక సంవత్సరానికి గుర్తించిన లక్షా31వేల735 కూలీ దినాలకు గాను గడిచిన రెండు నెలల్లో 35.43 శాతం కూలీ దినాలు పూర్తి చేసుకోగా 3,697 కుటుంబాలు పనుల్లో పాల్గొన్నాయి. వ్యక్తిగతంగా 5,782 మంది కూలీలు పనుల్లో పాల్గొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రోజు వారి కూలీ రేటు రూ.209 గిట్టుబాటు అవుతోంది. ప్రభుత్వం నిర్ణయించిన రూ.300 కూలీ గిట్టుబాటు అయ్యేవిధంగా ఎప్పటికప్పుడు పనులపై అవగాహన కల్పిస్తున్నాం.

'జల'మే సాగుకు బలం..!

- కుప్టి ప్రాజెక్టు నిర్మాణ హామీతో హర్షం
- నిరూపయోగంగా మారిన చనక-కోర్ట బ్యారేజీ
- అడ, జగన్నాథ్‌పూర్ ప్రాజెక్టుల పనులు చేపట్టాలి
- కొత్త ప్రభుత్వం దృష్టిసారిస్తే రైతాంగానికి మేలు

వర్షాధారం మీద ఆధారపడి పంటలు పండిస్తున్న అన్నదాతలకు ప్రాజెక్టుల నిర్మాణం అత్యవసరంగా మారింది. వర్షం వస్తే పంట లేదంటే తంటలా మారింది రైతుల పరిస్థితి. ఈ క్రమంలో జిల్లాలో వాగులు, వంకలతో పుష్కలమైన నీటి వనరులు ఉన్నా వాటిని ప్రాజెక్టుల రూపంలో మల్చుకోవడం లేదు. ప్రభుత్వాలు కొన్ని సాగునీటి ప్రాజెక్టులు నిర్మించినా నిధుల లేమి కారణంగా అసంపూర్తిగానే వదిలేశారు. ప్రభుత్వాలు మారుతున్నా వాటి పరిస్థితి మాత్రం మారడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హామీనిచ్చిన కుప్టి ప్రాజెక్టు ప్రతిపాధనలకే పరిమితం కాగా.. నిర్మించిన చనక-కోర్ట బ్యారేజీ కాల్వల నిర్మాణం పూర్తికాక నిరూపయోగంగా మిగిలిపోయింది. వీటితో పాటు ఉమ్మడి రాష్ట్ర హయాంలో నిర్మించిన అడ, జగన్నాథ్‌పూర్ ప్రాజెక్టులు అసంపూర్తిగా మిగిలిపోగా..మత్తడివాగు, సాత్నాల వంటి ప్రాజెక్టులకు మరమ్మతులు చేపట్టాల్సి ఉంది. కొత్త ప్రభుత్వం వీటిపై దృష్టిసారించి నిధులు కేటాయిస్తే ఉమ్మడి జిల్లా పంటలు సస్యశ్యామలంగా మారే అవకాశం ఉంటుంది.



అడ ప్రాజెక్టు

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో ప్రతి ఏటా 17లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతుంటాయి. సాగునీటి వసతి లేకపోవడంతో 80శాతం పంటలు వర్షాధారం మీద ఆధారపడి పండిస్తుంటారు. ప్రభుత్వాలు సాగునీటి ప్రాజెక్టులు నిర్మించినా పూర్తిస్థాయిలో పనులు పూర్తిచేయకపోవడంతో తాగునీటితో పాటు కొంత మేర సాగుకు ఉపయోగపడుతున్నాయి. తప్పితే వీటి వల్ల అన్నదాతలకు పెద్దగా ఎలాంటి ప్రయోజనం దక్కడం లేదనే విమర్శలున్నాయి. ఉమ్మడి రాష్ట్ర హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల పూర్తికి తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత కూడా మోక్షం లభించడం లేదు. గత ప్రభుత్వ హయాంలోనూ అలసత్వానికి గురైన ఈ ప్రాజెక్టులను కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం పూర్తిచేయాలనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

కుప్టి నిర్మాణంతో భరోసా..!


నేరడిగొండ మండలంలో కుప్టి ప్రాజెక్టు నిర్మిస్తామని గత ప్రభుత్వం సైతం హామీనిచ్చింది. ఇందుకు రూ.736కోట్లను కూడా కేటాయిస్తున్నట్లు చెప్పింది. కానీ సర్వే చేపట్టడం.. భూసేకరణ చేయడం వంటి క్రతువులేమీ ముందుకు కదలలేదు. ప్రభుత్వం మారిపోవడం..రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ సర్కారు సైతం ఈ ప్రాజెక్టును నిర్మిస్తామని హామీనివ్వడంతో రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది. ఇది వరకు కడెంకు వరద ముప్పును తప్పించడం కోసం నిర్మిస్తామని చెప్పింది. కానీ స్థానిక రైతులు మాత్రం సమతల కట్టడం నిర్మిస్తే సుమారు 15టీఎంసీల నీరు నిల్వ ఉంటుందని ఎడమకాల్వ ద్వారా వివిధ మండలాలతో పాటు జిల్లా కేంద్రం వరకు నీటిని అందించేందుకు అవకాశం ఉంటుందని కోరుతున్నారు.

అసంపూర్తిగా అడ, జగన్నాథ్‌పూర్

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో నిర్మించిన కుమురంభీం(అడ) ప్రాజెక్టుతో పాటు జగన్నాథ్‌పూర్ ప్రాజెక్టులు అసంపూర్తిగానే ఉన్నాయి. 2009లో 10.393టీఎంసీల నిల్వ సామర్థ్యంతో 45,500 ఎకరాలకు సాగునీరందించేందుకు నిర్మించిన ఈ ప్రాజెక్టు ఎడమ కాల్వ పూర్తిచేశారు. కుడి కాల్వ ఇప్పటికీ పూర్తికావడం లేదు. వీటితో పాటు డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణం సైతం లేకపోవడంతో తాగునీటి అవసరాలకు తప్పితే సాగునీటికి నీరందించలేని పరిస్థితిలో ఉంది.దీంతో పాటు జగన్నాథ్‌పూర్ ప్రాజెక్టుది ఇదే దుస్థితి. 2008లో నిర్మాణం ప్రారంభించిన ఇప్పటికీ పూర్తికావడం లేదు. కాగజ్‌నగర్, దహెగాం మండలాలకు నీరందించేందుకు చేపట్టిన ఈ ప్రాజెక్టు బ్యారేజీ సైతం మరో 20శాతం పూర్తికావాల్సి ఉంది. బిల్లులు రావడం లేదని గుత్తేదారు పనులు నిలిపివేశారు. కాల్వలు కూడా మరో 50శాతం పూర్తిచేయాల్సి ఉంది. నిర్వాసితులకు పరిహారం కూడా ఇవ్వలేదు. కొత్త ప్రభుత్వం దృష్టిసారించి నిధులు కేటాయిస్తే ఈ రెండు మండలాలకు తాగు, సాగునీరందే అవకాశం ఉంటుంది.



జగన్నాథ్‌పూర్ ప్రాజెక్టు



చనాక-కోర్ట ప్రాజెక్టు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
ఆదివారం | జూన్ 02, 2024 | www.navatelangana.com

నిరుపేదలకు సాయం

నవతెలంగాణ-ఉట్నూర్

పట్టణంలోని మేదరివాడలో సమస్యలు తెలుసుకుంటున్న క్రమంలో నీరు పేద కుటుంబానికి బియ్యం లేదని తెలుసుకోని వారికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వెంటనే తన సొంత ఖర్చులతో నిరుపేద కుటుంబానికి 25 కిలోల బియ్యం సంచిని శనివారం ఆ కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజేష్ జాదవ్, తిరుపతి, అబ్దుల్, మబూబ్‌ఖాన్, దేవయ్య పాల్గొన్నారు.




ఉపాధి హామీ కూలీలకు అంబలి పంపిణీ

నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని లక్కారం గ్రామపంచాయతీ పరిధిలోని వేణు నగర్, గంగన్నపేట ఉపాధిహామీ కూలీలకు శనివారం సామాజిక కార్యకర్త అజ్మీరా జయచంద్ర నాయక్ అంబలి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీవ్ర ఎండ వేడిమిని చూసి కూలీలు ఉదయం 9 గంటలకు ముందే పనులు పూర్తి చేసి, ఇంటికి చేరుకోవాలని అన్నారు. నా వంతుగా కూలీలకు అంబలి పంపిణీ చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూలీలు ఉన్నారు.



పదేండ్లలో మారిన ఆదిలాబాద్ రూపురేఖలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు గతంలో కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడేవారు. పదేండ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజలకు సౌకర్యవంతంగా మారాయి. పదేండ్లలో ఆదిలాబాద్ పట్టణం రూపురేఖలు ఎంతో మారిపోయాయి. పట్టణ సుందరీకరణ పనులు, జంక్షన్ల అభివృద్ధి, హైమాస్ట్ లైట్ల ఏర్పాటు, ఎస్ఈడీ బల్బుల కోసం రూ.11.68కోట్ల మంజూరు చేశారు. పట్టణ ప్రగతిలో భాగంగా రూ.21కోట్లతో అన్ని వార్డుల్లో బీటీ రోడ్ల నిర్మాణం పూర్తి చేశారు. ఎంజీఎఫ్, పట్టణ ప్రగతి నిధులతో కమాండ్ కంట్రోల్ సెంటర్, హోల్‌సేల్ కూరగాయల మార్కెట్, డ్రైవేస్ట్ మేనేజ్మెంట్ సెంటర్, ఇతర అధికారి భవన నిర్మాణాల కోసం రూ.5.13 కోట్లు మంజూరు చేశారు. అలాగే రూ.25.53 కోట్లతో అన్ని వార్డుల్లో సీసీరోడ్లు, డ్రైనేజీ నిర్మాణం కోసం కేటాయించారు. బంగారిగూడలో డంప్ యార్డు నిర్మాణం కోసం రూ.81 లక్షలు కేటాయించారు. పట్టణంలోని పలు వార్డుల్లో రూ.2.4 కోట్లతో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేశారు. హరితహారం పార్కుల ఏర్పాటుకు రూ.11.30 కోట్ల నిధులు మంజూరు చేశారు. సానిటేషన్ కోసం ఆటో, ట్రాక్టర్స్ రూ.8.74కోట్లు కేటాయించారు. ఇండోర్ స్టేడియం, ఐపీ స్టేడియం అభివృద్ధి, డైట్‌గ్రౌండ్ రూ.2.20 కోట్లతో క్రీడాప్రాంగణం ఏర్పాటు చేశారు. పలుకాలనీల్లో రూ.4.13కోట్లతో వైకుంఠ ధామాల అభివృద్ధి, రూ.1.53కోట్లతో నీటి సరఫరా పనులు, రూ.8.18కోట్ల నర్సరీల అభివృద్ధి, అప్రోచ్‌రోడ్డులు ఇతర పనులు పూర్తిచేశారు.



ఆవిష్కృతమైన మహనీయుల విగ్రహాలు...

ఆదిలాబాద్‌లోని ప్రధాన కూడళ్ల వద్ద అమరవీరుల స్మారక స్తూపాలు, మహావీరుల విగ్రహాలు, వాటర్ ఫౌంటెషన్‌లు నిర్మాణానికి మున్సిపాలిటీ దాదాపు నాలుగుకోట్లు ఖర్చు చేసింది. బస్టాండ్ సమీపంలో తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన శ్రీకాంతా చారి విగ్రహాన్ని ఏర్పాటు చేయగా, అంబేద్కర్ చౌక్‌లో రాజ్యాంగ ప్రదాత విగ్రహాన్ని ఆవిష్కరించుకుంది. ఆదివాసీ గోండు ముద్దు బిడ్డ కుమురంభీం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని కలెక్టర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించింది ప్రభుత్వం.

ఆదిలాబాద్ హరితవనం...

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణం, ఆహ్లాదం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆదిలాబాద్ హరితవనం పచ్చదనం, పక్షులు, జంతువులతో కనువిందు చేస్తున్నది. వెయ్యి ఎకరాల అటవీ ప్రాంతాన్ని రూ.3 కోట్లతో అభివృద్ధి చేశారు. ప్రజలకు వాకింగ్, సైకిల్ ట్రాక్ ఏర్పాటు చేయడంతో పాటు సఫారీ వాహనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. బోటింగ్, సాహసక్రీడలను కూడా ఏర్పాటు చేశారు. దట్టమైన అటవీ ప్రాంతంగా మారడంతో ప్రజలు పార్కుకు వచ్చి సేదతీరుతున్నారు.


మున్సిపల్ పార్క్‌లు...

ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 49 వార్డులు ఉన్నాయి. పట్టణ ప్రగతిలో భాగంగా మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో పరిశుభ్రమైన వాతావరణం నెలకొనగా, స్థానికులు, చిన్నారుల ఆరోగ్యం, ఆహ్లాదం కోసం పార్కులను ఏర్పాటు చేస్తున్నారు. ఈ పార్కుల్లో పలు రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడంతో స్థానికులు వాకింగ్, వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు. చిన్నారులకు ఆట వస్తువులను కూడా అందుబాటులో ఉంచారు.



అకర్షణంగా నిలిచిన స్వాగత తోరణం...

ఆదిలాబాద్ మరింత అభివృద్ధితో కొత్త వారికి స్వాగతం పలుకుతోంది. ఫుట్‌పాత్‌ల పనులు పూర్తయితే ట్రాఫిక్ కష్టాలు సైతం తప్పే అవకాశం ఉంది. ఆదిలాబాద్‌లో అభివృద్ధి శరవేగంగా సాగుతుంటే ఆరోపణలు కూడా ఆ స్థాయిలోనే వినిపిస్తున్నాయి. పట్టణానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన స్వాగత తోరణం గత సంవత్సరం భారీ గాలులకు కుప్పకూలడంతో అదికార పార్టీపై విమర్శలు వ్యక్తమయ్యాయి. నాసిరకపు పనుల కారణంగానే 60 లక్షలు బూడిదలో పోసిన పన్నీరుగా మారాయని ఆరోపణలు గుప్పుమన్నాయి.



పత్తివిత్తనాల కొరత లేకుండా పంపిణీ చేస్తాం

- వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్ కుమార్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాలో పత్తి విత్తనాల కొరత లేకుండా రైతులు కోరుతున్న విత్తనాలను మండలాల వారీగా పంపిణీ చేస్తామని రైతులు ఆందోళన చెందవద్దని వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త రాంప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్యతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో విత్తనాల కొరత లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతులు కోరుతున్న రాశీ 659 పత్తి విత్తనాలను వారం రోజుల్లో సరిపడ తెప్పించి మండలాల వారీగా పంపిణీ చేస్తామన్నారు. గత సంవత్సరం 5 లక్షల 88 వేల ఎకరాల్లో పత్తి సాగు అయిందని, ఈ సంవత్సరం 4 లక్షల 26 వేల ఎకరాల్లో సాగవుతున్నట్టు ప్రణాళికలు చేశామన్నారు. గతంలో రాశీ 659 లక్ష 20 వేల ప్యాకెట్లు వస్తే ఈ సంవత్సరం లక్ష 50 వేలు తెప్పించేట్టు కంపెనీలతో మాట్లాడటం జరిగిందన్నారు. రెండు రోజుల్లో మరో 28 వేల ప్యాకెట్లు జిల్లాకు వస్తాయన్నారు. రైతులు ఒకే రకం పత్తి విత్తనాలు వాడకుండా మార్కెట్‌లో నాణ్యమైన పత్తి విత్తనాలు కూడా ఉన్నాయని వాటిని కూడా వాడాలని కోరారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు : ఏఈఓ



నవతెలంగాణ-లోకేశ్వరం

విత్తన విక్రయ దుకాణాదారులు రైతులకు నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏఈఓ మౌనిక హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని పలు విత్తన దుకాణాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాల్లో ఎరువులు, విత్తనాల బస్తాలను పరిశీలించారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాల వివరాలు, బస్తాలు, కొనుగోలు చేసిన తేదీ వివరాలను పరిశీలించారు.

ఓట్ల లెక్కింపు పరిశీలన అధికారికి స్వాగతం పలికిన కలెక్టర్



నవతెలంగాణ-నిర్మల్

నిర్మల్, ముధోల్, ఖానాపూర్ అసెంబ్లీ సెగ్మెంట్‌ల ఓట్ల లెక్కింపు పరిశీలకులు అనిల్ కుమార్ పాండేకు శనివారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్. పుష్పగుచ్చం, నిర్మల్ కొయ్య బొమ్మను అందించి స్వాగతం పలికారు. అనంతరం ఓట్ల లెక్కింపు నిర్వహణ, వివిధ అంశాలపై ఆయన కలెక్టర్‌తో చర్చించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

రాశి విత్తనం రూ.1500

- బ్లాక్‌లో అమ్ముతున్న డీలర్లు

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

ఈ ఖరీఫ్ సీజన్‌లో ఆదినుంచే విత్తనాల కొరత వేధిస్తోంది. రైతులు రాశి విత్తనాలకు అధికంగా ఆశిస్తున్నందున డీలర్లు దాని కొరత సృష్టిస్తూ అధిక ధరలకు అమ్మి సోమ్ము చేసుకుంటున్నారు. రైతులు డీలర్ల వద్దకు వెళ్లి రాశి విత్తనాలు కావాలంటే అవి లేవు అంటూ సమాధానం ఇస్తున్నారు. డీలర్లు తమకు దగ్గర పరిచయం ఉన్న ఏజెంట్లతో రైతులతో రహస్య బేరం చేస్తున్నారు. రాశి విత్తనాలు ఉన్నాయి కాని ఒక్కో బ్యాగుకు రూ.1500 కంటే తక్కువ లేదు. అది కూడా బిల్లు మీద రూ.866 రాస్తామని, అమ్మేదు మాత్రం రూ.1500 కంటే తక్కువ రాదంటూ బేరమాడుతున్నారు. ఇక గత్యంతరం లేక రైతులు అధికధరకు కొనుకుంటున్నట్లు సమాచారం. జిల్లా, మండలాల టాస్క్‌ఫోర్స్ కేవలం డీలర్ల వద్ద నకిలీ విత్తనాలను మాత్రమే తనిఖీ చేస్తున్నారే తప్ప ఈ అధిక ధరలపై పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి.

విద్య పేరుతో వ్యాపారం చేస్తున్న యజమాన్యాలపై చర్యలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

విద్యా పేరుతో ప్రయివేట్ పాఠశాల యజమాన్యం వ్యాపారం చేస్తుందని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ అక్షయ్ అన్నారు. శనివారం డీఈఓ ప్రణీతను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ అక్షయ్ మాట్లాడుతూ ప్రయివేట్ కార్పొరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ఫీజుల పేరుతో తల్లిదండ్రుల నుంచి దోచుకుంటున్నారని, ఇలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిఖిల్, కార్తీక్, గణేశ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య



నవతెలంగాణ-లోకేశ్వరం

తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు మొగ్గు చూపాలని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని రాజుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కదంబ మహేష్, ఉపాధ్యాయులు గుండోల్ల రవి, కుంట రాజేశ్వర్, మంద రమణ, అంగన్‌వాడీ టీచర్లు పుప్పాల పద్మ, దేవోల్ల శోభ, ఆశ కార్యకర్తలు టీకి సవిత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీతో రైతులకు నష్టం



నవతెలంగాణ-తాంసి

మిషన్ భగీరథ పైపులైన్ ఆదిలాబాద్ నుంచి సుంకిడి గ్రామ సమీపంలోని పంప్‌హౌస్‌కు నీటి సరఫరా అయ్యే పైపులైన్ వడ్డాడి మత్తడి వాగు అంతర్ రాష్ట్ర రహదారికి పక్కన ఉన్న పంట పొలం సర్వే నంబర్ 50 రైతులు, డి.గంగాధర్ లింగమ్మకు చెందిన పంట పొలంలో పైపులైన్ లీకేజీ అవ్వడంతో చేనులో పెద్ద గొయ్యి ఏర్పడటంతోపాటు మట్టి పూర్తిగా కొట్టుకపోవడం జరిగింది. పంట పొలంలోని సారవంతమైన మట్టి పూర్తిగా కొట్టుకపోవడంతో రైతులకు నష్టం చేకూరుతుంది. గతంలో కూడా ఇలానే జరిగినట్లు రైతులు వాపోయారు. తమ చేనులోని పైపులైను తీసివేసి రోడ్డు పక్కకు వేయాలని ఏర్పడిన గొయ్యని చెరువు మట్టితో పూడ్చి వేయాలని జరిగిన నష్టానికి పరిహారం ఇవ్వాలని అన్నారు. లేనియెడల పైప్‌లైన్ మరమ్మతుల పనులను జరగనివ్వమని కాంట్రాక్టర్ మెగా కంపనీకి రైతులకు పరిహారంపై మిషన్ భగీరథ ఏఈ మహేష్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు.

ఈవీఎంల పరిశీలన

నవతెలంగాణ-నిర్మల్



జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలోని ఈవీఎం గోదాంను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీలు తెరిచి, ఈవీఎంలను పరిశీలించారు. నిరంతరం పటిష్ట భద్రతను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రావణ్‌రెడ్డి, గాజుల రవి, గంగ్రత్ రమేష్‌లు, రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి అందుబాటులోకి పత్తి విత్తనాలు

- కలెక్టర్ రాజర్షిషా



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సీడ్స్ షాపులను తనిఖీచేసి.. వివరాలు సేకరించి జిల్లాలో డిమాండ్ ఉన్న పత్తి విత్తనాలను జూన్2 నుంచి అందుబాటులో ఉంచుతామని, ప్రతి మండల కేంద్రంలో పాయింట్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. శనివారం పట్టణంలోని పలు పత్తి విత్తనాల దుకాణాలను తనిఖీ చేశారు. రిజిస్ట్రార్లను తనిఖీ చేసి స్టాక్ వివరాలను తెలుసుకున్నారు. క్రయవిక్రయాలను పకడ్బందీగా ఉండేల చూడాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. అనంతరం గోదాంలను సందర్శించి, అక్కడున్న స్టాక్‌ను పరిశీలించారు. రిజిస్టర్‌లలో నమోదు చేసిన ప్యాకెట్ల వివరాలు అందుబాటులో ఉన్న స్టాక్‌తో పోల్చి సరిచూశారు. డీలర్లు కూడా వారి సమస్యలను కలెక్టర్‌కు విన్నవించారు.

మరో 90వేల ప్యాకెట్లు అందుబాటులోకి..

ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ రైతులు కోరుకుంటున్న రాశీ 659 పత్తి విత్తనాలను గత సంవత్సరం కంటే ఎక్కువ ప్యాకెట్లను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. లక్ష 50 వేల ప్యాకెట్లను కంపెనీని నుంచి తెప్పిస్తున్నామని, ఇప్పటి వరకు రైతులు 60 వేల ప్యాకెట్లు కొనుగోళు చేశారన్నారు. జూన్ 2 నుంచి మరో 90 వేల ప్యాకెట్లు అందుబాటులో ఉంటాయన్నారు. దశల వారీగా రాశీ 659 స్టాక్ వస్తుందని, రైతులందరికి కోరిన విత్తనాలు అందేలా చూస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం అనుమతించిన వేరే కంపెనీల విత్తనాలను కూడా కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు.

కలెక్టర్‌కు డీలర్ల వినతి..

ఇదిలా ఉంటే అటూ ఆగ్రో చిన్న డీలర్లు కలెక్టర్ రాజర్షిషాను కలిసి వారి సమస్యలను విన్నవించారు. పెద్ద వ్యాపారులు బ్లాక్ మార్కెట్‌కు తరలించేలా ముందస్తుగా కంపెనీల నుంచి స్టాక్ తెప్పించుకున్నారన్నారు. దాని కారణంగా నిరుద్యోగులుగా తాము చిన్న షాపుల వారికి విత్తనాలు దొరకడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తమకు న్యాయం చేసేలా చూడాలని డీలర్లు కోరాగా, కలెక్టర్ కూడా సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

స్మగ్లర్లపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సారంగాపూర్

జర్నలిస్టులను బెదిరించి, చెరువులను తోడేస్తున్న స్మగ్లర్ పై చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే, ఐజేయు నాయకులు శనివారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొండూరి రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య మాట్లాడుతూ అక్రమంగా అనుమతులు లేకుండా చెరువులను తోడేస్తున్న వారిపై వార్తలు రాస్తే చంపేస్తామంటూ బెదిరించిన స్మగ్లర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వాస్తవాలను సేకరించి వార్తాలు రాస్తే మా పైనే వార్తలు రాస్తావా అంటూ సెల్‌ఫోన్ ద్వారా నిన్ను చంపేస్తామంటూ జర్నలిస్టులు బెదిరించిన స్మగ్లర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో మైనింగ్ అనుమతులు లేకుండా చెరువులను తోడిస్తూ సొమ్ము చేసుకుంటున్న సదర్ కాంట్రాక్టర్లు, వార్తలు రాస్తే, బెదిరింపులకు గురి చేస్తున్నారని అన్నారు. స్థానిక సారంగాపూర్ ఎస్సైకి ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకుపోవడం ఎంతవరకు సమంజసమని, ఏదైనా రాజకీయ ఒత్తిడి ఉందా అని అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయని అన్నారు. బెదిరించిన సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. అర్హులైన జర్నలిస్ట్ అందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజు ఉత్తమ అవార్డులు ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. అదిలాబాద్ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా జర్నలిస్టులకు బస్సు సౌకర్యంతో పాటు అక్కడ అన్ని సౌకర్యాలు కల్పించి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సామ ప్రమోద్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుమ్ముల అశోక్, లక్ష్మీనారాయణ, రవికుమార్ ఉన్నారు.



ప్రమాదకరంగా సుర్దాపూర్ రహదారి

నవతెలంగాణ-నేరడిగొండ

మండల కేంద్రంలోని వడూరు గ్రామం నుంచి సుర్దాపూర్ గ్రామం వెళ్లే రహదారిలో రోడ్డు మధ్యలో గుంత ఏర్పడటంతో ప్రమాదకరంగా మారింది. దీనిని గమనించిన కొందరు. ఆ గుంతలో రాళ్లు వేసి కనిపించేలా పెట్టారు. కాని అవి నడీరోడ్డుపై ఉండటంలో అవి ప్రమాదకరంగా మారాయి. నిత్యం రాకపోకలు సాగించేవారు దానిని గమనించినప్పటికీ కొత్తగా ఆ మార్గం గుండా ప్రయాణం చేసేవారు మాత్రం ప్రమాదానికి గురికాక దప్పదని పలువురు ఆరోపిస్తున్నారు. అనునిత్యం అటుగా వెళ్లే వాహనదారులు ప్రమాదపుటంచున ప్రయాణం చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగితేనే గాని పట్టించుకోరా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు రోడ్డును పరిశీలించి, మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. సమస్య పరిష్కరించని పక్షంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు.



నవతెలంగాణ
15
కుమురంభీం ఆసిఫాబాద్
ఆదివారం | జూన్ 02, 2024 | www.navatelangana.com

8న జాతీయ లోక్ అదాలత్

నవతెలంగాణ-సిర్పూర్(టి)



పెండింగ్‌లో ఉన్న కేసులను ఈనెల 8న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునేల పోలీసులు అవగాహన కల్పించాలని జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి అజయ్ ఉల్లం అన్నారు. శనివారం జూనియర్ సివిల్ కోర్ట్ ప్రాంగణంలో కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలో ఉన్న వివిధ పోలీస్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పోలీస్ స్టేషన్‌లో పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్న కేసులు, వాటికి సంబంధించి కక్షిదారులను సంప్రదించి రాజీ మార్గం కేసులు పరిష్కరించుకునేల చూడాలన్నారు. ఈ సమావేశంలో కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్, కాగజ్‌నగర్, కౌటాల సీఐలు, పెంచికల్‌పేట్, దహెగాం, చింతలమానేపల్లి, ఈజ్‌గాం, కాగజ్‌నగర్, సిర్పూర్ ఎస్సైలు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో చుక్కలదుప్పి హతం

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్



కాగజ్‌నగర్ అటవీ డివిజన్ పరిధిలోని చుంచుపల్లి అనుకోడ గ్రామ శివారులో శుక్రవారం కుక్కల దాడిలో చుక్కలదుప్పి మృతిచెందిన ఘటన ఆలస్యంగా శనివారం వెలుగు చూసింది. దుప్పిఘటన విషయాన్ని అటవీశాఖ అధికారులు అత్యంత గోప్యంగా వ్యవహరించారు. వేసవికాలం కావడంతో దాహంతో మంచినీళ్ల కోసం అడవిని వదిలి గ్రామాల సమీప ప్రాంతాల్లో గల వాగుల వద్దకు దుప్పిలు రావడంతో కుక్కలు వెంటపడి చంపుతున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. అటవీ శాఖ అధికారుల పర్యవేక్షణ లేక అడవుల్లో తాగునీటి సౌకర్యాలు కల్పించడంలో అధికారులు వైఫల్యం కావడంతో ఇటీవలి కాలంలో వరుసగా దుప్పులు కుక్కల దాడిలో మృతి చెందుతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి.

పాఠశాలల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యం

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



నవతెలంగాణ-ఆసిఫాబాద్

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా అన్ని పాఠశాలల సర్వతోముఖాభివృద్ధి చేయడమే లక్ష్యమని, పనులు పూర్తయిన పాఠశాలల్లో డ్యూయల్ డెస్క్ బెంచీలు, గ్రీన్ చాక్ బోర్డులు అందజేస్తామని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం మండలంలోని చిర్రకుంట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కడక్కడ పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలన్నారు. పాఠశాలకు అవసరమయ్యే డ్యూయల్ డెస్కులు, గ్రీన్ చాక్ బోర్డుల కోసం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలల పైకప్పు లీకేజీలను అరికట్టడానికి రూఫ్ మెంబ్రెన్స్ షీట్లను ప్రయోగాత్మకంగా చేపట్టాలని సూచించారు. పాఠశాల గదులను పరిశుభ్రంగా ఉంచాలని, పాఠశాల నిర్వహణను మెరుగుపరచాలని మండల విద్యాశాఖ అధికారికి సూచించారు. కార్యక్రమంలో విద్యాశాఖ సెక్టోరల్ అధికారి భరత్ కుమార్, తహసీల్దార్ దేశ్‌పాండే శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారి మనుకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాల్గొన్నారు.

పనికి కాదు బడులకు పంపాలి

- ఎంఈఓ సోమయ్య



నవతెలంగాణ-కౌటాల

బాలబాలికలను తల్లిదండ్రులు పనులకు కాకుండా బడులకు పంపాలని మండల విద్యాధికారి డి సోమయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు బృందాలుగా ఏర్పడి ఇంటింటి సర్వే నిర్వహిస్తారన్నారు. 19 వరకు బడిబాట కార్యక్రమంలో బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అమ్మ ఆదర్శ పనులను వీఓలు సకాలంలో నాణ్యత లోపం లేకుండా పనులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను ప్రభావితం చేయాలని, పిల్లలు లేని పాఠశాలలు మూతపడితే ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అంగన్‌వాడి టీచర్లు ఐదు సంవత్సరాలుపై బడిన పిల్లలను పాఠశాలలో చేర్పించాలని విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించాడు. తల్లుల కమిటీ సభ్యులు, స్కూల్ కమిటీ చైర్మన్ సభ్యులు, అంగన్‌వాడి టీచర్, ఆయాలు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేస్తే బడిబాట కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గావుడె హనుమంతు, అరుణ్ కుమార్, గోడం నానాజీ, సీఆర్పీ పోశాని, ఏపీఎం ముక్తేశ్వర్, ఏఎస్ఐ సాయిబాబా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పత్తి విత్తనాల కొనుగోలు సందడి

నవతెలంగాణ-వాంకిడి

మండల కేంద్రంలో పత్తి విత్తనాల కొనుగోలుతో దుకాణాలు సందడిగా మారింది. ఆయా దుకాణాల్లో ఉదయం నుండే రైతులు కొనుగోలు కోసం బారులు తీరారు. వర్షాకాలం ప్రారంభానికి కొద్ది రోజులే సమయం ఉండడంతో పొలాల్లో దుక్కులు దున్ని చదును చేస్తున్నారు. ఈ ఏడాది వ్యాపారులు సైతం ముందుగానే విత్తనాలను దుకాణాలకు తీసుకురావడంతో కొనుగోళ్లతో దుకాణాల వద్ద సందడి నెలకొంది. విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో విత్తనాల కొరత ఏర్పడుతుందనే భయందోళనతో రైతులు క్యూ కడుతున్నారు. వీటితో పాటు ఎరువులను సైతం కొనుగోలు చేస్తున్నారు.

మహిళలు సమస్యలపై నిర్భయంగా సంప్రదించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలున్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని ఎస్పీ కే.సురేష్ కుమార్ తెలిపారు. మహిళల రక్షణ కోసం షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పని చేస్తున్నాయన్నారు. ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. మహిళలు పనిచేసే ప్రదేశాల్లో ఏదైనా హింసకు గురైతే షీటీంని సంప్రదించాలని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా మే నెలలో షీటీం ద్వారా రెండు కేసులు నమోదు చేశామని అందులో ఒక కేసును ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేశామని వివరించారు. మరో కేసులో కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు. జిల్లాలో 49 హాట్ స్పాట్‌లను గుర్తించామని పేర్కొన్నారు. మహిళలు ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫోటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు 8712670564, డయల్ 100కు సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

విజయోత్సవ ర్యాలీకి అనుమతి లేదు

జూన్ 4 న ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత విజయోత్సవ ర్యాలీలకు ఎటువంటి అనుమతి లేదని ఎస్పీ సురేష్ కుమార్ తెలిపారు. కౌంటింగ్ రోజు పోలీసు శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం, బాణసంచా కాల్చడం వంటి వాటికి ఎలాంటి పర్మిషన్ లేదని తెలియజేశారు. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామన్నారు.

ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-వాంకిడి

మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ రోహిత్ కోరారు. కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఖరీఫ్ సాగుకు సన్నద్ధం

- పంట చేన్లను దుక్కిదున్ని చదును చేస్తున్న రైతులు
- చేన్లు, పొలాల్లో ఎరువులు పోసుకొని సిద్ధం
- జిల్లా వ్యాప్తంగా 4.5 లక్షల ఎకరాల్లో సాగు

నవతెలంగాణ-దహెగాం

మరో వారం పది రోజుల్లో వర్షాలు పడుతాయన్న వాతావరణ శాఖ సూచన మేరకు రైతులు సాగుకు సన్నద్ధమవుతున్నారు. ప్రస్తుతం కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఎక్కడ చూసిన



వేసవి దుక్కులు జోరుగా సాగుతున్నాయి. భూములను సారవంతం చేసేందుకు రైతులు దృష్టి సారించారు. పంట చేన్లలో పత్తి కట్టె తీత నుండి మొదలుకొని మిగతా అన్ని పనులు చేసుకొని సాగుకు సిద్ధంగా ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా రైతులు వేసవి దుక్కులు జోరుగా దున్నుతున్నారు. వేసవి దుక్కుల వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని వ్యవసాయ అధికారులు చెపుతున్నారు. భూసారం పెరగడంతో పాటు తెగుళ్ల నివారణకు ఎక్కువ అవకాశాలుంటాయని అంటున్నారు. ఈ క్రమంలో పత్తి సాగుచేసిన రైతులు పత్తి కర్రలను కాల్చినంతరం దుక్కులు దున్నిస్తున్నారు. వేసవిలో ఎండిన పత్తి కట్టెను కాల్చడంతో పాటు భూమిలో ఉన్న చీడపీడలు సైతం నశించిపోయని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు.

వానాకాలం సీజన్ సాగుకు సంబంధిత అధికారులు అంచనా వేసి ప్రణాళిక సిద్ధం చేశారు. మరో నాలుగు రోజుల్లో ఋతుపవనాలు వచ్చే అవకాశమున్న నేపథ్యంలో రైతులంతా పంట పొలాలను చదును చేసుకొని పంటలు వేసేందుకు సిద్ధంగా ఉన్నారు.

జిల్లావ్యాప్తంగా 4.5 లక్షల ఎకరాల్లో పంట సాగు...

జిల్లాలో 4.5 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారుల గణంకాలు చెబుతున్నాయి. ఎక్కువ మొత్తంలో పత్తి పంట సాగు చేస్తుంటారు. ఖరీఫ్ సాగులో ఈ ఏడాది 3.4 లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగవుతుందని అధికారులు లెక్కలు వేశారు. ఈ విస్తీర్ణానికి గాను ఏడు లక్షల విత్తన ప్యాకెట్లు అవసరమవుతాయి. అదే విధంగా వరి 59 వేల ఎకరాల్లో సాగుచేసే అవకాశముండగా 5 వేల క్వింటాళ్ల విత్తనాలు, కందులు 38239 ఎకరాల్లో సాగుచేసే అంచనా ఉండగా 1200 క్వింటాళ్లు, సోయాబీన్ 6089 ఎకరాల్లో సాగు చేసే అవకాశముండగా 1826 క్వింటాళ్లు విత్తనాలు, మిరప 3178 ఎకరాల్లో సాగుచేసే అవకాశముండగా మూడు క్వింటాళ్లు,పెసరు 1700 ఎకరాల్లో సాగు చేసే అవకాశముండగా 136 క్వింటాళ్ల విత్తనాలతో పాటు 163 ఎకరాల్లో మినుములు, 680 ఎకరాల్లో జొన్నలు, 170 ఎకరాల్లో వేరుశనగ, 10 ఎకరాల్లో ఆముదం సాగు చేయనున్నట్లు క్షేత్రస్థాయిలో పర్యటించిన అధికారుల ప్రణాళిల ద్వారా తెలుస్తోంది. వీటికి యూరియా 45060 మెట్రిక్ టన్నులు, డీఏపీ 11265 మెట్రిక్ టన్నులు, పొటాష్ 4053 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 2538 మెట్రిక్ టన్నులు, ఎస్ఎస్‌పీ మూడు వేల మెట్రిక్ టన్నులు అవసరమవుతాయి.







పత్తి పంటకే అధిక ప్రాధాన్యత...

జిల్లాలో రెండు నియోజకవర్గ పరిధిలో 15 మండలాలున్నాయి. మండలాల్లో రైతులు ఎక్కువగా పత్తి పంట సాగుకే మొగ్గు చూపుతున్నారు. మండల వ్యాప్తంగా అరకొర నీటి వసతి ఉండడం, వసతులు పూర్తికాకపోవడం, ఉన్న ప్రాజెక్టుల కాలువలు మరమ్మత్తులు చేయకపోవడం వల్ల ఎక్కువ మంది రైతులు పత్తి వైపే దృష్టి సారించారు. ఈ మండలాల్లో ఎత్తిపోతల పథకాల ద్వారా సాగు నీరు అందిస్తామని ప్రభుత్వాలు చెప్పిన అవి ఎక్కడా పనిచేయకపోవడంతో వర్షాధార పంటలపైనే రైతులు ఆధారపడుతున్నారు. అధికంగా రైతులు పత్తి సాగు చేసే అవకాశం ఉండడంతో అధికారులు సైతం ఆ దిశగానే సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి కొనుగోలు చేయాల్సిన విత్తనాలు, ఎరువులపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



ఆసిఫాబాద్ : విత్తన దుకాణంలో రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

నవతెలంగాణ-ఆసిఫాబాద్

విత్తన డీలర్లు విత్తనాలను విడిగా విక్రయించకూడదని, అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం మండలంలోని చిర్రకుంట గ్రామంలోని అను బ్రదర్స్ సీడ్స్, ఫర్టిలైజర్ షాపును ఆకస్మికంగా తనిఖీ చేశారు. విత్తన, ఎరువుల గోదాంని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంపెనీ నిర్ణయించిన ధరలకే విత్తనాలను, ఎరువులను విక్రయించాలని సూచించారు. విత్తనాలు, ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డీలరు లైసెన్సు వివరాలు, దుకాణం అనుమతి వివరాలు, స్టాకు నిలువ, ధరల పట్టికను షాపు ముందు బోర్డుపై ఉంచాలన్నారు. స్టాకు నిలువ రిజిష్టరును, విక్రయించిన స్టాకు వివరాలను ప్రతిరోజు ఆన్‌లైన్‌లో పొందుపరచాలని అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన ప్యాకెట్లు, రశీదులను భద్రపరుచుకోవాలన్నారు. రైతులకు అంతర పంటల వల్ల అధిక దిగుబడులు వస్తాయని, ఆ దిశగా వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ దేశ్‌పాండే శ్రీనివాస్, మండల వ్యవసాయశాఖ అధికారి ఖాదర్ హుస్సేన్, ఏఈఓ చిరంజీవి పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్ : స్క్వాడ్ బృందం ఆధ్వర్యంలో మండలంలోని విత్తన దుకాణాలు, గోదాంలలో తనిఖీ నిర్వహించారు. బృందంలో తహసీల్దార్ వెంకటేశ్వరరావు, వ్యవసాయ అధికారి రాజుల నాయుడు, ఏఎస్ఐ ప్రభాకర్ షాపుల్లో రిజిష్టర్లను పరిశీలించి స్టాను సరిచూశారు. తనిఖీలో భాగంగా నకిలీ పత్తి విత్తనాలు ఎవరైనా అమ్మితే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని, నిబంధనలు పాటించాలని సుచించారు. రైతులకు విత్తనాలు, మందులు అమ్మినప్పుడు రసీదు కచ్చితంగా ఇవ్వాలని దుకాణ యజమానులను ఆదేశించారు.



పెంచికల్‌పేట్ : విత్తనాల దుకాణంలో తనిఖీ చేస్తున్న స్క్వాడ్ బృందం

సిర్పూర్(టి) : ప్రభుత్వం విత్తనాలు, ఎరువులు నిర్ణయించిన ధరలకే రైతులకు అమ్మాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి మధులత అన్నారు. శనివారం మండలంలోని పలు ఫెర్టిలైజర్ దుకాణాలను స్క్వాడ్ టీం సభ్యులతో కలిసి తనిఖీ చేశారు. దీనిలో భాగంగా పత్తి విత్తనాలు, ఎరువుల స్టాకు రికార్డులు, ఏ దుకాణానికి ఎంత నిల్వ ఉండాలో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అమాయక రైతులను ఆసరా చేసుకొని అధిక సొమ్మును చేసుకోవాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని ఆమె రైతులకు సూచించారు. తనిఖీలో స్క్వాడ్ టీం సభ్యులు ఎస్సై దీకొండ రమేష్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ముబీన్ ఉన్నారు.



సిర్పూర్(టి) : సీడ్స్ షాపులో తనిఖీ చేస్తున్న స్క్వాడ్ బృందం అధికారులు

స్థానికంగా ఉంటూ ప్రజలకు సేవ చేస్తా

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యాంనాయక్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లాలో జిల్లా స్థాయి అధికారిగా పని చేయడంతో పాటు, గతంలో ఆయన కుటుంబ రాజకీయ జీవితం జిల్లా నుండి ప్రారంభం కావడం, ప్రజలతో దగ్గరి సంబంధాలు ఉండడం, జిల్లాలో 10 సంవత్సరాలు పనిచేయడం, ఆసిఫాబాద్ నియోజకవర్గంలో పూర్తి పట్టు సాధించడంతో ఉద్యోగానికి ముందే రాజీనామా చేసి ఎమ్మెల్యేగా బరిలో నిలిచి ఓటమిపాలైనప్పటికీ స్థానికంగా ఉండి ప్రజలకు సేవ చేస్తానని చెబుతున్నారు ఆసిఫాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి శ్యాంనాయక్. ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న ఆవిర్భావ వేడుకలు నిజమైనవిగా తెలిపారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను సిద్ధింపజేసిన తెలంగాణ తల్లి సోనియమ్మకు ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ ఈ తెలంగాణ ఆవిర్భావ వేడుకలన్నారు. తాను స్థానికేతరుడిని కాదని, ప్రస్తుత ఎమ్మెల్యే గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తికి కూడా జిల్లా కేంద్రంలో సొంత నివాసం లేదని, తాను జిల్లా కేంద్రంలో ఇల్లు నిర్మించుకొని 22 సంవత్సరాలు అయిందన్నారు. కాంగ్రెస్ పథకాలు క్షేత్రస్థాయిలోకి వెళ్లడానికి గ్రామం మండల నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో తాను ఓటమిపాలైనప్పటికీ 2028లో గెలవడం ఖాయమన్నారు. నియోజకవర్గంలో ఇన్చార్జిగా పార్టీ అధిష్టానం అప్పగించిన బాధ్యతలు నెరవేరుస్తున్నానని ఎటువంటి గ్రూపులు పార్టీలో లేవన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న ఆవిర్భావ వేడుకలు ఎంతో ప్రాముఖ్యత చోటుచేసుకున్నవని, దొరల పాలన నుండి ప్రజా పాలన దిశగా రాష్ట్రం కొనసాగుతుందన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- గురువులను సన్మానించిన విద్యార్థులు



నవతెలంగాణ-బెజ్జూర్

మండల కేంద్రంలోని ఎస్వీ ఫంక్షన్ హాల్‌లో 2004-05 బ్యాచ్‌కు చెందిన 65 మంది పదవ తరగతి పూర్వ విద్యార్థులు శనివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. అప్పటి గురువులు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల హెచ్ఎం జె సుదర్శన్, ఉపాధ్యాయులు ఆంజనేయులు, సదానందం, శ్రీనివాస్, ఆంజనేయులు, నారాయణ సింగ్‌లను శాలువాలు పూలమాలతో ఘనంగా సత్కరించి ఆశీర్వాచనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు ఒకే చోట చేసి పాత జ్ఞాపకాలను నేమరేసుకున్నారు.

నిర్దేశించిన లక్ష్యంలోపు దుస్తులు అందించాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్



ఆసిఫాబాద్ : ఏకరూప దుస్తులను పంపిణీ చేస్తున్న డీఈఓ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

స్వయం సహాయ సంఘాలకు ఇచ్చిన గడువులోపు విద్యార్థులకు కావాల్సిన దుస్తులు అందించాలని జిల్లా విద్యాధికారి అశోక్ అన్నారు. ఎస్‌హెచ్‌జీ సభ్యుల ద్వారా కుట్టిన ఏకరూప దుస్తులను జిల్లా విద్యాధికారి వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి దుస్తులు అందేలా చూస్తున్నట్లు తెలిపారు. నిర్దేశించిన లక్ష్యంలోపు దుస్తులు కుట్టడం పూర్తి కావాలన్నారు. పాఠశాలల అభివృద్ధి పనులు కూడా చివరి దశకు వచ్చాయని, జూన్ 12లోపు విద్యార్థులు నూతన పాఠశాలలకు కొత్త దుస్తులతో వెళ్లేలా చూడాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎంలు సునంద, కవిత, అడిషనల్ డీఆర్డీఓ రామకృష్ణ, మండల నోడల్ ఆఫీసర్ ఉదయబాబు, ఏపీఎం శ్రీనివాస్, ఎంఎస్ అధ్యక్షురాలు మార స్వరూపరాణి, సీసీలు, మెంబెర్స్ పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్ : విద్యార్థులకు యూనిఫామ్‌లను పాఠశాల ప్రారంభమయ్యే నాటికి అందించాలని జిల్లా సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్ కటకం మధుకర్, ఎంపీడీఓ ఆల్బర్ట్ సూచించారు. మండలంలోని ఎల్లూరు, ఎలుకపెల్లి గ్రామాల్లో కొట్టుతున్న దర్జీల వద్దకు వెళ్లి యూనిఫామ్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీఓ గంగాసింగ్, సీఆర్పీ శ్యాంసుందర్సి, సీఓ విఠల్, సుశీల ఉన్నారు.

అంగన్‌వాడీ ఆయా మృతి

నవతెలంగాణ-కౌటాల

అనారోగ్యంతో అంగన్‌వాడి ఆయా మృతి చెందిన సంఘటన మండలంలోని గుండాయిపేట్ గ్రామంలో జరిగింది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం 1991లో అంగన్‌వాడి తాయిబాయి(75) ఆయాగా చేరింది. అప్పటి నుండి గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో ఆయాగా పిల్లలకు సేవలందించింది. ఇటీవలె ఆమె భర్త ఎలుములే మనోహర్ అనారోగ్యంతో మృతి చెందారు. తల్లిదండ్రులు ఇద్దరు ఒకే ఏడాది ఇలా అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబీకులు తీవ్ర దుఃఖంలో మునిగారు. తాయిబాయి కుటుంబానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి రూ. 10వేల ఆర్థిక సాయం అందించారు. ఆమె వెంట ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీలున్నారు.



రాష్ట్ర అవతరణ వేడుకలకు సర్వం సిద్ధం

- కలెక్టరేట్‌లో వేడుకల నిర్వహణ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలో ఆదివారం జరగనున్న రాష్ట్ర అవతరణ వేడుకలకు కలెక్టర్ వెంకటేష్ దోత్రే నేతృత్వంలో అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్న వేడుకల్లో ముఖ్య అతిథిగా కలెక్టర్ పాల్గొననున్నారు. ఇప్పటికే జిల్లా కేంద్రాల్లోని ప్రధాన వీధుల గుండా విద్యుత్ దీపాలతో అలంకరణ చేయగా కలెక్టరేట్ కార్యాలయాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఉదయం 8.45 నిమిషాలకు అమరవీరుల స్థూపానికి నివాళు లర్పించడంతో ప్రారంభమయ్యే వేడుకలు 9 గంటలకు పతకవిష్కరణ, 9.05 నిమిషాలకు పోలీసుల గౌరవ వందన స్వీకరణ, 9.10 నిమిషాలకు జిల్లా అభివృద్ధిపై కలెక్టర్ ప్రసంగం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వేడుకలు ముగించనున్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
ఆదివారం | జూన్ 02, 2024 | www.navatelangana.com

మండలవాసికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం

నవతెలంగాణ-జైపూర్



జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన చిప్పకుర్తి శ్రీనివాస్‌తో పాటు తన కూతురు చిప్పకుర్తి వెన్నెలకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం లభించింది. హైదరాబాద్ త్యాగరాయ గాన సభలో శుక్రవారం నిర్వహించిన కళా నిలయం సాంస్కృతిక సామాజిక సంస్థ వ్యవస్థాపకులు సురేందర్ ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి జ్ఞాపికన అందజేశారు. అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని 133 మంది కళాకారులు, చిత్రకారులు పాల్గొన్న తెలుగు బుక్ ఆఫ్ రివార్డ్స్‌లో నాతో పాటు నా కూతురు వెన్నెలకు స్థానం లభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు చిత్రకళాకారుడు శ్రీనివాస్ తెలిపారు. ప్రముఖులైన కళాకారులు, చిత్రకారులతో కలిసి ఒకే వేదికపై ప్రముఖుల చేతుల మీదుగా నా కూతురుతో కలిసి జ్ఞాపికలు అందుకోవడం మరింత అనుభూతినిచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులైన కళా నియలం సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన వడ్ల కొనుగోలు ప్రక్రియ

నవతెలంగాణ-తాండూర్



మండలంలోని యాసంగి వడ్ల కొనుగోలు శనివారం నాటికి విజయవంతంగా ముగిసినట్లు తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్ తెలిపారు. శనివారం తాండూర్ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. మండలంలోని 136 మంది రైతుల నుండి 8410 క్వింటాళ్ల వడ్లను కొనుగోలు చేసినట్టు తెలిపారు. అచలాపూర్ కొనుగోలు కేంద్రంలో 43 మంది రైతుల వద్ద నుంచి 3094 క్వింటాళ్ల వడ్లను సేకరించినట్లు తెలిపారు. రేచిని కొనుగోలు కేంద్రం నుండి 41 మంది రైతుల వద్ద 2698 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. తాండూర్ కొనుగోలు కేంద్రంలో 52 మంది రైతుల నుండి 2617 క్వింటాళ్ల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసినట్లు వివరించారు. ధాన్యానికి సంబంధించిన డబ్బులు త్వరలో రైతుల ఖాతాలకు జమ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆయనతో పీఏసీఎస్ సెక్రెటరీ శ్రీనివాస్, డైరెక్టర్ పూసాల రాజేశం, రైతులు చంద్రగిరి గోపాల్, తిరుపతి ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయండి

- జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య



నవతెలంగాణ-హాజీపూర్

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని డీఈఓ యాదయ్య పిలుపునిచ్చారు. మంచిర్యాల తాండ్ర పాపారాయుడు ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎం ఆగచారి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడులను కాపాడుకోవలసిన బాధ్యత మనందరి బాధ్యత అని అన్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచుకోవడానికి కష్టపడాలన్నారు. ఉద్యోగ విరమణ పొందుతున్న ఆగచారికి ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు. తను నిబద్ధత గల వ్యక్తి అని, మంచి నాయకుడు అని కొనియాడారు. కష్టపడ్డ వారికి ఎప్పుడు గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం ఆగచారి దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె జంగయ్య రాష్ట్ర కార్యదర్శులు ఏ వెంకట్, వి శాంతకుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాజావేణు, రాష్ట్ర కమిటీ సభ్యులు జి రామన్న పాల్గొన్నారు.

భానుడి ప్రతాపానికి బలవుతున్న ప్రాణాలు

- రికార్డు స్థాయిలో నమోదవుతున్న ఉష్ణోగ్రతలు
- అల్లాడుతున్న వృద్ధులు, చిన్నారులు
- జైపూర్, భీమారం మండలాల్లో నలుగురు మృతి






నవతెలంగాణ-జైపూర్

భానుడి ప్రతాపం ఉగ్రరూపం దాల్చుతోంది. గత పది రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. వేడి తట్టుకోలేక వడదెబ్బకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు. శనివారం భీమారం మండల కేంద్రంలో సంపత్(45)అనే వ్యక్తి మృత్యువాతన పడ్డాడు. దీనికి ఒక రోజు ముందు జైపూర్ మండలంలో ఇద్దరు భీమారం మండలంలో మరో ఇద్దరు మృతి చెందారు. ఉదయం 7 గంటల నుంచి సూర్యుడు మండిపోతున్నాడు. ఉమ్మడి మండలంలో పగటి ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. భీమారం మండలంలో గత రెండు రోజుల నుండి 47.2, 47.1 పగటి ఉష్ణోగ్రతలు నమోదు కాగా శనివారం అదే తీరుగా పగటి ఉష్ణోగ్రత కొనసాగింది. ఉదయం 9 దాటిందంటే ఇంటి నుండి కాలు బయటపెట్టలేని పరిస్థితి.. ఎండ వేడికి తోడు వడ గాలులు, ఉక్కబోత ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. తీవ్రమైన ఎండలకు వృద్ధులు, పసిపిల్లలు అల్లాడుతున్నారు. గత మూడు రోజుల నుండి ఎండ ఎక్కువగా ఉండటంతో భీమారంలో ఇద్దరు, జైపూర్‌లో మరో ఇద్దరు మృత్యువాత పడ్డారు. జైపూర్ మండలం రామారావుపేట్ గ్రామానికి చెందిన సిరిపురం గౌరమ్మ (70) అదే గ్రామానికి చెందిన శేర్ల మల్లమ్మ(71) శుక్రవారం రాత్రి మృతి చెందారు. భీమారం మండలం ఆరెపల్లికి చెందిన ఆటో డ్రైవర్ మోతె రమేష్(45) భీమారం మండల కేంద్రానికి చెందిన మాటేటి లక్ష్మి(80) వేసవి తాపాన్ని తట్టుకోలేక మృత్యువాతన పడ్డారు. ఆరెపల్లికి చెందిన రమేష్ చెన్నూర్‌కు ఆటోతో వెళ్లి మధ్యాహ్నం సమయంలో కూర్చున్నది కూర్చున్నట్లు ప్రాణాలు వదిలాడు. మాటేటి లక్ష్మి ఇంట్ల నుండి బయటకు వచ్చి ఉన్నదున్నట్లు కుప్పకూలిపోగా కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మృతి చెందినట్లు తెల్సింది.

రైతులు ఉద్యానవన పంటలపై దృష్టి సారించాలి

- బెల్లంపల్లి ఉద్యానవన శాఖ అధికారి సుప్రజ

నవతెలంగాణ-తాండూర్



రైతులు ఉద్యానవన పంటలపై దృష్టి సారించి ఆదాయాన్ని పెంపొందించుకోవాలని ఉద్యానవన శాఖ అధికారి సుప్రజ తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. రైతులు ఆహార పంటలతో పాటు పండ్లు పూలు, కూరగాయల సాగుపై ఆసక్తి చూపాలని తెలిపారు. బహు వార్షిక పంటలుగా మామిడి జామ, డ్రాగన్ ఫ్రూట్ పంటలతో అధిక ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. ప్రస్తుతం పామాయిల్ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహాన్ని ఇస్తుందన్నారు. పామాయిల్ తోటలు నాటిన రైతులకు రెండు సంవత్సరాల పాటు ప్రభుత్వం మెంటెనెన్స్ చార్జీలను అందజేస్తుందని తెలిపారు. బెల్లంపల్లి డివిజన్‌లో మామిడి తోటలకు అనువైన భూములు ఉన్నందున రైతులు మామిడి తోటల పెంపకానికి మొగ్గు చూపాలన్నారు. వయస్సు పైబడిన మామిడి తోటల పునరుద్ధరణకు ప్రభుత్వం చేయూతనందిస్తుందని తెలిపారు. బెల్లంపల్లి డివిజన్ పరిధిలో ఆరు మండలాల్లో మొత్తం 9600 ఎకరాల్లో రైతులు మామిడి సాగు చేస్తున్నట్లు తెలిపారు. చిన్న సన్న కారు రైతులు కూరగాయల సాగుపై ఆసక్తి చూపాలన్నారు. మార్కెట్ కు అనుగుణంగా ఆకుకూరలు వంగ బెండ, అలసంద, గోరుచిక్కుడు కూరగాయలతో పాటు బీరా, సోరా, కాకర కూరగాయ పంటలను పండించాలని తెలిపారు. తాండూరు మండలంలోని కొత్తపల్లి ద్వారకాపూర్, బారేపల్లి, అచ్చులాపూర్ భీమిని మండలంలోని మల్లీడి, రాంపూర్, వడాల కన్నెపెల్లి, మండలంలోని కన్నేపల్లి, జజ్జరవెల్లి గ్రామాలలో రైతులు కూరగాయల పంటలను సాగు చేస్తూ ఆదాయాన్ని పొందుతున్నట్లు తెలిపారు. రైతులు మల్లె చేమంతి బంతిపూల తోటలనును కాలానుకూలంగా సాగు చేసినట్లయితే అధిక ఆదాయాన్ని పొందవచ్చునన్నారు. తాండూరు మండలం బెల్లంపల్లి బోయపల్లిలో అధిక విస్తీర్ణంలో మల్లెపూల తోటలు సాగు చేస్తున్నట్లు తెలిపారు. బెల్లంపల్లి డివిజన్ పరిధిలో విద్యావంతులైన ఔత్సాహిక రైతులు డ్రాగన్ ఫ్రూట్ సాగు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువ రైతులు ఆధునిక సాంకేతికతను అనుసరించి పూలు పండ్లు, కూరగాయలకు సంబంధించిన ఉద్యానవన పంటలు సాగు చేసి ఉపాధి పొందాలని సూచించారు.

క్రీడలతో మానసికోల్లాసం

- తాండూర్ సీఐ కుమారస్వామి

నవతెలంగాణ-తాండూర్

క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం కలుగుతుందని తాండూర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కుమారస్వామి తెలిపారు. శనివారం తాండూర్ సర్కిల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అంకుశం గ్రామంలో వాలీబాల్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యువత వేసవి కాలంలో సమయాన్ని వృథా చేయకుండా క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. యువత రోజులో 2 గంటలపాటు క్రీడలకు కేటాయించాలని సూచించారు. క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు ప్రభుత్వం ఉద్యోగాల్లో రిజర్వేషన్ సౌకర్యం కల్పించిందన్నారు. పట్టుదలతో క్రీడల్లో రాణించి పోలీస్ సేవీ కేంద్ర బలగాల్లో ఉద్యోగాలు సాధించవచ్చునని తెలిపారు. యువత మొబైల్ గేమ్‌లతో కాలాన్ని వృథా చేయకుండా క్రీడా మైదానం వైపు దృష్టి మళ్లించాలన్నారు. వ్యసనాలకు అలవాటు పడితే జీవితం అధోగతి పాలవుతుందని తెలియజేశారు. యువత ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని విజయంవైపు పయనించాలన్నారు. అనంతరం సమ్మర్ క్యాంప్ క్రీడాకారులకు పార్టిసిపేట్‌లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజమోగిలి, ఉపసర్పంచ్ కొప్పుల భానుచందర్, సీనియర్ క్రీడాకారులు సంకురి శంకర్, నారాయణ, హనుమంతు, బూమన్న గౌడ్, శ్రీనివాస్, రమేష్ ముద్దం శివ కోచ్ తొగరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

బదిలీలు, ఉద్యోగోన్నతుల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలి



నవతెలంగాణ-జన్నారం

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేసి వేసవి సెలవు ముగిసేలోపు పూర్తిచేయాలని ఎస్సీ ఎస్టీ టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాడి రాజన్న డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన పత్రిక విలేకరులతో వారు మాట్లాడుతూ, గత తొమ్మిది సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు పదోన్నతులు, ఏడేళ్లుగా బదిలీ లేకపోవడంతో ఉపాధ్యాయులకు తీరని నష్టం జరిగిందన్నారు. గత సంవత్సరం అక్టోబర్ లో నిలిచిపోయిన బదిలీ, పదోన్నతుల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలన్నారు. గిరిజన సంక్షేమం పాఠశాల, గురుకులాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలు కూడా చేపట్టాలని డిమాండ్ చేశారు. గతంలో బదిలీ అయి రిలీవ్ కాని ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు. తొమ్మిదేళ్లుగా రేషనలైజేషన్ ప్రక్రియ చేపట్టకపోవడంతో చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయుల విద్యార్థుల నిష్పత్తి అస్తవ్యస్తంగా తయారైందన్నారు. పిల్లలేని పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను పిల్లలున్న పాఠశాలకు బదిలీ చేయాలన్నారు. బదిలీలతోపాటు రేషనలైజేషన్ ప్రక్రియ కూడా పూర్తి చేయాలన్నారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. ఉపాధ్యాయుల నియామకాలు పూర్తయ్యే వరకు ఖాళీగా ఉన్న పోస్టుల్లో విద్యా వాలంటీర్లను నియమించాలని, పారిశుధ్య నిర్వహణకు స్కావెంజర్లను నియమించాలన్నారు. ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న సీఆర్‌టీలను రెగ్యులరైజ్ చేయాలన్నారు. విద్యార్థులకు టై బెల్టు రెండు జతల బూట్లు, స్కూల్ బ్యాగ్‌ను ప్రభుత్వం సరఫరా చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రామటెంకి శ్రీనివాస్ మండల అధ్యక్షుడు తుంగూరి గోపాల్ పాల్గొన్నారు.

విద్యార్థినులకు అంకితం 'సుమన చైతన్యం'

నవతెలంగాణ-తాండూర్



మండలంలోని అచ్చలాపూర్ గ్రామానికి చెందిన గజవెల్లి సుమన చైతన్య బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించి సొంత మండలంలోని కస్తూర్బా పాఠశాలలో ఎస్ఓగా పని చేస్తూ విద్యార్థులకు అంకితాభావంతో విద్యాబోధన చేస్తున్నారు. ఉత్తమ ఉపాధ్యాయురాలిగా, మోటివేషనల్ స్పీకర్‌గా, లైఫ్ స్కిల్స్ కోచ్‌గా, యోగా(ఎమ్మెస్సీ), నృత్య శిక్షకు రాలిగా, వ్యాఖ్యాతగా, ఒకే రంగానికి పరిమితం కాకుండా, పలురంగాల్లో ప్రతిభ గల సుమన తన ప్రతిభను విద్యార్థులకు అన్వయించి చేస్తున్నారు. విద్యార్థినులకు శాఖల వారీగా కమిటీలను నిర్వహించి క్రమశిక్షణతో కూడిన విద్యా బోధనలకు శ్రీకారం చుట్టారు. పారిశుధ్య సాంస్కృతికం క్రీడలు పరిపాలనకు సంబంధించిన కమిటీలను ఏర్పాటు చేసి విద్యార్థినీలకు స్వయం పాలన క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన అందజేస్తున్నారు. తోటి ఉపాధ్యాయురాల్ల సాకారంతో తాండూరు కస్తూర్బా పాఠశాలల్లో నైతిక విలువలు క్రమశిక్షణతో కలిగిన విద్యా బోధన అందిస్తున్నారు. ఫలితంగా తాండూర్ కస్తూర్బాలో 2024 ఆ విద్యా సంవత్సరం అత్యున్నతమైన ఫలితాలు వచ్చాయి. తొమ్మిదేళ్ల క్రితం సొంతంగా యూ ట్యూబ్ చానల్ను ఏర్పాటు చేసి తనకు వచ్చిన విద్యను నలుగురితో పంచుకుంటున్నారు. ప్రతిరోజూ ప్రత్యక్ష ప్రసారం ద్వారా యోగా, ధ్యానంపై శిక్షణ ఇస్తున్నారు. రాష్ట్రంలోని పుణ్యక్షేత్రాల విశి ష్టతను వివరిస్తున్నారు. ఇంపాక్ట్‌లో ప్రత్యేక కోర్సును పూర్తి చేసుకొని వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పిస్తున్నారు. పిల్లలు, పెద్దలకు భగవద్గీత, ఇతర ఆధ్యాత్మిక అంశాలు, మానవీయ విలువల గురించి వివరిస్తున్నారు. సమావేశాలు, ఆటల పోటీలు నిర్వహి స్తున్నారు. క్రాఫ్ట్ వస్తువుల తయారీపై శిక్షణ ఇస్తు న్నారు. వృత్తిగతంగా సైకాలజిస్టు అయిన సుమన కరోనా సమయంలో విశిష్ట సేవలందించారు. మహమ్మారి బారిన పడిన వారికి ఆన్‌లైన్‌లో ప్రత్యేక తరగతులు తీసుకొని మనోధైర్యా న్నిచ్చారు. ముఖ్యంగా యోగా, ధ్యానంతో పాటు శ్వాసకు సంబంధించిన మెళకువలపై అవగాహన కల్పించారు. తెలంగాణ సైకాలజిస్టు సంఘం ద్వారా కరోనాపై అవగాహన కల్పించారు. జిల్లా కేంద్రంతో పాటు పలు మండలాల్లో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా వ్య హరించడమేగాకుండా, నృత్యంతోనూ పలు చోట్ల ఆకట్టుకున్నారు. 2021లో తాండూరు మండలంలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డును స్వీకరించారు.

రైతులకు జనుము, జీలుగ విత్తనాలు అందజేత

నవతెలంగాణ-జన్నారం

జన్నారం క్లస్టర్ పరిధిలోని పలు గ్రామాల రైతులకు వ్యవసాయ శాఖ, పీఏసీఎస్ అధికారులు జీలుగ, జనుము విత్తనాలను పంపిణీ చేశారు. శనివారం జన్నారంలోని రామ్‌నగర్‌లో ఉన్న పీఏసీఎస్ గోదాం వద్ద గ్రామానికి చెందిన పలువురు రైతులకు విత్తనాలతో పాటు యూరియ బస్తాలను అందజేశారు. విత్తనాలు కావాల్సిన రైతులు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డుతో రావాలని మండల వ్యవసాయ శాఖ అధికారి సంగీత ఏఈఓ త్రిసంధ్య తెలిపారు.

సేంద్రియ పద్ధతి.. లాభాల పంట..

- మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్



నవతెలంగాణ-దండేపల్లి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా మండల వ్యవసాధికారి అంజిత్ కుమార్ నవతెలంగాణతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రైతులకు పలు సూచనలు చేశారు. సేంద్రియ పద్ధతులతో అధిక లాభాలు గడించవచ్చని పెట్టుబడి లేని ప్రకృతి సేద్యం పద్ధతిలో రైతులు వ్యవసాయం కొనసాగిస్తే సమాజానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, రైతులకు పెట్టుబడులు తగ్గి, మానవులకు ఆరోగ్యవంతంగా తయారవుతారని అన్నారు. సేంద్రియ పద్ధతులలో సాగులో జీవామృతం, బీజామృతం, నీమస్త్రం, పొగాకు, ద్రవ కాషాయం, బ్రహ్మాస్త్రం, వర్మి కంపోస్ట్, డబుల్ కార్ పద్ధతి, పచ్చిరొట్ట, ఎరువులు జీవ ఎరువులు వంటి వాడకం వల్ల మంచి దిగుబడులు వస్తాయని వివరించారు. రైతులు సేంద్రియ పద్ధతి ద్వారా పండించిన పంటలకు తెలంగాణ రాష్ట్ర సేంద్రియ ధ్రువీకరణ అథారిటీ వారిచే ఎలా ధ్రువీకరణ పొందడంలో ఏవైనా సంశయాలు ఉంటే సంప్రదించాలని సూచించారు. రసాయన ఎరువులు, మందులకు అలవాటుపడి సేంద్రియ ఎరువులు, చెట్ల కషాయపు మందులను లెక్క చేయడంలేదని ఇప్పుడు మార్కెట్‌లో బయోఆర్గానిక్ ఎరువులు, మందులు అందుబాటులో దొరుకుతున్నాయన్నారు. మండలంలో కుడ సేంద్రియ పద్ధతుల ద్వారా వ్యవసాయం చేస్తూ జిల్లాలోని పలువురు రైతులకు ఆదర్శంగా నిలిచిన రైతులు కూడా ఉన్నారని వారి బాటలోనే మిగతా రైతులు కూడా సేంద్రియ పద్ధతుల ద్వారా సగు చేయాలన్నారు. ఆసక్తి గల రైతులకు శిక్షణ కూడా ఇస్తున్నామని ఆయన తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా గత సంవత్సరం జగిత్యాల వరి-3 జేజీఎల్ 27356, ఆర్ఎన్ఆర్ 31479 వంటి సన్న రకాలను మార్కెట్లోకి అందుబాటులోకి తీసుకొచ్చిందని వీటివల్ల దిగుబడి ఎకరాకి 35 నుండి 40 బస్తాలు ధాన్యం దిగుబడి వస్తుందని అన్నారు.

స్థలం ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-దండేపలి

మండలంలోని నంబల గ్రామ పంచాయతీకి చెందిన స్థలం కబ్జా కు గురవుతుందని పంచాయతీ స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తులంతా శనివారం తహసీల్దార్ సంధ్యారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీకి చెందిన సుమారు 10 గుంటల భూమిని ఆక్రమించారని పలుమార్లు ఫిర్యాదు చేసిన అధికారుల నుండి స్పందనలేదని అన్నారు. కబ్జాకు పాల్పడ్డ వ్యక్తికి కేవలం ఏడు గుంటల భూమి పట్ట ఉందని కానీ సదరు వ్యక్తిప్రస్తుతం 15 గంటలకు పైన భూమిలో కబ్జాకు ఉన్నాడని అన్నారు. అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకొని గ్రామపంచాయతీకి అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నంబల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-దండేపల్లి

మండలంలోని మేదరిపేట్ గ్రామంలో శుక్రవారం సాయంత్రం సంభవించిన అగ్నిప్రమాదంలో శనిగరపు లక్ష్మి అనే మహిళ ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు దృష్టికి తీసుకెళ్లగా బాధితురాలికి తక్షణ సాయం కింద రూ.పదివేల అందజేశారు. ఆమె కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చీటి సత్యం రావు, రాజేష్, రాజారావు, రమేష్, దయాకర్ పాల్గొన్నారు.

విత్తన దుకాణాల్లో వ్యవసాయ అధికారుల తనిఖీ



నవతెలంగాణ-జైపూర్

మండల పరిధిలో షెట్‌పల్లి గ్రామంలో గల విత్తన దుకాణాలను శనివారం స్థానిక ఎస్ఐ శ్రీధర్‌తో కలిసి వ్యవసాయ అధికారి మార్క్‌గ్లాడ్సన్ తనిఖీ చేశారు. విత్తనాలు విక్రయించిన రైతుకు విధిగా రశీదు ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం ద్వార అనుమతి పొందిన విత్తనాలు మాత్రమే విక్రయించాలని సూచించారు. ఈ సందర్భంగా దుకాణంలో నిల్వ చేసిన విత్తనాలు, రసాయనిక ఎరువులను పరిశీలించారు. నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు విక్రయిస్తే శాఖ పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా ఎమ్మార్పీకి మించి అమ్మరాదని, క్రయ విక్రయాలకు సంబంధించిన రికార్డులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని సూచించారు. నిషేధిత నకిలీ విత్తనాలు అమ్మజూపితే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్యాకింగ్ కాకుండా లూజుగా ఉన్న విత్తనాలు కొనుగోలు చేయరాదని, దుకాణాదారు ద్వార తీసుకున్న రశీదు, విత్తన ప్యాకెట్ పంట కాలం పూర్తయ్యేవరకు రైతులు బద్రపర్చుకోవాలని తెలిపారు. రైతును మోసం చేసినట్లు తెలిస్తే సదరు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

రక్షణపై కార్మికులకు అవగాహన



నవతెలంగాణ-కాసిపేట

మందమర్రి ఏరియాలోని కాసిపేట-1వ గనిపై ఫ్యాటల్ ఫ్రీ జూన్ 2024 ప్రత్యేక భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గని రక్షణాధికారి సునీల్ కార్మికులు పాటించాల్సిన రక్షణ సూత్రాలపై అవగాహన కల్పించారు. ప్రతి కార్మికుడు చేసే పనుల వల్ల తనతో పాటు తన తోటి ఉద్యోగులకు కూడా ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేశ్ మాట్లాడుతూ రక్షణ లేని బొగ్గు ఉత్పత్తి వాంఛనీయం కాదని, కార్మికుల రక్షణే ధ్యేయమన్నారు. ఉత్పత్తి పేరిట కార్మికులను గని అధికారులు వేధిస్తే ఊరుకునేది లేదన్నారు. కార్మికులకు ఏఐటీయూసీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీవై మేనేజర్లు నిఖిల్, వెంకటేశ్వర్లు, గని ఇంజనీర్ మధుకర్, అండర్ మేనేజర్ సుమన్, వర్క్స్ ఇన్స్‌పెక్టర్ రంజిత్, మురళి, హెడ్ ఓవర్ మెన్ శ్రీనివాస్, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీలను సందర్శించిన డీపీఓ

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని దేవాపూర్, ముత్యంపల్లి, కాసిపేట గ్రామ పంచాయతీల్లో మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలో చేపడుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. దీంతో పాటు గ్రామాల్లోని సెగ్రిగేషన్ షెడ్లను, పల్లె ప్రకృతి వనాలను, క్రీడా ప్రాంగణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని, రోడ్లపై ప్లాస్టిక్ లేకుండా, చెత్త కనబడకుండా చూసుకోవాలని, ప్రతి రోజు రహదారులు, మురుగు కాల్వలను శుభ్రం చేయాలని, పంచాయతీ ట్రాక్టర్ ద్వారా ఇంటింటికి చెత్త సేకరణ చేయాలని సూచించారు. సేకరించిన డ్రైవేస్ట్లు, ప్లాస్టిక్ వస్తువులను విక్రయించి, అట్టి నగదును పంచాయతీ సాధారణ నిధిలో జమ చేయాలని సూచించారు. కంపోస్ట్ ఎరువు తయారు ప్రక్రియను నిరంతరం కొనసాగించాలని, కంపోస్ట్ ఎరువును విక్రయించి నిధులను సాధారణ నిధిలో జమ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శి కొంక నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు మేఘన, సౌందర్య పాల్గొన్నారు.

సీఎండీ బలరామ్‌కు ట్రిబుల్ ఐఈ పెర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు

- సింగరేణి సంస్థకు కూడా అత్యుత్తమ పనితీరు అవార్డు

నవతెలంగాణ-జైపూర్

సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్‌కు జాతీయ అవార్డు దక్కింది. ట్రిబుల్ ఐఈ(ఇండియన్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్) సంస్థ వారు ఈ అవార్డును ప్రకటించారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలో గల ముస్సోరీలో శుక్రవారం రాత్రి జరిగిన 24వ జాతీయ స్థాయి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల సమావేశంలో ఈ అవార్డును ప్రధానం చేశారు. సీఎండీ బలరామ్ తరపున డైరెక్టర్(ఆపరేషన్స్, పర్సనల్) ఎన్‌వీకే శ్రీనివాస్ ఈ అవార్డును అందుకున్నారు. సింగరేణి సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఉత్పత్తి, ఉత్పాదకతల పెంపునకు నిత్యం సమీక్షలు నిర్వహిస్తూ గనుల వారి లక్ష్య సాధనకు కృషి చేస్తున్నందున సంస్థకు అత్యుత్తమ పనితీరు అవార్డు కూడ దక్కింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ చరిత్రలోనే అత్యధికంగా 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణాను సాధించి సరికొత్త రికార్డు నెలకొల్పింది. అదేవిధంగా 35,700 కోట్ల టర్నోవర్ సాధించిన సంస్థ గత ఆర్థిక సంవత్సరంలో సాధించిన ఉత్పత్తికి మించి సాధిస్తున్న సరికొత్త రికార్డులు సృష్టించడంలో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. ఈ క్రమంలో ట్రిబుల్ ఐఈ సంస్థ సీఎండీ ఎన్ బలరామ్‌కు వ్యక్తిగతంగా పెర్ఫార్మెన్స్ ఎక్సెలెన్స్ అవార్డు-2024ను బహూకరించింది. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరపున జనరల్ మేనేజర్(ఎంఎస్) సురేష్ బాబు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ భాస్కర్, డీజీఎం (ఐఈ) సీతారాంబాబు, ట్రిపుల్ ఐఈ కార్యదర్శి ఏవీవీ ప్రసాద్‌రాజు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

నవతెలంగాణ-చింతలమానేపల్లి



రైతులకు డీలర్లు నాణ్యమైన విత్తనాలు అందించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని పలు విత్తన దుకాణాలను టాస్క్ ఫోర్స్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా వ్యవసాయ అధికారి డీలర్లకు పలు సూచనలు సలహాలు చేశారు. ఇందులో భాగంగా ఎవరైనా డీలర్లు విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేయడంతో పాటు పిడి యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రైతులకు తప్పకుండా బిల్లు ఇవ్వాలని, నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవన్నారు. రైతులకు సందేహాలు, సమస్యలకు వ్యవసాయ అధికారులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో సొంజీ, రావుజీ, ఏఈఓ శ్రీనివాస్, డీలర్లు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన ఎంపీ అభ్యర్థి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఫలితాలు విడుదలకు ముందు బీఆర్ఎస్ ఆదిలాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎన్నికల సరళిపై వారి మధ్య చర్చ జరిగినట్లు తెలిసింది. పార్లమెంటు ఎన్నికల్లో ఆత్రం సక్కు గెలుపు ఖాయమని ముందుగానే శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు మాజీ ముఖ్యమంత్రి వెల్లడించారు.



గోలేటి టౌన్‌షిప్‌లో బడిబాట



నవతెలంగాణ-రెబ్బెన

మండలంలోని గోలేటి టౌన్‌షిప్‌లో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. దుబ్బగూడం, భగత్‌సింగ్ నగర్, గౌతమ్ నగర్, అంబేద్కర్ నగర్ వీధుల్లో తిరుగుతూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వం పాఠశాలల్లో మౌళిక వసతులతో పాటు పుస్తకాలు, యూనిఫాం ఉచితంగా ఇస్తుందని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులు వారి పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనుల తనిఖీ

నవతెలంగాణ-జైనథ్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపడుతున్న నిర్మాణ పనులను శనివారం జిల్లా పాలనాధికారి రాజర్షిషా ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం నాణ్యత ప్రమాణాలు పాటించి, త్వరగా పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలోని మన గ్రోమోర్ సెంటర్‌లో విత్తనాలకు సంబంధించిన రిజిస్టార్లను తనిఖీ చేశారు. రైతులకి నాణ్యమైన విత్తనాలను అందించాలని తెలియజేశారు.

పత్తిసాగులో అధిక సాంద్రతపై అవగాహన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పత్తిసాగులో అధిక సాంద్రతపై రైతులకు కృషి విజ్ఞాన కేంద్రంలో అవగాహన కల్పించారు. కేవీకే ప్రోగ్రాం అధికారి ప్రవీణ్ కుమార్ రైతులకు అధిక దిగుబడులు ఎలా సాధించాలని, ఎరువులు, మందుల వాడకం గురించి వివరించారు. వాతావరణ పరిస్థితులు, తగ్గుతున్న దిగుబడులను పెంచేలా సీబీసీఆర్ నాగ్‌పూర్ ఆధ్వర్యంలో రైతులకు అధిక సాంద్రత సాగు వైపు తీసుకెళ్లేలా చర్యలు చేపట్టారు. జిల్లాలో 230 ఎకరాలను ఎంపిక చేసి, ఈ సాగు విధానం అమలు చేస్తున్నామని ప్రోగ్రాం అధికారి తెలిపారు. ఈ సందర్భంగా కేవీకే శాస్త్రవేత్త రాజశేఖర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో పత్తి సాగులో యాజమన్యాల పద్ధతులపై అవగాహన కల్పించామన్నారు. తేలికపాటి భూముల్లో పాత పద్ధతుల్లో 6 నుంచి 8 క్వింటాళ్ల దిగుబడులు వస్తాయన్నారు. దిగుబడులను పెంచే లక్ష్యంతో అధిక సాంద్రత విధానం గురించి, రైతులకు వివరించడం జరుగుతుందన్నారు. సాధారణ సాగులో 10 నుంచి 15 వేల మొక్కలు నాటుతారని, అధిక సాంద్రత విధానంలో 29 నుంచి 35 వేల వరకు మొక్కలు నాటవచ్చని తెలిపారు. రైతులు, గ్రామాలను ఎంపిక చేసి ఈ సాగు విధానాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

రాష్ట్రావతరణ వేడుకలకు కలెక్టరేట్ సిద్ధం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎన్నికల కోడ్ కారణంగా రాష్ట్రావతరణ వేడుకలను పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో కాకుండా ఆదిలాబాద్ కలెక్టరేట్‌లో నిర్వహించనున్నారు. దానికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగే జెండా ఆవిష్కరణ, అమరుల నివాళి కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు చేశారు. స్థానిక కలెక్టరేట్‌లో జెండా ఆవిష్కరణ, అమరవీరుల స్థూపం వద్ద సిబ్బంది పరిశుభ్రత కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. అయితే ఆదివారం కలెక్టరేట్‌లో నిర్వహించే జెండా ఆవిష్కరణను జిల్లా కలెక్టర్ రాజర్షిషా చేయనున్నారు. ఉదయం 9 గంటలకు కలెక్టర్ రాజర్షిషా కలెక్టరేట్‌లో పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతకాన్ని ఎగరవేస్తారు.

ప్రయివేట్ దీటుగా ప్రభుత్వ విద్య

నవతెలంగాణ-ఇచ్చోడ

ప్రయివేట్ పాఠశాలకు దీటుగా, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీఓ లక్ష్మణ్ అన్నారు. శనివారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతూ మధ్యలో బడి మానేసిన పిల్లలను వారి వయసు విద్యార్హతను బట్టి పాఠశాలలో చేర్పించాలన్నారు. ఎంఈఓ ఉదయ్‌రావు మాట్లాడుతూ జూన్3 నుంచి ప్రారంభించనున్న బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, మండల స్థాయి అధికారులు, గ్రామ సిబ్బంది, ప్రజలు, గ్రామ కమిటీ సహకారంతో విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తుకారాం, ఎంపీఈఓ సాయి ప్రసాద్, గురుకుల, ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి శనివారం నాన్ వెజ్ విక్రయాల బంద్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ మున్సిపల్ పరిధిలో ప్రతి శనివారం మాంసాహారం విక్రయాల బంద్ నిబంధన మళ్లీ అమల్లోకి వచ్చింది. గతంలో స్వర్గీయ లాలా రాధేశ్యాం మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న సమయంలో తీసుకొచ్చిన నిబంధన గత కొంతకాలంగా అమలు కాకపోగా, తాజాగా మళ్లీ అదే నిబంధనను అమలు చేసేలా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని తెరిచి ఉన్న మాంసం విక్రయ దుకాణాల నిర్వాహకులకు అధికారులు నోటీసులు జారీ చేశారు. ఇక నుంచి ప్రతి శనివారం మాంసం విక్రయాలు బంద్ అని స్పష్టం చేశారు.

విద్యుత్ శాఖ కార్యాలయంలో ప్రజావాణి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం జూన్ 12 నుంచి ఆదిలాబాద్ సర్కిల్ కార్యాలయంలో ప్రతి బుధవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని విద్యుత్‌శాఖ సూపరింటెంట్ ఇంజనీర్ జెఆర్ చావాన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10.30 నిమిషాల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కార్యక్రమం కొనసాగనుందని పేర్కొన్నారు. విద్యుత్ సమస్యలు, ఫిర్యాదులు స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నామని, తప్పని సరిగా వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

బడిబాట విజయవంతం చేయాలి

నవతెలంగాణ-సిరికొండ

బడీడు పిల్లలను బడిలో చేర్పించేలా నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల తహసీల్దార్ విజయ్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 3 నుంచి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు. ప్రతి చిన్నారి ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా చూడాలని అన్నారు. విద్యార్థులకు కావాల్సిన యూనిఫాంలు, నోటు పుస్తకాలు సైతం అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బాలగంగాధర్, ఎంపీఓ సంతోష్, ఏపీఓ సంతోష్, ఏఎస్సై రమేష్ పాల్గొన్నారు.

ఇంటర్ అడ్మిషన్లలో రికార్డ్ కోసం ప్రయత్నం

- ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల ప్రచారం
- స్థానిక కళాశాలల వైపే విద్యార్థుల మొగ్గు



రెబ్బెన కళాశాల పరిధిలో అడ్మిషన్ డ్రైవ్ నిర్వహిస్తున్న అధ్యాపకులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రభుత్వ కళాశాల్లో విద్యార్థులు చేరడానికి అయిష్టత చూపుతున్న వేళ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా మిగతా జిల్లాలకు దీటుగా గత సంవత్సరం అనుకున్న లక్ష్యాన్ని సాధించి శతశాతం అడ్మిషన్లు సాధించింది. వెనుకబడిన జిల్లాగా పేరొందిన కుమురం భీమ్ జిల్లా ఇంటర్మీడియట్ అడ్మిషన్ల ప్రక్రియలో మిగతా జిల్లాలకు ఆదర్శంగా నిలిచిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆ లక్ష్యాన్ని చేరుకొని రికార్డు సృష్టించడానికి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శంకర్ నేతృత్వంలో అధ్యాపకులు ప్రయత్నాలు ప్రారంభించారు.

అడ్మిషన్లలో రికార్డు కోసం ప్రయత్నం

జిల్లాలో మొత్తం 48 కళాశాలలుండగా వీటిలో ఐదు ప్రయివేట్ జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ యాజమాన్యాల కింద నడిచే కళాశాలలు 32 ఉండగా, 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలున్నాయి. గత సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు అనుకున్న లక్ష్యం కంటే ఎక్కువగా దాదాపు 3000 అడ్మిషన్లు అయ్యాయి. ప్రస్తుతం వాటిని అధిగమించే దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయి.

ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల ప్రచారం

జిల్లాలో 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులను చేర్చుకోవడానికి ఆయా కళాశాలల అధ్యాపకులు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. 11 మండలాల పరిధిలో విద్యార్థులు వేరే కళాశాలలకు వెళ్లకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతున్నారు. ఇప్పటికే ప్రభుత్వ కళాశాలలో పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసినప్పటికీ అడ్మిషన్ల కోసం వారు ప్రచారం కొనసాగిస్తున్నారు. తాము ఏ స్థితిలో ఉన్న ప్రభుత్వ కళాశాలల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తామని అధ్యాపకులు వివరిస్తున్నారు.

స్థానిక కళాశాలల వైపు విద్యార్థుల మొగ్గు

జిల్లాలోని 15 మండలాల్లో 11 మండలాలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. అయితే ఆయా మండలాలు జిల్లా కేంద్రానికి దూరంగా ఉండటంతో పాటు ఎక్కువగా గ్రామీణ నేపథ్యం ఉండడంతో విద్యార్థులు ఇతర ప్రాంతాలకు ఉన్నత చదువులకు వెళ్లడానికి ఆర్థిక పరిస్థితుల ఇబ్బందుల నేపథ్యంలో స్థానిక కళాశాల వైపు మొగ్గు చూపుతున్నారు. అన్ని కళాశాలలో కూడా అన్ని విషయాలు బోధించడానికి సంబంధిత అధ్యాపకులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండడం కూడా విద్యార్థుల ఆలోచనకు మూల కారణమైంది.

'శత శాతం' అడ్మిషన్ల కోసం ప్రయత్నం

నైతం శంకర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి



జిల్లాలో నిర్దేశించిన అడ్మిషన్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సాధించడం కోసం కృషి చేస్తున్నాం. గత సంవత్సరం సాధించిన అడ్మిషన్లకు అధికంగా అడ్మిషన్లు సాధించడానికి అధ్యాపకులను సిద్ధం చేశాం. ఇప్పటికే క్షేత్రస్థాయిలో అధ్యాపకులు విద్యార్థుల ఇండ్లలోకి వెళ్లి వారికి ప్రభుత్వ కళాశాలల ప్రాధాన్యత వివరిస్తున్నారు.

అడవులు, వన్యప్రాణులను సంరక్షించాలి

నవతెలంగాణ-సిర్పూర్(టీ)

అడవులు, వన్యప్రాణులు జాతీయ సంపదని, వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎఫ్ఆర్ఓ పూర్ణచందర్ అన్నారు. శనివారం సిర్పూర్ రేంజ్ పరిధిలోని ఇటిక్యాల పహాడ్ గ్రామస్తులకు అడవులు, వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సంవత్సరంలో 200 హెక్టార్ల అటవీ భూమిలో మొక్కలు నాటి ప్లాంటేషన్ చేయడానికి అటవీ భూమి అవసరమని, వన్యప్రాణులు, పులులకు ఈ ప్రాంతం అనుకూలంగా ఉండటంతో ఈ ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామని పేర్కొన్నారు. వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అడవులు మరియు వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యతని అటవీ శాఖ చట్టం ప్రకారం విరుద్ధంగా కార్యకలాపాలు చేపట్టిన, వారిని ప్రోత్సహించే వారిపై కూడా కఠిన చర్యలుంటాయన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎఫ్ఆర్ఓ పూర్ణచందర్

కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు బానేష్ కర్ణ, పాషా, సెక్షన్ అధికారులు మోహన్ రావు, సంతోష్, తిరుపతి, తులసిదాస్, బీట్ అధికారులు పాల్గొన్నారు.

ఉద్యమానికి ఊపిరిలూదిన బొగ్గు గని కార్మికులు

- 32 రోజుల పాటు సింగరేణి కార్మికుల సమ్మె
- రాష్ట్ర సాధనలో ప్రధాన పాత్ర



నవతెలంగాణ-మంచిర్యాల

ఉవ్వెత్తున ఎగిసిన మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సింగరేణి కార్మికులు ముందు వరుసలో నిలిచారు. ఉద్యమ నేత కేసీఆర్ మొదటిసారి చేపట్టిన దీక్ష ఆయన అరెస్ట్‌తో సింగరేణి కార్మికులు మొదటిసారి సమ్మెకు దిగారు. కార్మికులంతా ఏకమై తెలంగాణ కోసం పోరాటం చేశారు. 13 సెప్టెంబర్ 2011న కార్మికులు మొదటిసారి తెలంగాణ సాధన కోసం సమ్మె ప్రారంభించారు. సకల జనుల సమ్మెకు తెలంగాణ జేఏసీ పిలుపిస్తే అందరికన్నా ముందే సింగరేణిలో కార్మికులు సమ్మె ప్రారంభించారు. 35 రోజుల పాటు కొనసాగిన కార్మికుల సమ్మె తెలంగాణ ఉద్యమంలో అధ్యక్షుడు కేసీఆర్ చేపట్టిన దీక్ష భగ్నం, అరెస్ట్, శ్రీకాంతచారి ఆత్మహత్యతో సమ్మె ఒక్కసారిగా వేడెక్కింది. శ్రీకాంత చారి ఆత్మహత్యకు తల్లడిల్లిన సింగరేణి కార్మికులు స్వచ్ఛందంగా ఒక రోజు సమ్మెకు దిగారు. సకల జనుల సమ్మె కంటే ముందే బొగ్గు గనుల్లో కార్మికులు సమ్మె ను విస్తృతం చేశారు. ఒక రకంగా సకల జనుల సమ్మెకు మార్గదర్శులు సింగరేణి కార్మికులనే చెప్పొచ్చు. సకలజనుల సమ్మె సింగరేణి జేఏసీ నాయకత్వంలో జరిగింది. టీబీజీకేఎస్, ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్,టిఎంటియుసి,ఐఎఫ్‌టియు తదితర కార్మిక సంఘాలు సింగరేణి కార్మికుల సమ్మెకు మద్దతుగా నిలిచాయి. యూనియన్ నాయకులు, కార్మికులపై ఎన్నో కేసులు నమోదయ్యాయి. నిరంతరం అరెస్టులు జరిగేవి. సింగరేణి కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కూడా దీక్ష నిర్వహించారు. సింగరేణి కార్మికుల పోరాటం తెలంగాణ సాధనలో మర్చిపోని ఘట్టం. బొగ్గు గని కార్మికులు చేసిన సమ్మె ప్రభావం మొత్తానికి దక్షిణ భారతదేశంలోనే తీవ్రంగా ప్రభావం చూపింది. పరిశ్రమలు మూతపడడం, నిరంతర విద్యుత్‌లో ఇబ్బందులు కలగడంతో సమ్మె ప్రభావం ఢిల్లీ, నోయిడా వరకు వ్యాపించింది. తెలంగాణ సాధన కోసం బొగ్గుగని కార్మికులు చేసిన పోరాటం చరిత్రాత్మకం. నల్ల నేల నుండి ఢిల్లీ దాకా సింగరేణి కార్మికులు సమ్మెకు నడుం బిగించారు. మడమ తిప్పకుండా సింగరేణి కార్మికులు చేసిన ఉద్యమానికి, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం కార్మికులు చేసిన సమ్మెకు జీతంతో పాటు ఇంక్రిమెంట్లు కూడా కార్మికులకు అందించారు.



నాలుగు బస్సులను సీజ్ చేసిన రవాణాశాఖ అధికారులు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

నిబంధనలకు విరుద్ధంగా ట్రావెల్స్ యాజమనులు వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఎంవీఐ శ్రీనివాస్ అన్నారు. శనివారం నిబంధనలకు విరుద్ధంగా హైదరాబాద్ నుంచి గూడ్స్ తీసుకువస్తున్న నాలుగు బస్సులను రవాణా శాఖ అధికారులు పట్టుకున్నారు. మావల బైపాస్ వద్ద వాహనాలను తనిఖీ చేసి సీజ్ చేసి బస్టాండ్‌లో భద్రపరిచారు. అనంతరం ఆర్టీఓ కార్యాలయంలో యాజమనులకు పలు సూచనలు చేశారు. ఇదిలా ఉంటే ఈనెల 12 నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రయివేటు పాఠశాలల బస్సుల డ్రైవర్లకు ఎంవీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఎంవీఐతో పాటు ఏఎంవీఐ మహేష్ నిబంధనలు, వాహనపత్రాల గురించి తెలియజేశారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని సూచించారు.

స్కూల్ బస్సులకు ఫిట్నెస్ తప్పనిసరి...

ప్రయివేట్ ట్రావెల్స్ యాజమనులు నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణికులతో పాటు గూడ్స్‌ను తీసుకువస్తున్నారని తెలిపారు. అలాంటి వారిపై నిత్యం తనిఖీలు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం జిల్లాలో పత్తి విత్తనాలు అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిపోకుండా బోరజ్ చెక్ పోస్టు వద్ద కలెక్టర్ ఆదేశాల మేరకు నిత్యం వాహనాలను తనిఖీ చేస్తున్నామన్నారు. అదే విధంగా పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రయివేట్ పాఠశాలల యాజమన్యాలు బస్సులకు సంబంధించిన పూర్తి పత్రాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వంద రోజుల్లో వెయ్యి రోజులు వెనక్కి వెళ్లిన రాష్ట్రం

- సింగిల్‌విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



నాయకుడిగా ఎదగాలంటే ఎన్నో రకాల ఒడిదుడుకులు తట్టుకొని ముందుకు సాగాల్సి ఉంటుంది. ఒక్కొక్కసారి వ్యక్తుల ఎదుగుదలను సొంత పార్టీ నాయకులే నివారించే ప్రమాదం ఉంటుంది. అటువంటి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ఉద్యమం నుండి టిఆర్ఎస్ పార్టీలో ఉంటూ ఆ పార్టీతోనే తన జీవితమని కాంగ్రెస్ వంద రోజుల పాలనలో వెయ్యి రోజులు రాష్ట్రం వెనక్కి వెళ్లిందని చెబుతున్నారు సింగిల్ విండో చైర్మెన్ అలీబిన్ అహ్మద్. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. 2009లో తాను కూడా నిరాహార దీక్షలో జిల్లా కేంద్రంలో పాల్గొన్నానని తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గత పది సంవత్సరాలు పరిపాలన కొనసాగిందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతు బీమా లాంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టడంతో పాటు వాటిని సక్రమంగా అమలు చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనన్నారు. గడిచిన వంద రోజులు కాంగ్రెస్ పాలనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. కరెంటు, తాగునీరు, సాగునీరు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రజల ఇబ్బందులు అంతా ఇంతా కావన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెచ్చుకున్న రాష్ట్రం ప్రస్తుతం కష్టాల్లో ఉందన్నారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు కేసీఆర్‌ను ఆహ్వానించడం సరైనదేనని ఆయన చేపట్టిన ఉద్యమంతోనే తెలంగాణ సాధ్యమైందని పునరుద్ఘాటించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతుందని అయినప్పటికీ ఇంకా రైతుబంధుపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం రైతులకు గొడ్డలి పెట్టు లాంటిదేనన్నారు. ఇప్పటివరకు పరోక్ష ఎన్నికల కొనసాగుతున్న తాను పార్టీ నిర్ణయం మేరకు కట్టుబడి ఉంటానని పార్టీ అభివృద్ధి కోసం పని చేయడంతో పాటు ఎమ్మెల్యే వెంట నడుస్తానని అధిష్టానం ఏ పదవులు ఇచ్చిన దానికి న్యాయం చేస్తానని తెలిపారు. జిల్లాలోని ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

6 నుంచి లేబర్ కాంట్రాక్ట్ సహకార సంఘాలకు ఎన్నికలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

నిబంధనల ప్రకారం లేబర్ కాంట్రాక్టు సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని జిల్లా సహకార అధికారి రబ్బానీ ఒక ప్రకనటలో పేర్కొన్నారు. జిల్లాలో గల ఆరు లేబర్ కాంట్రాక్ట్ సహకార సంఘాలకు ఈనెల 6 నుండి 28 వరకు తెలంగాణ రాష్ట్ర సహకార సంఘాల ఎన్నికల అథారిటీ, హైదరాబాద్ ఆదేశాల ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. షెడ్యూల్ ప్రకారం ఆయా సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మిగతా వివరాలకు జిల్లా సహకార అధికారి మోహన్ (ఎఫ్ఏసీ) ఫోన్ నెం.8328683964ను సంప్రదించవచ్చునని తెలిపారు.

పంచాయతీ కార్మికుల సంక్షేమమే లక్ష్యం

- మున్సిపల్ కమిషనర్ భుజంగరావు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

పంచాయతి కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ భుజంగరావు తెలిపారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఉదయం మున్సిపాలిటీ పరిధిలో పని చేస్తున్న కార్మికులకు ఓఆర్ఎస్, గ్లూకోస్ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వారం రోజులు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుదన్న వాతావరణ శాఖ సూచన మేరకు ఉదయం పూట త్వరగా పని పూర్తి చేసుకోవాలన్నారు. ఎవరైనా అస్వస్థతకు గురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కార్మికులు పాల్గొన్నారు.

బడిబయట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-వాంకిడి

ఈ నెల మూడు నుండి 19 వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అభివృద్ధి అధికారి మణుకుమార్ తెలిపారు. బడిబయట పిల్లలను బడిలో చేర్పించే విధంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సహకరించాలని ఆయన కోరారు. ప్రయివేటు పాఠశాలల్లో చదివే పిల్లలను కూడా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా అందరు సహకరిస్తే జయప్రదం అవుతుందన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ హనుమాన్ ఆలయంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి శిరీష్ శర్మ, పూజారి శ్రీనివాస్‌లు పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యాం నాయక్, జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు, ఎంపీపీ మల్లికార్జున్, మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్, వివిధ సంఘాల నాయకులు కోట వెంకన్న, చరణ్ మసాడే పాల్గొన్నారు. అనంతరం ఆలయ ఆవరణలో నిర్వహించిన అన్నదానంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గుండా వెంకన్న, సభ్యులు వివేక్, వెంకన్న, నాయకులు గాజుల సత్యనారాయణ, మురళి పాల్గొన్నారు.

గడువులోగా పనులు పూర్తి చేయాలి

నవతెలంగాణ-లోకేశ్వరం

అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను గడువులోగా పూర్తి చేయాలని మండల ఎంపీడీఓ సోలమన్ రాజ్ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. శనివారం మండలంలోని రాజుర, బాగపూర్, పుస్పూర్, గ్రామాల్లోని జిల్లా పరిషత్ సెకండరీ, ప్రాథమిక పాఠశాలలను సందర్శించి, పనుల నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.